అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:06 సంచిక :47 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శనివారం- 25 - అక్టోబర్ - 2025


## ట్రావెల్స్ ఓనర్లూ.. ఇకపై హత్య కేసులు పెడతాం: మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ వార్నింగ్




- కర్నూలు బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్పందన
- నిర్లక్ష్యంగా ఉంటే ట్రావెల్స్ యజమానులపై హత్య కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక
- ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ లేని బస్సులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ

ప్రైవేట్ ట్రావెల్స్ యజమానుల నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికుల ప్రాణాలు పోతే, ఇకపై వారిపై హత్యా నేరం కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని మిగతా..2లో

# జూబ్లీహిల్స్ ప్రచారంలోకి రేవంత్, తాజా సర్వేతో అలర్ట్ - సీన్ ఛేంజ్..!!

- సీఎం రేవంత్ ఎక్కడా అతి విశ్వాసం.. అజాగ్రత్త లేకుండా పక్క ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలని మంత్రులకు సూచిన
- సీఎం రేవంత్ స్వయంగా ఈ ఎన్నిక ప్రచారంలోకి దిగాలని డిసైడ్ అయ్యారు.
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పని చేస్తున్న పార్టీ నేతలతో సమావేశం
- ఒక్కో డివిజన్ కు ముగ్గురు మంత్రుల చొప్పున బాధ్యతలు అప్పగించేందుకు ప్రణాళికలు సిద్ధం
- కాంగ్రెస్ కు కౌంటర్ గా చేయాల్సిన ప్రచారం పైన దిశా నిర్దేశం



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మూడు ప్రధాన పార్టీల నేతలు ఇక్కడే మొహరించారు. కాంగ్రెస్ కు ఇక్కడ గెలుపు కీలకంగా మారుతోంది. బీఆర్ఎస్ సైతం ఈ ఎన్నికలో గెలుపే లక్ష్యంగా పని చేస్తోంది. గెలుపు పైన మూడు పార్టీల నేతలు పైకి ధీమా వ్యక్తం చేస్తున్నా.. మిగతా..2లో

## ఏపీలో ఘోర బస్సు ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి: కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ డిమాండ్




- కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది మృతి
- ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే డిమాండ్
- ఇది నిర్లక్ష్యం లేదా కుట్ర అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేసిన శివకుమార్
- గతవారం ఇలాంటి ఘటనే జరిగినా చర్యలు తీసుకోలేదని ఆరోపణ

కర్నూలు సమీపంలో జరిగిన ఘోర బస్సు అగ్నిప్రమాదంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. 19 మంది ప్రయాణికులు సజీవదహనమైన ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ

## హైదరాబాద్ కు మహార్దశ.. 6 స్కై వాక్స్ కు రంగం సిద్ధం..

- ఈ స్కై వాక్ ను నగర ప్రజలు అద్భుతంగా వినియోగించుకుంటున్నట్లు అధికారుల దృష్టికి
- సర్వేలో హైదరాబాద్ లోని 23 రద్దీ ప్రాంతాల్లో స్కై వాక్స్ అవసరం అని నివేదించింది
- హైదరాబాద్ మెట్రో డెవలప్ మెంట్ ఆథారిటీ కు ఆదేశాలు జారీ చేసింది
- గ్రేటర్ హైదరాబాద్ లోని 6 రద్దీ ప్రాంతాల్లో 6 స్కై వాక్స్ ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది




హైదరాబాద్ : తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో పట్టణ జనాభా రోజురోజుకూ పెరిగిపోతుంది. భాగ్యనగరంలో వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. ట్రాఫిక్ లోనే గంటల కొద్దీ వాహనాలు నిలిచిపోతున్నాయి. రోడ్లన్నీ రద్దీగా మారిపోతున్నాయి. దీంతో రోడ్డు పక్కన నడిచే పాద చారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.



## ప్రజలు కోరుకుంటే కొత్త పార్టీ పెడతా : కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ ఏర్పాటుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఆకాంక్షిస్తే, వారి కోరిక మేరకు తాను తప్పకుండా రాజకీయ పార్టీని స్థాపిస్తానని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు తాను చేపట్టనున్న 'జాగృతి జనం బాట' యాత్రకు ముందు ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో మిగతా..2లో

## కర్నూలులో కాలిపోయిన కావేరీ బస్సు... రిజిస్ట్రేషన్, ఫిట్ నెస్ డీటెయిల్స్ ఇవిగో!

- డామన్ అండ్ దయ్యూ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న బస్సు
- అన్ని అనుమతులు కలిగి ఉన్న వేమూరీ కావేరీ ట్రావెల్స్ బస్సు
- 43 సీట్ల సీటింగ్ పర్మిషన్ తీసుకుని స్లీపర్‌గా మార్చిన యాజమాన్యం
- బస్సు ఫిట్‌గానే ఉందన్న రవాణా శాఖ



ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఉల్లిందకొండ సమీపంలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళు తున్న వేమూరి కావేరీ ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగడంతో 19 మంది దుర్మరణం చెందగా, పలువురు గాయపడ్డారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం... ఈ నెల 27 నాటికి తుపాను




- శనివారానికి వాయుగుండంగా మారే అవకాశం
- సోమవారం నాటికి మరింత బలపడి తుపానుగా రూపాంతరం
- మత్స్యకారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్డీఎంఏ సూచన
- తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని వెల్లడి

## హెచ్1బీ వీసా ఫీజు పెంపు... ఆందోళన వ్యక్తం చేస్తున్న అమెరికాలోని భారత డాక్టర్లు




- అమెరికాలో హెచ్1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచాలని ప్రతిపాదన
- గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న భారత వైద్యుల్లో తీవ్ర ఆందోళన
- ప్రస్తుత వీసాదారులకు ఇది వర్తించదని స్పష్టం చేసిన అమెరికా ప్రభుత్వం
- భవిష్యత్తులో వైద్యుల సరఫరాపై ప్రభావం చూపుతుందని వైద్య సంఘాల ఆందోళన
- అమెరికాలో ప్రతి ఐదుగురు వలస వైద్యుల్లో ఒకరు భారతీయుడే

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదు.. నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు: సీఎం చంద్రబాబు




- కర్నూలు బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- మృతుల కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశాలు
- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచన
- రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ బస్సుల ఫిట్‌నెస్‌పై తనిఖీలకు నిర్ణయం
- నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ యాజమాన్యాలకు హెచ్చరిక
- ప్రమాదానికి గురైన బస్సుపై పూర్తి నివేదిక కోరిన ముఖ్యమంత్రి

కర్నూలు సమీపంలో జరిగిన ప్రైవేట్ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై ఆయన శుక్రవారం ఉన్నతస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మిగతా..2లో

# ఏపీకి గూగుల్ రాక వెనుక 13 నెలల శ్రమ ఉంది

- పెట్టుబడిదారులకు మూడు ప్రధాన కారణాలు వివరించిన మంత్రి
- ప్రాజెక్టులు మీవి కావు.. మనవి అంటూ పెట్టుబడిదారులకు భరోసా
- గత 16 నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడి
- ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామన్న లోకేశ్
- నవంబర్‌లో విశాఖలో పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్.. హాజరు కావాలని ఆహ్వానం




ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర కృషి దాగి ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ (ఏఐబీసీ), సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన మిగతా..2లో

## గూగుల్ సెంటర్‌పై క్రెడిట్ వార్.. రంగంలోకి దిగిన జగన్




- విశాఖ గూగుల్ ఏఐ డేటా సెంటర్‌పై స్పందించిన మాజీ సీఎం జగన్
- ప్రాజెక్టును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు ప్రకటన
- తమ హయాంలోనే అదానీ డేటా సెంటర్‌కు శంకుస్థాపన జరిగిందని వెల్లడి
- తానే తెచ్చినట్లు చంద్రబాబు ప్రచారం చేసుకోవడంపై తీవ్ర విమర్శ
- పర్యావరణానికి ముప్పు కలుగుతుందన్న వాదనలను తోసిపుచ్చిన జగన్

విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్‌పై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజెక్టు ఘనత తమ ప్రభుత్వానిదేనని చెబుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మిగతా..2లో

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం...

# ఈ నెల 27 నాటికి తుపాను

ఆగ్నేయ బంగాళాఖాతంలో కొత్తగా మరో అల్పపీడనం ఏర్పడింది. ఇది వేగంగా బలపడుతోందని, రానున్న 72 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. శుక్రవారం ఉదయం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉన్న ఈ అల్పపీడనం, పశ్చిమ-వాయవ్య దిశగా నెమ్మదిగా కదులుతోంది. ఇది మరింత బలపడి అక్టోబర్ 25 (శనివారం) నాటికి వాయుగుండంగా, అక్టోబర్ 26 (ఆదివారం) నాటికి తీవ్ర వాయుగుండంగా మారనుందని ఐఎండీ తెలిపింది. అక్టోబర్ 27 (సోమవారం) ఉదయానికి నైరుతి, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో ఇది తుపానుగా రూపాంతరం చెందే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఈ తుపాను ప్రభావంపై ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (%ఘూూణహీూ%) ఎండీ ప్రఖర్ జైన్ కీలక వివరాలు వెల్లడించారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో శుక్ర, శనివారాల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఆదివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు, సోమవారం అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉన్నందున మత్స్యకారులు ఎట్టిపరిస్థితుల్లోనూ సముద్రంలోకి వేటకు వెళ్లరాదని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ప్రజలు ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## హెచ్1బీ వీసా ఫీజు పెంపు...

## ఆందోళన వ్యక్తం చేస్తున్న అమెరికాలోని భారత డాక్టర్లు

అమెరికాలో నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు ఇచ్చే %ఎ-1దీ% వీసా ఫీజును కొత్త దరఖాస్తుదారులకు లక్ష డాలర్లకు (సుమారు రూ. 83 లక్షలు) పెంచాలన్న ట్రంప్ సర్కార్ ప్రతిపాదన అక్కడి భారత వైద్యుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించింది. ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో సేవలందిస్తున్న వేలాది మంది వైద్యులు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. అయితే, ఇప్పటికే జారీ చేసిన వీసాలకు ఈ పెంపు వర్తించదని ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంతో ప్రస్తుతానికి కొంత ఉపశమనం లభించినా, భవిష్యత్తులో భారత వైద్యుల రాకపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్య సంఘాలు హెచ్చరిస్తున్నాయి. అమెరికాలోని అర్కాన్సాస్ రాష్ట్రంలో బేట్స్‌విల్లే అనే చిన్న పట్టణంలో డాక్టర్ మహేశ్ అనంత ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్‌గా పనిచేస్తున్నారు. చుట్టుపక్కల కొన్ని గంటల ప్రయాణం వరకు మరో పెద్ద వైద్య సదుపాయం లేకపోవడంతో, ఆ ప్రాంత ప్రజలు వైద్యం కోసం ఆయనపైనే ఆధారపడతారు. "ప్రజలు ప్రతి చిన్న విషయానికీ మా వద్దకే వస్తారు. ఇక్కడ మేమే వారికి ఆధారం" అని మద్రాస్ మెడికల్ కాలేజీ గోల్డ్ మెడలిస్ట్ అయిన డాక్టర్ అనంత తెలిపారు. ఆయన లాంటి వేలాది మంది భారతీయ వైద్యులు అమెరికాలోని మారుమూల ప్రాంతాల్లో సేవలందిస్తూ అక్కడి ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అమెరికాలో వైద్య సేవలు అందిస్తున్న వారిలో 25% విదేశాల్లో శిక్షణ పొందినవారే. వీరిలో 64% మంది అమెరికన్ గ్రాడ్యుయేట్లు పనిచేయడానికి ఇష్టపడని గ్రామీణ ప్రాంతాల్లోనే సేవలందిస్తున్నారు. వీరిలో చాలామంది %ఎ-1దీ% వీసాలపై పనిచేస్తూ గ్రీన్ కార్డు కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో, వీసా ఫీజుల పెంపు ప్రతిపాదన దాదాపు 50,000 మంది భారత వైద్యులను ఆందోళనలకు గురిచేసింది. ఈ ప్రతిపాదనపై తీవ్ర వ్యతిరేకత రావడంతో, "వైద్యులు, మెడికల్ రెసిడెంట్ల వంటి వారికి మినహాయింపులు ఉండవచ్చు" అని వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇప్పటికే వీసా ఉన్నవారికి ఈ నిబంధన వర్తించదని అధికారులు ప్రకటించినా, భవిష్యత్తులో కొత్తగా వైద్యులను నియమించుకునే గ్రామీణ ఆసుపత్రులపై ఇది పెను భారం మోపుతుందని అమెరికన్ మెడికల్ అసోసియేషన్ (%ూహీూ%) ఆందోళన వ్యక్తం చేసింది. "ఈ ఫీజు పెంపు గ్రామీణ ఆసుపత్రులను దెబ్బతీస్తుందని ఆరోగ్య సంస్థలు మాతో చెబుతున్నాయి" అని %ూహీూ% అధ్యక్షుడు, భారత సంతతికి చెందిన డాక్టర్ బాబీ ముక్కామల అన్నారు. అమెరికాలోని ప్రతి ఐదుగురు వలస వైద్యుల్లో ఒకరు భారతీయుడే కావడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యను అభ్యసించిన డాక్టర్ రాకేశ్ కనిపాకం, అలబామాలోని మారుమూల ప్రాంతాల్లో కిడ్నీ రోగులకు చికిత్స అందించడానికి ప్రతి వారం వందల మైళ్లు ప్రయాణిస్తుంటారు. ఆయన వంటి ఎందరో వైద్యుల సేవలకు ఈ కొత్త నిబంధనలు ఆటంకం కలిగించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2034 నాటికి అమెరికాలో 1,24,000 మంది వైద్యుల కొరత ఏర్పడుతుందని అంచనా. ఇలాంటి సమయంలో విదేశీ వైద్యులను నిరుత్సాహపరిచేలా ఫీజులు పెంచడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ మరింత క్లిష్టంగా మారుతుందని వైద్య వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ ఫీజు పెంపు నుంచి వైద్య నిపుణులకు పూర్తి మినహాయింపు ఇవ్వాలని, లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని %ూహీూ% డిమాండ్ చేస్తోంది.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదు..

## నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం, తక్షణమే సహాయక చర్యలు ముమ్మరం చేయాలని, సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదంలో మరణించిన వారి వివరాలను వెంటనే గుర్తించి, వారి కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన, నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని వైద్యారోగ్య శాఖకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ ప్రమాదం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లోనూ బస్సుల సాంకేతిక పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ట్రావెల్స్ యాజమాన్యాలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని విచారణలో తేలితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల భద్రతకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని పునరుద్ఘాటించారు. ప్రమాదానికి గురైన బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వంటి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులను కోరారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని వీలైనంత త్వరగా అందిస్తామని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. అధికారులు ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రజల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

## గూగుల్ సెంటర్‌పై క్రెడిట్ వార్.. రంగంలోకి దిగిన జగన్

మొదటి పేజి తరువాయి

దీనిపై అనవసర ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. గురువారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన జగన్ ఈ ప్రాజెక్టుకు తమ ప్రభుత్వ హయాంలోనే పునాది పడిందని గుర్తుచేశారు. "2023 మే 3వ తేదీన విశాఖలో అదానీ డేటా సెంటర్‌కు మేమే శంకుస్థాపన చేశాం. సింగపూర్ నుంచి సబ్-సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుకు కూడా అప్పుడే శ్రీకారం చుట్టాం. అదానీ గ్రూప్ డేటా సెంటర్‌ను నిర్మించాకే గూగుల్ ఇక్కడికి వస్తుంది" అని ఆయన వివరించారు. రాబోయేది ఏఐ యుగమని, ఇలాంటి సమయంలో రాష్ట్రానికి డేటా సెంటర్లు రావడం ఎంతో మంచి పరిణామమని జగన్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టు వల్ల రాష్ట్రంలో ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందుతుందని, దీనిని తాము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని తెలిపారు. డేటా సెంటర్ వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందంటూ వస్తున్న విమర్శలను ఆయన తోసిపుచ్చారు. తమ ప్రభుత్వం గూగుల్ డేటా సెంటర్‌ను ఎప్పుడూ వ్యతిరేకించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ విమర్శలు గుప్పించారు. "ఈ ప్రాజెక్టును తానే తెచ్చినట్లు చంద్రబాబు చెప్పుకోవడం సరికాదు. ఈ ప్రాజెక్టులో కీలక పాత్ర పోషిస్తున్న అదానీ గ్రూపునకు ఆయన కనీసం కృతజ్ఞతలు కూడా చెప్పలేదు" అని జగన్ ఆరోపించారు.

## ట్రావెల్స్ ఓనర్లూ.. ఇకపై హత్య కేసులు పెడతాం

## : మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి



తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఇటీవల జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ఆయన ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కర్నూలులో జరిగిన దురదృష్టకర ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, స్పీడ్ నిబంధనల విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, వాటిని కచ్చితంగా పాటించాలని యజమానులను ఆదేశించారు. రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తే, తమను వేధిస్తున్నారని కొందరు యజమానులు ఆరోపిస్తున్నారని, ఆ కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరిగి నప్పుడు సరైన వివరాలు కూడా లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్ట్రేషన్ అయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. రాష్ట్రంలో బస్సు ప్రమా దాల నివారణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోబోతున్నట్లు పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రైవేట్ బస్సుల మితి మీరిన వేగాన్ని నియంత్రించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అంతే కాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రవాణా శాఖ మంత్రులతో త్వరలో సమావేశమై, అంత రాష్ట్ర బస్సు సర్వీసుల్లో భద్రతా ప్రమాణాలపై చర్చిస్తామని ఆయన తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ వ్యవస్థను నియం త్రించి, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# ఏపీకి గూగుల్ రాక వెనుక 13 నెలల శ్రమ ఉంది

మొదటి పేజి తరువాయి



పార్టనర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఏపీని పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎందుకు ఎంచుకోవాలో వివరించారు.

పెట్టుబడులకు మూడు ప్రధాన కారణాలు

ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి మూడు ముఖ్య కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. "మొదటిది, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రూపంలో అనుభవజ్ఞుడైన, దార్శనిక నాయకత్వం ఉంది. భారీ ప్రాజెక్టులను ఎలా తీసుకురావాలో ఆయనకు బాగా తెలుసు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా మెండుగా ఉంది. రెండో కారణం, మేం ఒక స్టార్టప్ స్టేట్ మాదిరిగా దృఢ సంకల్పంతో పనిచేస్తాం. ఒకసారి మాతో చేతులు కలిపితే అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రాజెక్టు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తాం. నిర్దేశించిన సమయం కంటే ముందే పూర్తిచేయడమే మా లక్ష్యం. మూడోది, మాది జాతీయ దృక్పథం ఉన్న ప్రాంతీయ పార్టీ. దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూనే, రాష్ట్రానికి మేలు చేకూర్చేలా జాతీయ విధానాలను ప్రభావితం చేస్తాం" అని వివరించారు.

గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ ఉదాహరణలు

గూగుల్ ప్రాజెక్టు కోసం తాము పడిన శ్రమను లోకేశ్ గుర్తుచేశారు. "గూగుల్ డేటా హబ్ వెనుక 13 నెలల నిరంతర శ్రమ ఉంది. నేను స్వయంగా వారిని ప్రాజెక్టు స్థలానికి తీసుకెళ్లాను. వారి కార్యాలయానికి వెళ్లి ఏపీని ఎందుకు ఎంచుకోవాలో వివరించాను. వారు కోరిన విధానపరమైన మార్పుల కోసం ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్విని వైష్ణవ్‌లతో మాట్లాడి మార్పులు చేయించాం" అని తెలిపారు. కేవలం ఒక జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ అయిన ఆర్సెలర్ మిట్టల్ ప్రాజెక్టును ఏపీకి తీసుకొచ్చామని, నవంబర్‌లో దీనికి శంకుస్థాపన చేయనున్నామని చెప్పారు.

16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

గత 16 నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని లోకేశ్ స్పష్టం చేశారు. "ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లడమే మా లక్ష్యం. ఆటోమోటివ్, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ సహా 15 రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాం. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో ఉంది, త్వరలోనే మొదటి స్థానానికి చేరుకుంటాం" అని ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు హాజరై, రాష్ట్రంలోని అవకాశాలను పరిశీలించాలని పెట్టుబడిదారులను ఆయన ఆహ్వానించారు.

## జూబ్లీహిల్స్ ప్రచారంలోకి రేవంత్, తాజా సర్వేతో అలర్ట్ - సీన్ ఛేంజ్..!!

మొదటి పేజి తరువాయి



సర్వే నివేదికలు మాత్రం గుబులు పుట్టిస్తున్నాయి. దీంతో, సీఎం రేవంత్ స్వయంగా ఈ ఎన్నిక ప్రచారంలోకి దిగాలని డిసైడ్ అయ్యారు. మంత్రులకు బాధ్యతలు కేటాయిస్తున్నారు. కాగా, జూబ్లీహిల్స్ లో మారుతున్న లెక్కలు ఫలితం పై ఉత్కంఠ పెంచుతున్నాయి. జూబ్లీహిల్స్ లో గెలుపు ఇప్పుడు సీఎం రేవంత్ కు ప్రతిష్ఠాత్మకంగా మారింది. అభ్యర్థి విషయంలో రేవంత్ ఏరి కోరి ఎంపిక చేయటంతో పాటుగా.. పార్టీ నాయకత్వం.. ఎంఐఎంను ఒప్పించారు. ఇక, ఇప్పుడు గెలుపు కోసం కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇందు కోసం మంత్రులతో ప్రత్యేకంగా భేటీకి నిర్ణయించారు. (శనివారం) సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లనున్నారు. అక్కడ ఏఐసీసీ ఆఫీసులో జరిగే పార్టీ సమావేశంలో పాల్గొంటారు. వచ్చిన తరువాత మంత్రులు.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పని చేస్తున్న పార్టీ నేతలతో సమావేశం కానున్నారు. తాజా సర్వే నివేదికల గురించి సీఎం వివరించే అవకాశం ఉంది. అదే విధంగా బీఆర్ఎస్, బీజేపీ వ్యూహాలకు ధీటుగా ఎలా ప్రచారం ముమ్మరం చేయాలనేది రేవంత్ డిసైడ్ చేయనున్నారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులకు సీఎం రేవంత్ జూబ్లీహిల్స్ ప్రచార బాధ్యతలను అప్పగించారు. ఇప్పుడు ఒక్కో డివిజన్ కు ముగ్గురు మంత్రుల చొప్పున బాధ్యతలు అప్పగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసారు. అదే విధంగా ప్రతీ ఇంటికి ప్రచారానికి వెళ్లేలా కార్యాచరణ ఖరారు చేసారు. ఇక, ప్రచారం చివరి మూడు రోజులు రేవంత్ రోడ్ షోలు.. సభల్లో పాల్గొనేలా ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. తాజాగా మాజీ సీఎం కేసీఆర్ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపు ఖాయమని పార్టీ నేతల సమావేశంలో ధీమా వ్యక్తం చేసారు. కాంగ్రెస్ కు కౌంటర్ గా చేయాల్సిన ప్రచారం పైన దిశా నిర్దేశం చేసారు. అటు బీజేపీ సైతం ముఖ్య నేతలను ప్రచారంలోకి దించేలా ఆలోచన చేస్తోంది. దీంతో.. తాజాగా వచ్చిన సర్వే నివేదికలతో.. సీఎం రేవంత్ ఎక్కడా అతి విశ్వాసం.. అజాగ్రత్త లేకుండా పక్క ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలని మంత్రులకు సూచిస్తున్నారు. ఈ మేరకు మంత్రులతో జరిగే భేటీలో జూబ్లీహిల్స్ ప్రచారం.. బాధ్యతల పైన రేవంత్ స్పష్టత ఇవ్వనున్నారు.

## హైదరాబాద్ కు మహర్దశ..

## 6 స్కై వాక్స్ కు రంగం సిద్ధం..

మొదటి పేజి తరువాయి

ఇక రద్దీ ప్రాంతాల్లో అయితే అడుగు తీసి అడుగు వేయడం నరకంగా మారుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్ లోని రద్దీ ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో పాద చారులు, మహిళలు, చిన్నారులు సులువుగా నడుచుకుంటూ వెళ్లేందుకు స్కై వాక్స్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. గ్రేటర్ హైదరాబాద్ లోని 6 రద్దీ ప్రాంతాల్లో 6 స్కై వాక్స్ ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విధానం ద్వారా ట్రాఫిక్ ను తగ్గించడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలను కూడా నివారించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో నగరంలోని అఫ్జల్ గంజ్, మదీనా, లక్డీ-కా-పూల్, బీహెచ్ఈఎల్, జేఎన్టీయూ, మియాపూర్ టీ- జంక్షన్ లో స్కై వాక్స్ ను నిర్మించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు రూపొందించాలని హైదరాబాద్ మెట్రో డెవలప్ మెంట్ అథారిటీ కు ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ లోని ఈ ఆరు ప్రాంతాలు నిత్యం రద్దీగా ఉంటున్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. ఈ ప్రాంతాల్లో పాద చారులు రద్దీ రోడ్లపై నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు తేల్చారు. ఇదే ప్రాంతాల్లో ట్రాఫిక్, రద్దీ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించారు. అందువల్ల ఈ ప్రాంతాల్లో స్కై వాక్స్ నిర్మిస్తే పాద చారులు సులభంగా రోడ్డు దాటడం ఉంటుందని రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఉప్పల్ స్కై వాక్.. కు విశేష స్పందన వచ్చింది. ఈ స్కై వాక్ ను నగర ప్రజలు అద్భుతంగా వినియోగించుకుంటున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఇక మెహదీపట్నం వద్ద కూడా ఓ స్కై వాక్ ను నిర్మిస్తున్నారు. అలాగే సికింద్రాబాద్ లోని రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, మెట్రో స్టేషన్ కు కలుపుతూ మరొక స్కై వాక్ నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు చేస్తున్నారు. మరోవైపు లీ అసోసియేట్స్ ఇటీవల నిర్వహించిన సర్వేలో హైదరాబాద్ లోని 23 రద్దీ ప్రాంతాల్లో స్కై వాక్స్ అవసరం అని నివేదించింది. ఈ క్రమంలో తొలుత ఈ ఆరు ప్రాంతాల్లో స్కై వాక్స్ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

### ప్రజలు కోరుకుంటే కొత్త పార్టీ పెడతా : కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఆసక్తిని రేకెత్తిస్తోంది. నిన్న యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. ఈ నెల 25వ తేదీ నుంచి నిజామాబాద్ జిల్లా కేంద్రంగా 'జాగృతి జనం బాట' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర నాలుగు నెలల పాటు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కొనసాగుతుందని వివరించారు. ప్రతి జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు విద్యావంతులు, రైతులు, కూలీలు, విద్యార్థులు, మహిళలు, యువతతో సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటానని పేర్కొన్నారు. యాత్ర విజయవంతం కావాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. మరో వైపు, రాష్ట్రంలో గ్రూప్-1 నియామకాలపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా నియామకాలు చేపట్టడం వల్ల తెలంగాణ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరపాలని కోరుతూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌కు గురువారం లేఖ రాసినట్లు వెల్లడించారు. అదేవిధంగా, విలేజ్ ఆర్గనైజర్ అసిస్టెంట్ (వీవోఏ) ల హక్కుల కోసం తాను పోరాడతానని కవిత భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద వీవోఏల సంఘం నిర్వహించిన మహాధర్నాకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మద్దతు తెలిపారు. ఎన్నికల హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వీవోఏల వేతనాన్ని రూ.26 వేలకు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. వారి హక్కుల సాధన కోసం లాఠీ దెబ్బలు తినడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని ఆమె అన్నారు.

### ఏపీలో ఘోర బస్సు ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ

### జరిపించాలి: కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ డిమాండ్

మొదటి పేజి తరువాయి



దీని వెనుక కుట్ర లేదా నిర్లక్ష్యం ఉండొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బెంగళూరులోని విధానసౌధలో విలేకరులతో మాట్లాడిన డీకే శివకుమార్, ఈ ఘటనపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "గతవారం కూడా బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళుతున్న ఓ ప్రైవేట్ బస్సు ఆంధ్రప్రదేశ్ పరిధిలోనే దగ్ధమైంది. నేను ఇటీవల రాయచూర్‌కు వెళ్లినప్పుడు, అక్కడి ప్రజలు నాకు ఆ వీడియో చూపించారు. ఆ బస్సులో మంటలు రాగానే మా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఒకరు డ్రైవర్‌ను పట్టుకుని గట్టిగా అరిచి హెచ్చరించడంతో ప్రయాణికులందరూ వెంటనే కిందికి దిగిపోయారు. ఆ బస్సులో సుమారు 20 మంది వైద్య విద్యార్థులు ఉన్నారు. అదృష్టవశాత్తు, స్వల్ప గాయాలతో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. వారి ల్యాప్‌టాప్‌లు మాత్రం కాలిపోయాయి" అని ఆయన గుర్తుచేశారు. అంత పెద్ద ఘటన జరిగినా అధికారులు ఎలాంటి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోలేదని, పోలీసులు కూడా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. తాజా ప్రమాదానికి గురైన బస్సు ఆపరేటర్ బెంగళూరుకు చెందిన వ్యక్తి కావడంతో, ఈ విషయంపై దృష్టి పెట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి, హోం మంత్రి జి.పరమేశ్వరను ఆదేశించినట్లు శివకుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తాజా దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో, ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వేణు ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకున్నారు. "నేను, మరికొంతమంది ప్రయాణికులు ఎమర్జెన్సీ డోర్ అద్దాన్ని పగలగొట్టి బయటకు దూకేశాం. కానీ, మా కళ్లెదుటే ఎంతోమంది మంటల్లో చిక్కుకుని చనిపోతుంటే ఏమీ చేయలేక నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయాం" అని ఆవేదన వ్యక్తం చేశారు. సోదరిని చూసి తిరిగి బెంగళూరు వస్తుండగా %ూ%-13 సీటులో ప్రయాణిస్తున్నానని వేణు తెలిపారు. "తెల్లవారుజామున 3 గంటలకు బస్సు ఆగింది. మళ్లీ కదలడం మొదలైన కాసేపటికే ఒక్కసారిగా మంటలు చుట్టుముట్టాయి. ఊపిరి ఆడలేదు. ఓ ప్రయాణికుడు తన చేతితో అద్దాన్ని పగలగొట్టాడు. అతనికి గాయమైనా, సుమారు 15 మంది బయటకు రావడానికి సాయం చేశాడు. బస్సు మొదట ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి, ఆ తర్వాత మంటల్లో చిక్కుకుంది. ఐదు మీటర్ల దూరంలో నిలబడి తోటి ప్రయాణికులు కాలిపోవడాన్ని చూడాల్సి వచ్చింది. గంట తర్వాత మరో బస్సులో బెంగళూరు చేరుకున్నాను" అని వేణు వివరించారు.

## కర్నూలులో కాలిపోయిన కావేరీ బస్సు... రిజిస్ట్రేషన్, ఫిట్ నెస్ డీటెయిల్స్ ఇవిగో!

మొదటి పేజి తరువాయి



ఈ ప్రమాదంపై విచారణ కొనసాగుతుండగా, కాలిపోయిన కావేరీ బస్సుకు సంబంధించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. మీడియా కథనాల ప్రకారం, ప్రమాదానికి గురైన బస్సు తొలుత డామన్ దయ్యూ (డీడీ01ఎన్9490)లో రిజిస్టర్ చేయబడింది. ఒడిశాలోని రాయగఢ్ జిల్లాకు చెందిన ప్రైవేటు ఆపరేటర్ వేమూరి కావేరీ ట్రావెల్స్ పేరుతో ఆగస్టు 2018లో డామన్ దయ్యూలో దీనిని రిజిస్టర్ చేశారు. యజమాని వేమూరి వినోద్ కుమార్ రాయగఢ్‌లోని సాయిలక్ష్మి నగర్ చిరునామాతో ఈ బస్సును రిజిస్టర్ చేయించినట్లు సమాచారం. ఆ తరువాత, ఈ వాహనం రిజిస్ట్రేషన్ రాయగఢ్ ప్రాంతీయ రవాణా కార్యాలయానికి బదిలీ చేయబడింది. ఒడిశా రవాణా శాఖ 2025 మే 1న బేస్ టూరిస్ట్ పర్మిట్‌ను జారీ చేసింది. ఇది ఏప్రిల్ 2030 వరకు చెల్లుబాటు అవుతుంది. అలాగే, రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ (ఎంవోఆర్టీహెచ్) నుండి ఆలిండియా టూరిస్ట్ పర్మిట్‌ను ఆగస్టు 2025లో మంజూరు చేయగా, ఇది జూలై 2026 వరకు చెల్లుబాటులో ఉంటుంది. ఒడిశాలోని రాయగఢ్‌లో బస్సు ఆల్ట్రేషన్ మరియు ఫిట్‌నెస్ పూర్తయ్యాయి. ఆల్ట్రేషన్‌లో భాగంగా, రాయగఢ్ అధికారులు సీటింగ్ అనుమతులు జారీ చేశారు. వేమూరి కావేరీ ట్రావెల్స్ బస్సు 43 సీట్ల సామర్థ్యంతో సీటింగ్ పర్మిషన్ తీసుకుని, ఆ తరువాత దానిని స్లీపర్‌గా మార్చారు. వోల్వో మల్టీ-యాక్సెల్ స్లీపర్ కోచ్ అయిన ఈ బస్సుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయి. డామన్ అండ్ దయ్యులోని సిల్వస్సాలో జారీ చేసిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్, 2027 మార్చి 31 వరకు చెల్లుబాటు అవుతుంది. న్యూ ఇండియా అస్యూరెన్స్ బీమా 2026 ఏప్రిల్ 20 వరకు చెల్లుబాటులో ఉంది. అంతేకాకుండా, రహదారి పన్ను కూడా 2026 మార్చి 31 వరకు చెల్లించబడి ఉంది. అయితే, ప్రమాదానికి గురైన ఈ బస్సుపై తెలంగాణ రాష్ట్రంలో 16 చలాన్లు ఉన్నట్లు గుర్తించారు. వాటి విలువ రూ. 23,120 వరకు పెండింగ్‌లో ఉంది. 2024 జనవరి 27 నుంచి 2025 అక్టోబర్ 9 వరకు ఈ బస్సు 16 సార్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో 9 సార్లు నో ఎంట్రీ జోన్‌లోకి వెళ్ళిన సందర్భాలు కూడా ఉన్నాయి.

**బస్సు ఫిట్‌గానే ఉందన్న రవాణా శాఖ**

ఈ బస్సు ఫిట్‌గానే ఉందని, ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడం వల్లే బస్సులో మంటలు చెలరేగాయని ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ వెల్లడించింది. కావేరీ ట్రావెల్స్ పేరిట రిజిస్ట్రేషన్ చేసి బస్సు నడుపుతున్నట్లు తెలిపింది. 2018లో డామన్ దయ్యులో రిజిస్ట్రేషన్ చేశారని, 2030 ఏప్రిల్ 30 వరకు టూరిస్ట్ పర్మిట్ జారీ అయినట్లు వెల్లడించింది. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, దర్యాప్తు నివేదిక మేరకు భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ పేర్కొంది.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా డ్రగ్స్ అవగాహన వ్యాస రచన పోటీలు





**అక్షర విజేత కృష్ణ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం మరియు వ్యాస రచన పోటీలు కృష్ణ ఎస్సై ఎస్ ఏం నవీద్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై ఎస్ఏం నవీద్ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టే దిశగా అవగాహన అవసరమని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండవచ్చు అని అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో అత్యుత్తమ విజేతలను స్టేట్ కాంపిటీషన్ కు పంపించడం జరుగుతుందని ఎస్ ఐ నవీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# సదర్ ఉత్సవంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### యాదవ సంఘం నిర్మాణానికి 15 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం చౌరస్తాలో ఇబ్రహీంపట్నం యాదవ సంఘం అధ్యక్షులు ముంత శంకర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సదర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సదర్ ఉత్సవాలు అంటే యాదవులకు పెద్ద పండుగ అని దున్నపోతులను అలంకరించి డబ్బు దరువులతో దీపావళి సందర్భంగా అత్యంత ఉత్సాహంగా జరుపుకునే గొప్ప పండుగ అన్నారు. యాదవ సోదరులు యాదవ సంఘం నూతన భవన నిర్మాణం కోసం 15 లక్షల రూపాయలు మంజూరు చేయాలని అడిగారని ఈ సదరు ఉత్సవాల సందర్భంగా యాదవ సోదరులకు నూతన సంఘ భవన నిర్మాణానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివకుమార్, మాజీ జెడ్పిటిసి మైపాల్, సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, ముత్యాల రాజశేఖర్ రావు, సుబ్బురు మల్లిక పాండు, కాలే రమేష్, నీళ్ల భాను గౌడ్, సొప్పరి రవి, యాదవ సంఘం ఉపాధ్యక్షులు ఎలుగపల్లి ఐలయ్య యాదవ్, ముంత నరసింహ యాదవ్, కసరమోని శివాజీ యాదవ్, జెనిగే లింగం యాదవ్, జెనిగే సతీష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్, జంగయ్య యాదవ్, నగేష్ యాదవ్, శేఖర్ యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం గ్రామంలో వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి




**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు: :** వెంకటాపురం మండలంలోని ముత్తారం గ్రామ కొంతమంది రైతుల ఫిర్యాదు మేరకు వెంకటాపురం మండలం ముత్తారం గ్రామంలోని వరి పొలాలను వెంకటాపురం మండలం వ్యవసాయ అధికారి .నవీన్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరిగింది.. ఈ సందర్భంగా గత రెండు నెలలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల కంకి నల్లి ఉధృతి వరిలో గమనించడం జరిగింది. దీనిని నివారించడానికి రైతులు స్పైరోమేసిఫెన్ 1 మిల్లీ లీటరుఏ1 లీటర్ నీటి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది. అంతేకాకుండా రైతులు వ్యవసాయ సంబంధం సలహాలు సూచనలకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని అలాగే తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారిక వాట్సప్ ఛానల్లో జాయిన్ అవ్వాలని దానిలో సమయానుకూలంగా రైతులకు పంటల తెగుళ్లు, చీడపీడల మీద సూచనలు సలహాలు అందిస్తారని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది ..ఇందులో మండల వ్యవసాయ అధికారి తో పాటు ఏఈఓ శ్రీ కన్య మరియు ముత్తారం రైతులు కుంజ, సూరిబాబు, గ్రామస్తులు రైతులుపాల్గొనడం జరిగింది..

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న తెలంగాణ ప్రభుత్వం

### పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల నూతన కమిటీ ఎన్నిక

### ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్.




**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్, మాట్లాడుతూ. గత మూడు సంవత్సరల నుండి రాష్ట్ర వ్యాప్తంగా 8, వేల కోట్ల పై చిలుకు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో ఉన్నాయి అన్నారు. ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే అక్కడ యజమాన్యాలు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రభుత్వం ఇంకా విడుదల చేయలేదని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. గత నెల రోజుల క్రితం రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి 1200 ,కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూ వారి యొక్క జీవితాలతో చెలగాటం ఆడుతుంది అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి అన్నారు లేదంటే రాబోయే రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం

**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కమిటీ నూతనంగా ఎన్నిక**

ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు, ఇర్ఫాన్, కార్యదర్శి, మాల చందు, ఉపాధ్యక్షులు, మణికంఠ, ఎండి ఇర్ఫాన్, రాము, రిజ్వాన్, సహాయ కార్యదర్శి కే.పవన్ కుమార్ , ఏం.పవన్ కుమార్, ఎండి.అల్తాఫ్, బేగారి నవీన్. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు , ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్,ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కమిటీ సభ్యులు శశి చరణ్, అభిషేక్, ధనుష్, విష్ణు, కైఫ్, అనిరుద్, విశాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలు ఏవైనా అంతటా అగ్రకుల ఆధిపత్యమే



**అక్షర విజేత :** భారతదేశం, ప్రపంచంలోనే అత్యంత విస్తృతమైన జాతి వ్యవస్థను కలిగిన దేశం. ఈ జాతి వ్యవస్థ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో లోతైన ప్రభావం చూపుతుంది. స్వాతంత్ర్యానంతర భారత రాజకీయాల్లో, అగ్రకులాలు (బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు మరియు ఇతర జనరల్ కేటగిరీ కులాలు) జనాభాలో కేవలం 15-20 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, పార్టీల అగ్ర నాయకత్వంలో వారి ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ వ్యాసం, జాతీయ మరియు ప్రాంతీయ పార్టీలలో కీలక నేతల కులాధిపత్యాన్ని ఉదాహరణలతో సహా చారిత్రక విశ్లేషణ చేస్తూ, ఈ అసమానత్వాన్ని విమర్శిస్తుంది. అదే సమయంలో, దళిత, బహుజన, బీసీ (బ్యాక్‌వర్డ్ కులాలు) ఉద్యమాల లక్ష్యం "మేమెంతో-మాకంత" ఫిలాసఫీని గణాంకాల ఆధారంగా వివరిస్తూ, రాజ్యాధికారంలో సమానాధికారం యొక్క అవసరాన్ని హైలైట్ చేస్తుంది. ఈ వాదనకు, శాస్త్రీయ డేటా మరియు చారిత్రక సందర్భాలపై ఆధారపడి, రాజకీయాల్లో జాతి ఆధిపత్యం యొక్క ప్రమాదకర పరిణామాలను విశ్లేషిస్తుంది.

**చారిత్రక నేపథ్యం: స్వాతంత్ర్యానంతర అగ్రకుల ఆధిపత్యం:**

స్వాతంత్ర్య సమయంలో (1947), భారత రాజకీయాలు అగ్రకుల శ్రేష్టులు (ఎలీట్స్) చేతే ఆధిపత్యం చెలాయించాయి. మహాత్మా గాంధీ (వైశ్యుడు )జవహర్‌లాల్ నెహ్రూ (కాశ్మీరీ పండిత్ బ్రాహ్మణులు), సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ (పటేల్ కులం, కానీ అగ్రకుల సంబంధం) వంటి నాయకులు స్వాతంత్ర్య సమరంలో ప్రధాన పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్‌సీ) గా ప్రారంభమైంది, దీని అగ్ర నాయకత్వం 70 శాతం పైగా అగ్రకులాలకు చెందినది. 1950లలో, మొదటి లోక్‌సభలో అగ్రకుల ఎంపీలు 40 శాతానికి పైగా ఉండగా, దళితులు (ఎస్‌సీ - షెడ్యూల్డ్ క్యాస్ట్స్) అలాగే ఓబీసీలు కేవలం 20 శాతం మాత్రమే. 1970లలో మండల్ కమిషన్ సిఫార్సులతో ఓబీసీలకు (అదర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్) 27 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పటికీ, పార్టీల అగ్ర నాయకత్వం మారలేదు. 1990లలో, బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత బీజేపీ పుంజుకుంది. ఇది హిందూ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తూ, అగ్రకులాల ఆధారాన్ని మరింత బలోపేతం చేసింది. 2024 ఎన్నికల్లో, ఎన్‌డీఏ (నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్) అభ్యర్థులలో 33 శాతం అగ్రకులాలకు చెందినవారే. ఇండియా అలయన్స్‌లో 20 శాతం మాత్రమే ఉన్నారు. జనాభాలో అగ్రకులాలు 15 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, వారు రాజకీయ నిర్ణయాధికారాలను ఆక్రమించారు. ఇది జాతి వ్యవస్థ యొక్క చారిత్రక అసమానత్వాన్ని ప్రతిబింబిస్తుంది.

**జాతీయ పార్టీలలో అగ్రకుల ఆధిపత్యం:**

భారతదేశంలో గుర్తింపు పొందిన ఆరు జాతీయ పార్టీలలో (బీజేపీ - భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్, సీపీఐ(ఎమ్) - కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్), ఏఐటీసీ - ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్, ఎన్‌పీపీ - నేషనల్ పీపుల్స్ పార్టీ, ఎన్‌సీపీ - నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ) అగ్ర నాయకత్వం ప్రధానంగా అగ్రకులాల చేతే నడుస్తుంది.

**భారతీయ జనతా పార్టీ (బీజేపీ):**

బీజేపీ, 1980లలో ఆర్‌ఎస్‌ఎస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) నుండి ఉద్భవించి, అగ్రకులాల ఆధారంగా బలపడింది. 2024లో, బీజేపీ ఎంపీలలో 38 శాతం అగ్రకులాలకు చెందినవారు. 2019తో పోలిస్తే 35.9 శాతం నుండి పెరిగింది. కీలక నేతలు: అమిత్ షా (బనియా వర్గం, అగ్రకులం), జేపీ నడ్డా (బ్రాహ్మణ), రాజ్‌నాథ్ సింగ్ (ఠకూర్, క్షత్రియ). ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓబీసీ (మోధ్ ఘంచి) అయినప్పటికీ, పార్టీ కీలక నిర్ణయాలు అగ్రకులాల చేతే తీసుకుంటారు. ఉత్తరప్రదేశ్‌లో, అగ్రకులాలు 20 శాతం జనాభా కలిగి, బీజేపీ అభ్యర్థులలో 40 శాతానికి పైగా ఉన్నారు. ఇది, హిందుత్వ రాజకీయాల ద్వారా అగ్రకులాలను ఏకం చేసి, దళిత-ఓబీసీలను విభజించడం యొక్క వ్యూహాన్ని సూచిస్తుంది.

**ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్‌సీ):**

కాంగ్రెస్, స్వాతంత్ర్యానంతరం అగ్రకుల బ్రాహ్మణ-క్షత్రియ ఆధిపత్యంతో నడిచింది. 2024లో, ఎంపీలలో 21.2 శాతం అగ్రకులాలు. నేతలు: సోనియా గాంధీ (పర్సోనల్ లా ప్రకారం అగ్రకులం), రాహుల్ గాంధీ (అదే), మల్లికార్జున్ ఖర్గే (లింగాయత్, ఓబీసీ కానీ అగ్ర స్థాయి). చారిత్రకంగా, ఇందిరా గాంధీ (బ్రాహ్మణ) నాయకత్వంలో ఓబీసీలకు మండల్ కమిషన్ వ్యతిరేకించారు, కానీ అగ్రకుల ఆధారాన్ని కాపాడుకున్నారు. ఇది, కాంగ్రెస్ యొక్క "సెక్యులర్" ముసుగులో అగ్రకుల ఆధిపత్యాన్ని కొనసాగించడం విమర్శకు గురైంది.

**ఇతర జాతీయ పార్టీలు:**

సీపీఐ(ఎమ్)లో, సీతారామ్ యెచూరి (బ్రాహ్మణ), ఏఐటీసీలో మమతా బెనర్జీ (బ్రాహ్మణ), ఎన్‌పీపీలో కాంగ్రెస్ దేవ్ (ఖాసి, ట్రైబల్ కానీ అగ్ర స్థాయి ప్రభావం). ఎన్‌సీపీలో శరద్ పవార్ (మరాఠా, ఓబీసీ కానీ అగ్రకుల సంబంధాలు). మొత్తంగా, జాతీయ పార్టీల అగ్ర నాయకత్వంలో 30-40 శాతం అగ్రకులాలు, జనాభా 15 శాతంతో పోలిస్తే అసమానం.

**ప్రాంతీయ పార్టీలలో అగ్రకుల ప్రభావం:**

ప్రాంతీయ పార్టీలు ఓబీసీ-దళిత సపోర్ట్ తో ఉద్భవించినప్పటికీ, అగ్రకులాలు అగ్ర కుల నాయకత్వ ప్రభావంలోనే ఉన్నాయి.

**తమిళనాడు:**

డీఎమ్‌కే (ద్రావిడ మున్నేట్ర కజగం) (కరుణానిధి - ఇసై వెళ్ళాలర్, ఓబీసీ) మరియు ఏఐఏడీఎమ్‌కే (ఆల్ ఇండియా అన్నా ద్రావిడ మున్నేట్ర కజగం) (జయలలిత - ఇయెంగర్ బ్రాహ్మణ కుటుంబం, అగ్రకులం)లో, అగ్రకులాలు కీలకం. డీఎమ్‌కేలో వన్నియార్ (ఓబీసీ) ప్రభావం ఉన్నప్పటికీ, అగ్ర నాయకత్వం 25 శాతం అగ్రకులాలు. ఏఐఏడీఎమ్‌కేలో, జయలలిత బ్రాహ్మణ నేపథ్యం పార్టీని అగ్రకుల ఆధారంగా మలిచింది. హరిజనులు (దళితులు) డీఎమ్‌కేను ప్రాధాన్యత ఇస్తారు, కానీ అగ్ర నాయకత్వం ఓబీసీ-అగ్రకుల మిశ్రమం.

**ఉత్తరప్రదేశ్ లో:**

సమాజ్వాదీ పార్టీ (ఎస్‌పీ) - ములాయం సింగ్ యాదవ్ (యాదవ్, ఓబీసీ), అఖిలేష్ యాదవ్ (అదే). కానీ, పార్టీ అగ్ర స్థాయిలో బ్రామిణులు (స్వామి ప్రసాద్) ప్రభావం. బీఎస్‌పీ (బహుజన్ సమాజ్ పార్టీ) - మాయావతి (జాటవ్, ఎస్‌సీ), దళిత ఆధారం, కానీ అగ్రకులాలు 10 శాతం నాయకత్వంలో.

**బిహార్:**

ఆర్‌జేడీ (రాష్ట్రీయ జనతా దళ్) - లాలూ ప్రసాద్ యాదవ్ (యాదవ్, ఓబీసీ), తేజస్వీ యాదవ్ (అదే). జేడీ(యూ) (జనతా దళ్ యునైటెడ్)లో నీతిష్ కుమార్ (కుమ్హార్, ఓబీసీ), కానీ అగ్రకులాలు (భూమిహార్, రాజపుత్) 22 శాతం అభ్యర్థులు. ప్రాంతీయ పార్టీలలో ఓబీసీ-దళిత నాయకత్వం ఉన్నప్పటికీ, అగ్రకులాలు ఆర్థిక-సామాజిక ప్రభావంతో నిర్ణయాలను ఆక్రమిస్తారు.

**దక్షిణ రాజకీయాల్లో అగ్రకుల ఆధిపత్యం: ఆంధ్ర-తెలంగాణ మరియు లెఫ్ట్ పార్టీల పై విమర్శ:**

భారత రాజకీయాల్లో కులం ఒక ముఖ్య శక్తిగానే పెత్తనం చెలాయించింది. ముఖ్యంగా దక్షిణాంధ్ర-తెలంగాణలో అగ్రకులాలు (రెడ్డి, కమ్మ, వెలమా, బ్రాహ్మణులు) ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. జనాభాలో 15-20 శాతం మాత్రమే ఉన్న ఈ కులాలు ముఖ్యమంత్రి, మంత్రి వర్గాలలో 30-50 శాతం ప్రాతినిధ్యం పొందుతున్నాయి. లెఫ్ట్ పార్టీలు (సీపీఐ, సీపీఎం) మరియు నక్సలైట్ ఉద్యమ పార్టీలు కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్నాయని చెప్పుకుంటున్నప్పటికీ, అగ్రకుల నేతల ఆధిపత్యం చెలాయిస్తున్నారు. ఈ వ్యాసం చారిత్రక డేటా ఆధారంగా విశ్లేషిస్తూ, ఈ అసమానత్వాన్ని విమర్శిస్తుంది.

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులు వారి మంత్రి వర్గాలు:**

1956-2014 మధ్య, 18 ముఖ్యమంత్రులలో 12 మంది అగ్రకులాలకు చెందినవారు. నీలం సంజీవ రెడ్డి (రెడ్డి), కాసు బ్రహ్మానంద రెడ్డి (రెడ్డి), పీ.వి. నరసింహారావు (బ్రాహ్మణ), ఎన్.టి. రామారావు (కమ్మ), చంద్రబాబు నాయుడు (కమ్మ), వై.ఎస్. రాజశేఖర రెడ్డి (రెడ్డి), కిరణ్ కుమార్ రెడ్డి (రెడ్డి) వంటివారు. దమోదరం సంజీవయ్య (మల, ఎస్‌సీ) ఒక్కడు మినహా, మిగిలినవారు అగ్రకులాలు. చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కమ్మ కుల ఆధిపత్యానికి పరాకాష్ట.అధికార గణం, పార్టీ పదవులు రాజధాని మొదలు సర్పంచ్ పదవి వరకు కమ్మ కుల ఆధిపత్యమే.రాష్ట్రం విభజన తర్వాత రెండు సార్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మంత్రి వర్గంలో పాలనా యంత్రాంగంలో కమ్మ కుల ఆధిపత్యంమే కొనసాగుతుంది.

**జగన్ (రెడ్డి)మంత్రి వర్గంలో:**

అత్యధికంగా రెడ్డి సామాజిక వర్గానికే అంతటా ప్రాధాన్యం దక్కింది. ఈ మంత్రి వర్గాలలో అగ్రకులాలు 40-60 శాతం. 1995లో టీడీపీ క్యాబినెట్‌లో కమ్మలు 50 శాతం, రెడ్డులు 20 శాతం. 2004లో కాంగ్రెస్ క్యాబినెట్‌లో రెడ్డులు 35 శాతం. ఈ ఆధిపత్యం, ఓబీసీ-దళితుల ప్రాతినిధ్యాన్ని (20-30 శాతం) అణచివేసింది, భూమి సంస్కరణలు విఫలమవడానికి కారణమైంది.

**తెలంగాణలో ముఖ్యమంత్రులు మరియు మంత్రి వర్గాలు:**

2014 నుండి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు (వెలమా), ఎ. రేవంత్ రెడ్డి (రెడ్డి) - ఇద్దరూ అగ్రకులాలకు చెందిన వారే.వారి మంత్రి వర్గంలో నూ, శాఖల పంపిణీలోనూ, ప్రభుత్వ అధికారగణం లోనూ తమ కులం వారికే ప్రాధాన్యత దక్కింది.

**2023లో రేవంత్ క్యాబినెట్‌లో :**

అగ్రకులాలు 7/18 (39 శాతం), ఓబీసీలు 2 మాత్రమే. 2025 ఎక్స్‌పాన్షన్‌లో క్యాబినెట్ మినిస్టర్లు జోడించినప్పటికీ, వెలమా-రెడ్డి ప్రభావం 30 శాతం. బీఆర్‌ఎస్ క్యాబినెట్‌లోనూ వెలమలు 25 శాతం. ఇది, తెలంగాణ ఏర్పాటు 'సామాజిక న్యాయం' నినాదాన్ని మోసపూరితం చేసింది.సామాజిక తెలంగాణ అనే హాస్యం పాలయ్యింది.

**లెఫ్ట్ పార్టీలు నక్సలైట్ ఉద్యమ పార్టీలు:**

**సీపీఐలో :**

డి. రాజా (దళిత) జనరల్ సెక్రటరీ అయినప్పటికీ, పొలిట్‌బ్యూరోలో 60 శాతం బ్రాహ్మణులు (ఉదా: కె. సుబ్బారాయన్).

**సీపీఎంలో :**

సీతారామ్ యెచూరి (బ్రాహ్మణ), పినరాయి విజయన్ (నాయిర్ - అగ్రకులం)బీ 64 సంవత్సరాల తర్వాత 2022లో మొదటి దళిత్ (బాలాజీ) పొలిట్‌బ్యూరోలోకి.మొత్తం, అగ్రకులాలు 70 శాతం నాయకత్వం.

**నక్సలైట్ ఉద్యమంలో అగ్ర కులాల ఆధిపత్యం :**

నక్సలైట్ ఉద్యమంలో చారు మజుందార్ (బ్రాహ్మణ), కంసారామ్ (అగ్రకులం) వంటి లీడర్లుబీ 80 శాతం టాప్ పొజిషన్లు అగ్రకులాలు, కానీ ఫైటర్లు 90 శాతం దళిత-ఆదివాసీలు.ఇది, కులవ్యవస్థను 'క్లాస్' మాటతో మరిపించి, బ్రాహ్మణిక ఆధిపత్యాన్ని కొనసాగించడం.

**విమర్శనాత్మక విశ్లేషణ:**

ఈ డేటా, రాజకీయాల్లో కులం 'సామాజిక న్యాయం'కు అడ్డంకిగా మారిందని చూపిస్తుంది. ఆంధ్ర-తెలంగాణలో అగ్రకులాలు భూమి, అధికారాన్ని ఆక్రమించాయి, ఓబీసీ-దళితులు (50-60 శాతం జనాభా) మాత్రమే 20-30 శాతం పొందారు. లెఫ్ట్ పార్టీలు మార్క్సిజం పేరుతో కులాన్ని విస్మరించి, బ్రాహ్మణిక ఎలైట్‌ను ప్రోత్సహిస్తున్నాయి - పెరియార్ విమర్శలా. ఇది, దళిత-బహుజన ఉద్యమాలను బలహీనపరుస్తూ, నిజమైన సామాజిక విప్లవాన్ని అడ్డుకుంటోంది. కుల సెన్సస్, జనాభా ఆధారిత ప్రాతినిధ్యం ద్వారా మాత్రమే మార్పు సాధ్యం. అగ్రకుల ఆధిపత్యం, దక్షిణ రాజకీయాలను 'కులోధికారం'గా మలిచింది. లెఫ్ట్ ఐడియాలు కులవివక్షను అణచివేయకపోతే, అవి మాత్రమే థియరీగా మిగిలిపోతాయి. సమానత్వం కోసం కుల ఆధారిత సంస్కరణలు తప్పనిసరి.

**దళిత-బహుజన-బీసీ ఉద్యమాలు:**

**"మేమెంతో-మాకంత" ఫిలాసఫీ మరియు గణాంకాలు:**

దళిత, బహుజన, బీసీ ఉద్యమాలు, అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా "మేమెంతో-మాకంత" (మా జనాభా అంతకు అంత హక్కు) నినాదంతో ఉద్భవించాయి. బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్‌పీ), కాంషీరామ్ చేత 1984లో స్థాపించబడింది, బహుజనులు (ఎస్‌సీ, ఎస్‌టీ - షెడ్యూల్డ్ ట్రైబ్స్, ఓబీసీ) 85 శాతం జనాభాను కలిగి ఉన్నప్పటికీ, అధికారంలో 15 శాతం మాత్రమే వారు. బీఎస్‌పీ ఫిలాసఫీ, జాతి అసమానత్వాలకు వ్యతిరేకంగా, రిజర్వేషన్‌ను జనాభా నిష్పత్తితో లింక్ చేస్తుంది. గణాంకాలు: 2011 సెన్సస్ ప్రకారం, ఎస్‌సీలు 16.6 శాతం, ఎస్‌టీలు 8.6 శాతం, ఓబీసీలు 41-52 శాతం (సుమారు). కానీ, 2024 ఎంపీలలో ఎస్‌సీలు 15 శాతం (రిజర్వ్ సీట్లు), ఓబీసీలు 25 శాతం మాత్రమే, అగ్రకులాలు 30 శాతం. మండల్ కమిషన్ (1980) ఓబీసీలు 52 శాతం అని అంచనా వేసింది, కానీ రాజకీయాల్లో వారి ప్రాతినిధ్యం 20-25 శాతానికి మాత్రమే. బీఎస్‌పీ చీఫ్ మాయావతి, అగ్రకుల పేదలకు రిజర్వేషన్ సూచించినప్పటికీ, ప్రధానంగా "బహుజన్ హక్కులు"పై దృష్టి పెట్టారు. విమర్శ: కాంగ్రెస్, ఎస్‌పీ వంటి పార్టీలు రిజర్వేషన్‌ను "అంతం చేయాలి" అని ఆరోపణలు చేస్తున్నారు, కానీ అగ్రకుల ఆధిపత్యాన్ని కాపాడుకుంటున్నారు. 2025లో కుల సెన్సస్ డిమాండ్, ఈ అసమానత్వాన్ని బహిర్గతం చేస్తోంది. "మేమెంతో-మాకంత" ఫిలాసఫీ, రాజ్యాధికారంలో జనాభా ఆధారిత పంపిణీని కోరుకుంటుంది, కానీ అగ్రకుల వ్యతిరేకతతో ఎదుర్కొంటోంది.

**విమర్శనాత్మక విశ్లేషణ: పరిణామాలు మరియు సవాళ్లు:**

అగ్రకుల ఆధిపత్యం, రాజకీయాల్లో సామాజిక న్యాయాన్ని అడ్డుకుంటుంది. మీడియాలో 90 శాతం అగ్రకుల నాయకత్వం లాగా, రాజకీయాల్లో కూడా ఇది విస్తరించింది. ఇది, దళిత-బహుజన ఉద్యమాలను బలహీనపరుస్తుంది, ఎందుకంటే పార్టీలు కుల ఓటు బ్యాంకులను వాడుకుంటూ, నిజమైన ప్రాతినిధ్యం ఇవ్వవు. చారిత్రకంగా, 1980లలో కుల ఆధారిత పార్టీలు (బీఎస్‌పీ, ఎస్‌పీ) ఉద్భవించాయి, కానీ అగ్రకుల వ్యూహాలతో (హిందుత్వం) వారిని విభజించారు. ఈ ఆధిపత్యం, ఆర్థిక అసమానత్వాన్ని పెంచుతుంది: అగ్రకులాలు 15 శాతం జనాభా, 40 శాతం ఆస్తి కలిగి ఉన్నారు. రిజర్వేషన్ విధానాలు (ఎస్‌సీ/ఎస్‌టీ 22.5 శాతం, ఓబీసీ 27 శాతం) ఉన్నప్పటికీ, ప్రైవేట్ సెక్టార్‌లో అమలు లోపం. "మేమెంతో-మాకంత" నినాదం, కుల సెన్సస్ ద్వారా జాతీయ రిజర్వేషన్‌ను 50-60 శాతానికి పెంచాలని కోరుకుంటుంది, కానీ బీజేపీ వంటి పార్టీలు దీన్ని "విభజన"గా చూపిస్తున్నాయి. చివరిగా... భారత రాజకీయాల్లో అగ్రకుల ఆధిపత్యం, చారిత్రక అసమానత్వాన్ని కొనసాగిస్తోంది. జాతీయ-ప్రాంతీయ పార్టీల అగ్ర నాయకత్వం, జనాభా నిష్పత్తితో సంబంధం లేకుండా అగ్రకులాల చేతే నడుస్తోంది. దళిత-బహుజన-బీసీ ఉద్యమాల "మేమెంతో-మాకంత" ఫిలాసఫీ, గణాంకాల ఆధారంగా సమానాధికారాన్ని కోరుకుంటుంది. ఈ విమర్శ, కుల సెన్సస్ మరియు నిజమైన ప్రాతినిధ్యం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని సూచిస్తుంది. రాజకీయాలు జాతి ఆధారితంగా మారకపోతే, సామాజిక న్యాయం ఒక కలగా మిగిలిపోతుంది. డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# మృత్యు శకటాలుగా బస్సులు

(సి.హెచ్.ప్రతాప్)



భారత రవాణా చరిత్రలో స్లీపర్ బస్సుల అగ్నిప్రమాదాలు ఒక దుఃఖ గాథను చెక్కుతున్నాయి. గత దశాబ్ద కాలంగా దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న అనేక దుర్ఘటనల్లో వందలాది మంది సజీవ దహనమయ్యారు. ఈ మృత్యుగాథకు కారణం ఒక్కటే ు భద్రతా ప్రమాణాల పట్ల నిర్లక్ష్యం మరియు నియంత్రణ వ్యవస్థలో గాఢమైన లోపాలు. తాజా ఉదాహరణగా, అక్టోబర్ 24న కర్నూలు జిల్లాలోని చిన్నటెకూరు సమీపంలో జరిగిన విషాద ఘటన నిలుస్తోంది. హైదరాబాద్%-%బెంగళూరు మార్గంలో ప్రయాణిస్తున్న ప్రైవేట్ స్లీపర్ బస్సు ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా, క్షణాల్లో మంటలు వ్యాపించి, 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ ఘోర దృశ్యాలు మానవ మానసికతను కదిలించేంత విషాదకరంగా ఉన్నాయి. ఈ ఘటన ఒక్కటే కాదు ు మహారాష్ట్రలోని బుల్దానా, కర్ణాటకలోని బెంగుళూరు సమీపం, రాజస్థాన్‌లో జరిగిన ఇలాంటి అగ్నిప్రమాదాలు దేశవ్యాప్తంగా ఒకే సందేశం ఇస్తున్నాయి: భద్రతా వ్యవస్థలో సమూల మార్పు తప్పనిసరి. స్లీపర్ బస్సులు సుదూర ప్రయాణాలకు సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, నిర్మాణ లోపాలు, నిర్లక్ష్య పర్యవేక్షణ కారణంగా ఇవి సౌకర్యం పేరుతో చలించే శవాలయాలుగా మారుతున్నాయి. అనేక ప్రైవేట్ ఆపరేటర్లు తక్కువ వ్యయంతో శీతలీకరణ పరికరాలు లేదా లైటింగ్ ఏర్పాట్ల కోసం నాసిరకం వైరింగ్ వాడుతున్నారు. ఈ అనధికార మార్పులు తరచూ విద్యుత్ లోపాలకు దారితీస్తూ, కొన్ని నిమిషాల్లోనే మంటలు వ్యాపించేందుకు కారణమవుతున్నాయి. అంతేకాకుండా, సీటింగ్ బస్సులను అనుమతి లేకుండా స్లీపర్ బస్సులుగా మార్చే సమయంలో పాలియూరెథేన్ వంటి సులభంగా మంటలు అంటుకునే పదార్థాలను సీట్లు, పరుపులు, కర్టెన్లకు విస్తృతంగా వాడుతున్నారు. ఇవి మంటల వ్యాప్తిని మరింత వేగవంతం చేసి, ప్రాణనష్టాన్ని పెంచుతున్నాయి. ప్రమాదాల సమయంలో అత్యవసర ద్వారాలు పనిచేయకపోవడం, అగ్నిమాపక పరికరాలు పనికిరాకపోవడం కూడా ప్రాణనష్టానికి దారితీస్తున్న ప్రధాన కారణాలు. అనేక ఘటనల్లో ప్రయాణికులు అత్యవసర ద్వారాల ద్వారా బయటకు రావలేక మంటల్లో చిక్కుకున్నారు. డ్రైవర్లు, కండక్టర్లు అగ్నిమాపక పరికరాల వినియోగంపై సరైన శిక్షణ పొందకపోవడం వల్ల మంటలు చెలరేగిన తర్వాత వారు సాయం చేయలేకపోయారు. వాహనాల తనిఖీలను రవాణా శాఖ అధికారులు నిర్లక్ష్యంగా నిర్వహించడం, ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్లపై నడవడం కూడా ప్రమాదాల వెనుక ఉన్న అసలు నిందితుడు. భద్రత పట్ల నిర్లక్ష్యమే ఈ ప్రాణవిపత్తుల మూలకారణం. ఇప్పుడు ప్రజల మనసుల్లో ఒక ప్రశ్న గట్టిగా మార్మోగుతోంది ు ప్రతి ప్రమాదం తర్వాత విచారణలు, సానుభూతి ప్రకటనలు తప్ప మరో మార్పు ఎందుకు కనిపించదు? ఈ మానవ నష్టం మళ్లీ మళ్లీ పునరావృతం కావడమే దీనికి సమాధానం. ప్రభుత్వం, రవాణశాఖలు కేవలం కాగిత నిబంధనలతో సంతృప్తి చెందకుండా, ఆచరణలో అమలు చేయకపోతే ఈ మృత్యుగాథ కొనసాగుతూనే ఉంటుంది. ఈ సంక్షోభం నుంచి బయటపడాలంటే కఠిన చర్యలు తప్పనిసరి. ప్రతి స్లీపర్ బస్సుకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి సమగ్ర తనిఖీ నిర్వహించి, విద్యుత్ వ్యవస్థ, శీతలీకరణ పరికరాలు, అత్యవసర ద్వారాల పనితీరును సవివరంగా పరిశీలించాలి. లోపాలు ఉన్న బస్సుల రిజిస్ట్రేషన్ తక్షణమే రద్దు చేయాలి. కొత్తగా తయారయ్యే ప్రతి బస్సులో స్వయంచాలక మంటల గుర్తింపు%-%నివారణ పద్ధతి తప్పనిసరి చేయాలి. ఇది మంటలు మొదలైన క్షణాల్లోనే వాటిని గుర్తించి, ఆటోమేటిక్‌గా అణచివేయగల సాంకేతిక పద్ధతి. అదేవిధంగా, బస్సు లోపలి భాగంలో సులభంగా మంటలు అంటుకోని పదార్థాలనే ఉపయోగించాలి. పాలియూరెథేన్ వంటి ప్రమాదకర పదార్థాల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి. డ్రైవర్లు, కండక్టర్లకు అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకురావడం, అగ్నిమాపక పరికరాలను సరిగ్గా వినియోగించడం పై నిర్బంధ శిక్షణ ఇవ్వాలి. ప్రతి ప్రయాణానికి ముందు భద్రతా సూచనలను స్పష్టంగా తెలియజేయడం బస్సు యాజమాన్యాల బాధ్యతగా చట్టబద్ధం చేయాలి. కర్నూలు విషాదం మనందరికీ ఒక గట్టి హెచ్చరిక. భద్రతను లాభాల కంటే తక్కువగా అంచనా వేసే ధోరణి కొనసాగితే, ఇలాంటి దుర్ఘటనలు మరల మరల పునరావృతమవుతూనే ఉంటాయి. ప్రయాణం సౌకర్యవంతం కావడం ముఖ్యమైనదిబీ కానీ సురక్షితంగా ముగియడం అత్యవసరం. ప్రాణాలు కాపాడటమే రవాణా వ్యవస్థ యొక్క అసలు ధర్మం. స్లీపర్ బస్సుల్లో సౌకర్యం మాత్రమే కాదు, భద్రత కూడా సమానంగా ప్రయాణించేటట్లు చేయడం ప్రభుత్వానికి, ఆపరేటర్లకు, సమాజానికీ సమిష్టి బాధ్యత. ఈ దుఃఖ గాథ మరలా రాయబడకూడదు ు ప్రాణరక్షణే ప్రాధాన్యం అవ్వాలి.

# కోట గుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ




**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన సూర్యదేవర స్రవంతి, కార్తీక్ దంపతుల కుమారుడు ఆరవ్ సాయి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం దాన బస్తాలను అందజేశారు. జన్మదిన సందర్భంగా వారు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన కార్తీక్ స్రవంతి దంపతుల కుమారుడు ఆరవ్ సాయి కి కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.

# మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి మరువలేని









## రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పెను మార్పులు తీసుకువస్తుందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య , క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.శుక్రవారం కోట్ పల్లి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల ప్రారంభోత్సవ కార్యక్రమానికి తాండూరు శాసనసభ్యులు బి.మనోహర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కోట్ పల్లి చెరువులో మూడు రకాలతో కూడిన 10 లక్షల పై చీలుకు చేప పిల్లలను వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులతో కలిసి వదిలారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, ముదిరాజు కుటుంబాలు కులవృత్తిని ఆధారంగా చెరువుల్లో చేపలను పట్టుకొని తమ కుటుంబాలను పోషించుకుంటారన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా పెద్ద ఎత్తున రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువులలో చేప పిల్లలను వదలడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకారులను సరిగ్గా పట్టించుకోలేదని చెరువుల్లో ఎన్ని చేపలను వదిలారో కూడా లెక్కలు లేవని ఆయన అన్నారు. జిల్లాలో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలను వదిలేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం జరిగిందని దీనికి కోటి 7 లక్షల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 5 లక్షల మత్స్య కారుల కుటుంబాలకు జీవనోపాధి కలిగే విధంగా 123 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. మత్స్యకారులు ఏదైనా ప్రమాదాలకు గురి అయినట్లయితే కోటి 40 లక్షల ఉచిత బీమాకు గాను ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మత్స్యకారుల సంఘాల్లో సభ్యత్వ సమస్య ప్రధానంగా ఉందని ఇట్టి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. తాండూరు నియోజకవర్గం లో శాసన సభ్యుల సహకారంతో నిర్మాణం చేపట్టడం సంతోషదాయకమని ఇందుకు ఎమ్మెల్యే గారికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.తాండూరు శాసనసభ్యులు బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 120 కోట్ల నిధులను వెచ్చించి ముదిరాజుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యతను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కోట్ పల్లి ప్రాజెక్టులో ఎన్నడూ లేని విధంగా పది లక్షలకు పైగా చేప పిల్లలను వదలడంతో మత్స్యకారులకు ఆదయపరంగా లబ్ధి చేకూర్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మత్స శాఖ కార్పోషన్ చైర్మన్ మట్టి సాయి కుమార్, మురిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, స్పోర్ట్స్ చైర్మన్ శివా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, మత్స్య శాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస్, ఏడి వెంకన్న, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ , ఎంపీడీవో డానియల్, ముదిరాజ్ సంఘం జిల్లా ఇంచార్జ్ శ్రీధర్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# దీనులను కాపాడేందుకే ప్రభుత్వాలు ఉండాలి







## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్

## షాద్ నగర్ లో సదరం కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

## షాద్ నగర్ లో ఇక వికలాంగులకు డిసేబిలిటీ ఐడీ కార్డుల జారీ

## ఎమ్మెల్యే శంకర్ కృషిని అభినందిస్తూ భారీ సన్మానం.

**అక్షర విజత షాద్నగర్ :** వికలాంగులకు ఏ కష్టం వచ్చినా వెంటనే ఆదుకుంటానని హామీ నా రాజకీయ జీవితంలో దీనిని ఇప్పటికీ మర్చిపోను విధి వంచితులను, దీనులను కాపాడేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందని అందుకే వారి కష్టాన్ని గుర్తించి వారు పడుతున్న ఇబ్బందులకు పరిష్కార మార్గాన్ని అన్వేషించి వికలాంగుల గుర్తింపు కార్డు కోసం సదరం విభాగాన్ని తన నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకోవడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సదరం (యుడిఐడి) శిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే అధికారుల సమక్షంలో గొప్పగా ప్రారంభించారు. సదరం కార్యాలయం శాశ్వతంగా ఇక్కడే ఏర్పాటు చేయడం తన రాజకీయ జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని ఎమ్మెల్యే అన్నారు. మనిషిలో అన్ని అవయవాలు ఉన్న వ్యక్తికి సాయం చేయడం వేరు అవయవలోపం ఉన్నవారికి దివ్యాంగులను సాయం చేయడం వేరని వీరికి సాయం చేస్తే ఆ భగవంతుడికి నేరుగా సాయం చేసినట్లేనని మానవసేవే మాధవసేవ అని శంకర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ నగరంలో తప్ప ఈ సేవలు ఎక్కడ లభించవని ఇప్పుడు ఈ ప్రాంత ప్రజల కోసం సదరం క్యాంపు ఇక్కడే ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, అదేవిధంగా రంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత, సెర్ప్ అధికారి దివ్య, స్థానిక వైద్యశాఖ అధికారులకు అందరికీ ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. వికలాంగులు తమ వికలాంగుల సర్టిఫికెట్ల గుర్తింపు కోసం ఎంతో వీఆర్ ప్రయాసలకు ఓర్చి హైదరాబాద్ వెళ్లి ఆర్థికంగా నష్టపోయే వారిని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని అన్నారు. గత ప్రభుత్వ తీరుపై విమర్శలు గత బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శలు గుప్పించారు. పట్టణంలో ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయకుండా పేరుకే గొప్పలు చెప్పుకొని పోయారని ఆ తర్వాత కాంట్రాక్టర్ కు చిల్లి గవ్వ ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎంతో కష్టపడి వాటిని నిధులు సమకూర్చి ఆసుపత్రికి పూర్తి చేశామని ఎమ్మెల్యే అన్నారు. గొప్పలు చెప్పుకున్న సత్య హరిశ్చంద్రులు, మహనీయులు కొందరు వారి స్వార్థం కోసం ఆలోచించారే తప్ప ఆసుపత్రి నిర్మాణం కోసం గత పాలకులు చేసింది ఏమీ లేదని ఎమ్మెల్యే విమర్శించారు.

**ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి..**

వికలాంగుల కోసం డిసేబిలిటీ గుర్తింపు కార్డు కావాలనుకున్నవారు ఆన్లైన్లో తమ పేరు పూర్తి చిరునామాతో దరఖాస్తు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. సదరం క్యాంపులను అవసరమైన మేరకు వికలాంగులకు అందుబాటులో సేవలు ఉండే విధంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని, ఇక వికలాంగులకు ఇలాంటి అవస్థలు గుర్తింపు కోసం ఉండవని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన కృషి గొప్పదని రాష్ట్రస్థాయిలోనే ఇక్కడ ఏర్పాటు చేయడం ఆయన పట్టుదలకు శ్రమకు నిదర్శనమని శ్రీలత కొనియాడారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగానే వాటిని పరిశీలించి షాద్ నగర్ సెంటర్ కు స్లాట్ బుక్ అవుతుందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఇక్కడే గుర్తింపు కార్డులు జారీ జరుగుతుందని అన్నారు.

**ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు**

నియోజకవర్గంలోని వికలాంగులకు ప్రత్యేకంగా సదర్ క్యాంపులు ఏర్పాటు చేసే విధంగా కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వైద్య ఆరోగ్యశాఖ తరపున డిప్యూటీ వైద్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి అభినందనలు తెలిపారు. ఇంత తొందరగా ఈ సదరం క్యాంపును ఇక్కడ ఏర్పాటు చేసి వికలాంగులకు అందుబాటులో ఉంచడంతో ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ తరఫున కూడా తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆమె అన్నారు.

**మా ఎమ్మెల్యే చేతలమనిషి**

మా ఎమ్మెల్యే శంకర్ చేతల మనిషి అని ప్రజలకు అవసరాలకు అనుగుణంగా పాలన అందించడంలో సిద్ధహస్తులని షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కొనియాడారు. సభలో ఎమ్మెల్యే కృషి పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వికలాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎవరు అడగకపోయినా ఆయన సొంతంగా నిర్ణయం తీసుకొని ప్రభుత్వంతో మాట్లాడి ఎంతో మొండిపట్టుగా వ్యవహరించి ఈరోజు సదరం క్యాంపు శాశ్వతంగా ఇక్కడ ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని అభినందించారు. ప్రజాసేవకు పూర్తిగా అంకితమైన నాయకుల్లో వీర్లపల్లి శంకర్ అగ్ర గన్యులని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలత తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలత, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సదరం ఇంచార్జ్ డాక్టర్ విష్ణువర్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గంద్రతి బాలరాజు గౌడ్, వెలుగు ఏపీఎం భగవంతు, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా సమాఖ్య నాయకురాలు అరుంధతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రఘునాయక్, మొహమ్మద్ ఇబ్రహీం, ముబారక్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, శ్రీను నాయక్, లింగారెడ్డి గూడ అశోక్, సయ్యద్ ఖదీర్ , నందిగామ శంకర్ తదితరులు పాల్గొన్నారు..

# ఆశా వర్కర్లు ఫిక్స్ వేతనం రూ.18వేలు సాధనకు మరో పోరాటం

## జిల్లా మహాసభలో ఆశ వర్కర్లు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆశా వర్కర్లు ఫిక్స్ వేతనం రూ.18,000 సాధించేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాలని ఆశ వర్కర్ల జిల్లా మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఆశా వర్కర్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు అనుబంధ ఆషా వర్కర్ల జిల్లా 5 వ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ఆశా యూనియన్ జిల్లా సీనియర్ నాయకురాలు యమునా జెండా ఆవిష్కరించారు ఈ మహాసభ విజయ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముందుగా ఈ మహాసభలో అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ మహాసభకు. ముఖ్యతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ లు హాజరై మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షలు చెల్లించాలని, మట్టి ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలు, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని గత కొన్ని నెలలుగా పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ. ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18వేలు ఫిక్స్ డ్ వేతనాలు పెంచుతామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర






ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశామనీ తెలిపారు.నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా.వ్యవహరించడం దుర్మార్గం అన్నారు.ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు అనేక నిరసనలు చేశామని గుర్తు చేశారు.అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు ఆశా వర్కర్లు గురవుతున్నారనీ తెలిపారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎన్ఆర్ హెచ్ఎం స్కీంకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిధులను తగ్గిస్తూ ప్రభుత్వ వైద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తుందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఆశ వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. కార్మికులకు నెలకు 26 వేల వేతనాన్ని అమలు చేయాలని పోరాటం నిర్వహిస్తూ ఉంటే కేంద్ర బిజెపి ప్రభుత్వం రోజుకు 178 రూపాయలు గా ఉండాలని నిర్వహించడం దుర్మార్గం మని హెచ్చరించారు. కార్మికులకు నెలకి 26 వేల వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేసి ఎన్ఆర్ హెచ్ఎం స్కీంకు బడ్జెట్లో పెంచి ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనాలు నెలకు 26వేల రూపాయలు అమలు చేసి ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ లను వెంటనే అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో మరో పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు మహాసభకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు నాగన్న హాజరయ్యారు. అనంతరం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ గత మూడు సంవత్సరాల కార్యక్రమాల రిపోర్టును ప్రవేశపెట్టారు. కార్యదర్శి నివేదికపై చర్చలు జరిగాయి.ఈ కార్యక్రమంలో సుకన్య, రేణుక, స్వప్న, బాలామణి, సాహిరబాను, సిహెచ్ నర్స రేణుక, సరిత, విజయ, దివ్య, లావణ్య, చంద్రకళ, అనురాధ, విజయ తదితరులు పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు హాజరయ్యారు.

# కర్నూలు బస్సు ప్రమాదంపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిగ్భ్రాంతి



**అక్షర విజేత షాద్నగర్ :** మృతులకు షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ తీవ్ర సంతాపం కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపిందనీ కర్నూలు బస్సు ప్రమాదంపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారికి ప్రభుత్వం తరఫున నియోజకవర్గ ప్రజల తరఫున దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతులకు సంతాపం తెలియజేశారు. ఈ ప్రమాదంపై ఎమ్మెల్యే శంకర్ స్పందిస్తూ మృతి చెందిన వారికి సంతాపం ప్రకటించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు జరిగిన ఘోర అగ్ని ప్రమాదం పట్ల ఆవేదన చెందుతూ ఇది బాధాకరమని అన్నారు. బస్సులో ప్రయాణిస్తున్న ఇరవై మంది సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విషాదకరమని అన్నారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన వారి కుటుంబాలకు ఎమ్మెల్యే శంకర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా ట్రావెల్స్ యాజమాన్యం కూడా ప్రయాణికుల సురక్షితం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం దీనిపై ప్రత్యేక నిఘా పెట్టిందని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే విధంగా రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తదితరులు ట్రావెల్స్ రంగంలో ప్రమాదాలు సంభవించకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి సూచిస్తున్నారని పేర్కొన్నారు. కాగా.. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు ఈరోజు (శుక్రవారం) తెల్లవారుజామున అగ్ని ప్రమాదానికి గురైంది. బస్సును వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ బైక్ ఢీకొట్టడంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అవి అంతకంతకూ పెరిగి బస్సు మొత్తం వ్యాపించాయి. ఈ ప్రమాదంలో బస్సులోనే పలువురు ప్రయాణికులు సజీవదహనం అయ్యారు. మరికొందరు మంటలను చూసిన వెంటనే అద్దాలను పగులగొట్టి బయటకు దూకి ప్రాణాలను దక్కించుకున్నారు. బైకు బస్సు కిందకు వెళ్లి డీజిల్ ట్యాంక్ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు..

# కర్నూలులో ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనపై ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి



**అక్షర విజేత షాద్నగర్ :** హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు జరిగిన ఘోర అగ్ని ప్రమాదం పట్ల బీఆర్ఎస్ నేత, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న ఇరవై మంది సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కర్నూలులో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని నవీన్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. 'హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురై 20 మందికి పైగా దుర్మరణం చెందటం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను.' అని ప్రకటన విడుదల చేశారు. ప్రమాదంలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు..

# సిద్ధాపూర్ రిజర్వాయర్ ను సందర్శించిన కలెక్టర్









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వర్ని మండలం సిద్ధాపూర్ వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం సందర్శించారు. ఎలాంటి సాగు నీటి సౌకర్యం లేని నిజాంసాగర్ నాన్ కమాండ్ ఏరియా పరిధిలోకి వచ్చే ప్రాంతాలకు సాగు నీటిని అందించేందుకు ఉద్దేశించిన ఈ రిజర్వాయర్ నిర్మాణం ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, నిర్మాణ పనుల విషయంలో ఎదురవుతున్న అడ్డంకులు, సాంకేతిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. పక్షం రోజుల క్రితం సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన కలెక్టర్, తాజాగా శుక్రవారం మరోమారు క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. బండ్ నిర్మాణం నిమిత్తం సరిహద్దు ప్రాంతాల నిర్ధారణ కోసం రెవెన్యూ, అటవీ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలకు చెందిన అధికారులతో పరిశీలన జరిపారు. వాహనాలు వెళ్ళేందుకు వీలు లేకపోవడంతో కాలి నడకన వాగులు, కొండలను దాటుతూ, రిజర్వాయర్ బండ్ నిర్మిస్తున్న ప్రాంతానికి చేరుకుని, అక్కడి నుండి ఫారెస్ట్ గెజిట్ నోటిఫికేషన్ లో పొందుపర్చిన జిల్లా అటవీ సరిహద్దు ప్రాంతాన్ని పరిశీలించారు. హద్దుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థల వివాదానికి సంబంధించిన అంశాలపై తన వెంట ఉన్న బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, ఇతర అధికారులతో చర్చించారు. పరస్పర సమన్వయంతో హద్దులను పక్కాగా నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ నిర్మాణ పనులకు ఆటంకాలు ఉత్పన్నం కాకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడుతూ, పనులు వేగంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. అటవీ భూమి అవసరం అయిన పక్షంలో భూసేకరణ, అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని అన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సాయిలు తదితరులు ఉన్నారు.

# నవీపేట్ శివారులో మహిళ మృతదేహం లభ్యం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండల కేంద్రం నుంచి నాగపూర్ వెళ్లే రహదారి మధ్యలో హనుమాన్ ఆలయం పరిసరాల శివారులో గుర్తుతెలియని మహిళా మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. నవీపేట్ ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మద్దిపల్లి గ్రామానికి చెందిన మహిళగా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబందించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో కృషి చేస్తుందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. సిరికొండ మండలం కొండూరులో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లాలో 670 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్మెంట్ ఇవ్వగా, అందులో 300 కేంద్రాలను మహిళలకు అప్పగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, సొసైటీ చైర్మన్ చెల్లం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి జిల్లాలో జాగృతి అధ్యక్షురాలు కవిత జనం బాట




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఈ నెల 25న తమ సొంత ఊరు నిజామాబాద్ నుంచి జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. 33 జిల్లాల్లో 4 నెలల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రతీ జిల్లా కేంద్రంలో రెండు రోజులు ఉండి అక్కడ ఉన్న మేధావులను, విద్యార్థులను, రైతులను, యువకులను, ఆడబిడ్డలను లిసి ఆయా జిల్లాల్లో ఉన్న సమస్యలు తెలుసుకుంటామన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి జిల్లా ఎంపీగా ఎమ్మెల్సీగా పనిచేసిన కవిత జిల్లా వాసులకు ఎంతో సుపరిచితం, ఆ పార్టీ నుండి సస్పెన్షన్ గురైన తర్వాత తొలిసారిగా కవిత జనం బాట అనే కార్యక్రమం ద్వారా జిల్లాకు రానున్నారు. అయితే కవిత చేపడుతున్న జనం బాట కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఇప్పటివరకు జిల్లాకు చెందిన జాగృతి నాయకులు అధికారికంగా మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. సెంటిమెంట్ గా కవిత రేపటి నుంచి జిల్లాలో ప్రారంభిస్తున్న జనంబాట కార్యక్రమం ఎక్కడినుండి ప్రారంభిస్తారు. నిజామాబాద్ నుంచి లేదా కవిత అత్తగారి ఊరు పోతంగల్ గ్రామం నుండి జనం బాట కార్యక్రమం చేపడతారా అనేది జిల్లాకు చెందిన స్పష్టత ఇవ్వకపోవడం కోసమెరుపు.

# బిసి 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి మహాధర్నాకు బయలుదేరిన

బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ధర్మసమాజ్ పార్టీ నాయకులు



**అక్షర విజేత,గణపురం :** గణపురం మండలం హైదరాబాద్ ఇందిరా పార్కులో జరిగే42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రిటైర్డ్ జస్టిస్ ఈశ్వరయ్య, ఐఏఎస్ రిటైర్డ్ చిరంజీవిలు బీసీ,ఎస్సీ, ఎస్టీ,జాక్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో జరిగే మహా నంది ధర్నా కార్యక్రమానికి గణపురం మండలం నుండి బీసీ, ఎస్సీ,ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, బీసీ నాయకులు కోల రవీందర్ గౌడ్, నాయి బ్రాహ్మణ నాయకులు వల్లాజీ రఘు, అల్లూరి శ్రీనివాస్, కోకిల జితేందర్, గణపురం మండల కన్వీనర్ కుర్రి స్వామినాదన్, పొన్నగంటి రత్నాకర్, శంకర్, దౌడు రవికాంత్, మహేష్ పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులకు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు

పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెపిపినారు. విధి నిర్వహణలో దేశం కోసం, రాష్ట్రం కోసం అమరులైన పోలీసుల స్ఫూర్తిని, వారి ధైర్య సాహసాలను ఎప్పటికీ మర్చిపోకూడదని తెలిపారు. ఈ వ్యాసరచన పోటీల నిర్వహణ ముఖ్య ఉద్దేశం, ప్రస్తుత పోలీస్ సిబ్బందిలో అమరవీరుల త్యాగనిరతి, దేశభక్తిని మరింతగా పెంపొందించడమే అని పేర్కొన్నారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, సిబ్బందిని అభినందించారు.వారి సేవలకు గుర్తింపుగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి పోలీస్ సిబ్బంది నిబద్ధతతో, అంకితభావంతో పనిచేయాలని, అమర వీరులు చూపిన బాటలో నడవాలని ఆయన తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో డి సి సి బి డిఎస్పి జానయ్య , పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన నలుగురికి జైలు శిక్ష, 14 మందికి జరిమానా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపిన 18 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. ప్రసాద్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జహాన్ మేడం ముందర హాజరుపరచగా 14 మందికి21వేల జరిమానా విధించగా నలుగురికి జైలు శిక్ష విధించారని తెలిపారు. ఆకుల రాజశేఖర్ అను వ్యక్తికి ఒకరోజు, రాంపాల్, సయ్యద్ అను వ్యక్తులకు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించగా చాకలి రాజు వ్యక్తికి నాలుగు రోజులు జైలు శిక్ష విధించారని తెలిపారు.

# పద్మశ్రీ కాలనీలో అదనపు అక్రమ అంతస్థులు

పట్టించుకునే నాథుడే కరువయ్యాడు

ఫిర్యాధులు అందినా పెడచేవిన పెడుతున్న అధికారులు





**అక్షర విజేత రాజేంద్రనగర్ :** అక్రమ కట్టడాలను ఆదిలోనే కట్టడి చేయాల్సిన అధికారులు పట్టి పట్టనట్టుగా వ్యవహారిస్తున్నారు. జాగీర్ పరిధిలో ఎటు చూసిన కోకోల్లలుగా అక్రమ నిర్మాణాల జాతర ఏదేచ్చగా సాగుతున్నాయి.జాగీర్ పద్మశ్రీ కాలనీల్లో కొందరు బిల్డర్లు జోరుగా అక్రమ అదనపు అంతస్థుల నిర్మాణాలు చెపడుతున్నారు.ఈ అక్రమ నిర్మాణాలను ఆదిలోనే కట్టడి చేయాలనీ జాగీర్ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టి పట్టనట్టుగా వ్యవహారిస్తున్నారని ఆరోపిస్తున్నారు.అసలు జాగీర్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నట్టా లేనట్టా అనే అనుమానాలు కలుగుతున్నాయని జాగీర్ ప్రజలు అంటున్నారు.అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదంటున్నారు.బిల్డర్ లతో లోపాయి కారి ఒప్పందం చేసికుని అక్రమ నిర్మాణాలకు మెండుగా అండదండలు అందిస్తున్నారని బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటి కైన అక్రమనంగా నిర్మిస్తున్న అదనపు అంతస్థులపై తక్షణమే చర్యలు తీసుకుని తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని జాగీర్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఫిట్స్ వచ్చి పడిపోయిన వ్యక్తిని ఆదుకొని సహాయం చేసిన ట్రాఫిక్ సిబ్బంది

సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బోధన్ బస్టాండ్ దగ్గరలో అరటిపండ్ల బండివద్ద కరీం అనే వ్యక్తి ఫిట్స్ వచ్చి కింద పడగా అక్కడే విధుల్లోఉన్న ఎఆర్ ఎస్ఐ కోటేశ్వర్ రావు వెంటనే అతనివద్దకు వెళ్లి ప్రథమ చికిత్స చేశారు. అతనికి ప్రథమ చికిత్స చేశారు. అనంతరం ఆయన వివరాలు అడిగి వాళ్ల బ్రదర్ ని పిలిపించి ఇంటికి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ తరపున ఆ నిరుపేద వ్యక్తికి రూ 500 రూపాయలు క్యాష్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద వ్యక్తిని ఆదుకొని సహాయం చేసిన ట్రాఫిక్ సిబ్బంది సామాజిక సేవను గుర్తించిన నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆయనను అభినందించారు.

# కేవలం 4 గంటల్లోనే కరెంట్ షాక్ తో 8 గేదెలు మృతి కతనానికి స్పందన



కరెంట్ షాక్ కు గురై గేదెలు మరణించిన రైతులను పరామర్శించిన

తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి కుమారుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్






**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి:** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల పరిధిలోని జయన్న తిరుమల పురం గ్రామంలో కరెంట్ షాక్ తో ఎనిమిది గేదెలు మృతి విషయం శుక్రవారం జాతీయ తెలుగు దినపత్రిక అక్షర విజేత ప్రచురించడం అయినది ఈ కథనానికి కేవలం నాలుగు గంటల సమయంలోనే స్పందన రావడం జరిగింది. గోపాల్ పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం కరెంట్ షాక్ తో పూసల చెరువు దగ్గర ఎనిమిది గేదెలు మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కుమారుడు అయిన వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి రైతులు మద్దుల కొల్ల మల్లయ్య, భాస్కర్ రెడ్డి లను పరామర్శించారు. మద్దుల కొల్ల మల్లయ్య, భాస్కర్ రెడ్డి లకు ఆదిత్య రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. జరిగిన సంఘటన గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 25 గేదలను మేపుకుంటూ వెళుతుండగా గేదెలు చెరువులో ఈతపడుతూ వస్తుండగా 17 గేదెలు ఒడ్డుకు చేరుకోగా 8 గేదెలు మాత్రం కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే మరణించాయని తెలిపారు. ఇట్టి విషయాన్ని ఆదిత్య రెడ్డి మండల వెటర్నరీ డాక్టర్లతో,ఎంఆర్ఓ తో, విద్యుత్ ఉన్నతాధికారులతో జరిగిన నష్టాన్నిఆదిత్య రెడ్డి కి వివరించి ప్రభుత్వం తరఫున రైతులను ఆదుకోవాలని సూచించారు. రైతులకు ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, గోపాల్పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున,వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్, ఎంట్ల రవి, పర్వతాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలను సీజ్ చేసే విషయంలో అధికారులు వెనక్కి తగ్గడానికి కారణం...?

రాజకీయ కోణమా లోపాయికారి ఒప్పందమా...?.

చిన్నారి విద్యార్థుల ప్రాణాలు అంటే లెక్క లేదా.

ఎవరి లాభాల కోసం ఈ కాలయాపన.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** శ్రీ చైతన్య పాఠశాలలను సీజ్ చేసే విషయంలో విద్యాశాఖ అధికారులు వెనక్కి తగ్గారు. దీనికి కారణం ఏమిటని స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలను పెట్రోల్ బంక్ పక్కనే ఉన్నందున వెంటనే కాళీ చేయాలని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వ జీవో ఎం.ఎస్. నెంబర్ 145/1997-98 ఆక్ట్ ప్రకారం ఫైర్ ఎన్.ఓ.సి లేకుండా నడుపుతున్న పాఠశాలకు అనుకోని అగ్ని ప్రమాదం జరిగితే వందలాది మంది చిన్నారి విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసే అవకాశం ఉందని ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ పాఠశాలను వెంటనే ఖాళీ చేయాలని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు మాత్రం శ్రీ చైతన్య పాఠశాల పై చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇది రాజకీయ కోణమా లేక లోపాయికారి ఒప్పందమా అని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇబ్రహీంపట్నంలో ధనార్జినే ధ్యేయంగా పాఠశాలను నడుపుతూ దాదాపు 1500 మంది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శ్రీ చైతన్య పాఠశాలపై ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు మాత్రం అనేక ఫిర్యాదులు వచ్చిన ఏమాత్రం తమకు పట్టనట్లుగా ప్రైవేటు పాఠశాలలకు తాము వత్తాసుగా పనిచేస్తున్నట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు దారితీస్తుంది. అగ్ని ప్రమాదాలు ఎప్పుడు ఎలా సంభవిస్తాయో ఎవరు ఊహించలేము... దానికి ఉదాహరణ నేడు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన బెంగళూరు బస్సు ప్రమాదంలో 19 మంది మృతి చెందడం, మిగతా వారు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలు అవ్వడం తెలిసిన విషయమే కాబట్టి అధికారులు ఇకనైనా కళ్ళు తెరవాలని ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప ప్రభుత్వ అధికారుల పనితీరులో చలనం రాదా..! ప్రమాదం జరిగిన తర్వాత ఆగమేఘాలపై "చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నట్లు" వ్యవహరిస్తే లాభం ఏమిటి...? ఎవరి లాభం కోసం ఈ కాలయాపన అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# సంక్షేమాన్ని నిలిపివేసి మైనారిటీలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి మీ ఓటుతో బుద్ధి చెప్పండి"



పారామౌంట్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రచారం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు. సంక్షేమాన్ని నిలిపివేసి మైనారిటీలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి మీ ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన స్థానిక ప్రజలను కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా, జీవన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి హైదరాబాద్లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం, షేక్పేట్ డివిజన్ పరిధిలోని పారామౌంట్ కాలనీ, మినీ బృందావన్ కాలనీలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఫైజా మజీద్, ఫాతిమా మజీద్, మహమ్మదీయ మజీద్, సబ్జా మజీద్, కోయాసాధ్ మజీద్ వంటి మసీదుల వద్ద మైనారిటీ సోదరులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మైనారిటీల సంక్షేమం కోసం షాదీ ముబారక్ పథకం, ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం, గురుకుల పాఠశాలలు, సబ్సిడీ రుణాలు, మత పెద్దలకు గౌరవ వేతనం వంటి అనేక విప్లవాత్మక పథకాలను అమలు చేసి వారి జీవితాల్లో పెను మార్పులు తీసుకువచ్చిందని గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాల అమలును నిలిపివేసి, కేవలం తప్పుడు హామీలతో మైనారిటీ సోదరులను మోసం చేసి, విశ్వాస ఘాతుకానికి పాల్పడుతోంది అని తీవ్రంగా విమర్శించారు. మైనారిటీల అభివృద్ధి, ఆత్మగౌరవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే నిజమైన కట్టుబడితో పనిచేస్తుందని, అందువల్ల మైనారిటీ సోదరులంతా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ని కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా తమ సంక్షేమాన్ని, హక్కులను కాపాడుకోవాలని ఆశన్నగారి జీవన్ రెడ్డి కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో బిచ్కుంద మున్సిపాలిటీ

పన్నులు వసూలు చేస్తారు కానీ.. బోర్లు రిపేరు చేయరు..

పనుల కోసం ప్రజలు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిందే




**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ సమస్యల వలయంగా మారింది. మున్సిపాలిటీ అయినందుకు ఎవరికి కూడా సంతోషం లేదు. ప్రజలు రకరకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ పరిధిలో బోరు మోటార్లు చెడిపోతే వాటికి మరమ్మత్తు చేయించాలి అని ప్రజలు కమిషనర్ కుఅడగగా ప్రజలే డబ్బులు పెట్టి మరతత్తులు చేసుకోండి అని సమాధానం ఇస్తున్నారు. మున్సిపల్ ఖాతాలో డబ్బులు లేవని నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారు. ప్రతిరోజు మాత్రం ఇంటి పన్ను వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా దసరా పండగకి రావణ దహన సంస్కారాలకు అక్షరాల 70000 ఖర్చు చేశారు. ఈ ఖర్చు మోటార్ బోర్ మరమ్మత్తుకై వినియోగిస్తే ప్రజలకు నీళ్ల ఇబ్బందులు తప్పేవి. బోర్ మోటార్ల మరమ్మతుకు డబ్బులు లేవు కానీ రావణ దహనానికి డబ్బులు ఉన్నాయంటూ ప్రజలు మండిపడుతున్నారు. కార్యాలయంలో లంచం ఇవ్వనిదే ఈ పని కూడా చేయడం లేదని విమర్శలు ఉన్నాయి. మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ రెవెన్యూ అధికారి విధులు నిర్వహించడంలో అలసత్వం చూపిస్తున్నారనీ ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ కమిషనర్ కు, మున్సిపల్ రెవెన్యూ అధికారికి ఓ రాజకీయ నాయకుడు తోడవడంతో కార్యాలయానికి వచ్చిన ప్రజల పనులు విషయమై ఎన్నో నియమ నిబంధనలు ఉన్నాయని వివిధ రకాల పత్రాలు సమర్పించాలని భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు ఇస్తేనే పని అవుతుందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఆ ప్రజాప్రతినిధి మున్సిపల్ కమిషనర్ కు, సన్నిహితంగా ఉంటూ, ప్రజా ప్రతినిధి నాకు చాలా దగ్గరని అందరికీ వాటా ఇవ్వాలని పై స్థాయి వరకు డబ్బులు ఇవ్వాలని ప్రజల వద్ద పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారని మున్సిపల్ పరిధి ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ అధికారులు బిచ్కుంద మున్సిపల్ అభివృద్ధి కొరకు, ప్రజల సమస్యలను నెరవేర్చేలా కృషి చేయాలని ప్రజలు తెలుపుతున్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి




స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారికి తగిన గుర్తింపు

నేటితరం యువత చైతన్యం కావాలి

తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ పిలుపు

**అక్షర విజేత ఖమ్మం :** రాజకీయంలో రాణించాలనుకునే యువతకు తమ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ పిలుపు నిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో విస్తృతమైన ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేసేందుకు కార్యాచరణ రూపొందించామని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం యువతీ యువకులకు కనిపిస్తున్నామని, సర్పంచులుగా, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఇతర ఎన్నికల్లో జరిగిన ఆ ఎన్నికలలో పోటీ చేసేందుకు తమ పార్టీ అవకాశం కల్పిస్తుంది అన్నారు. బి ఫామ్ తక్షణమే అందజేసి వాటికి తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ మరింత బలోపేతం చేసే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే అనేక జిల్లాలలో పర్యటనలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువ అవుతున్నామని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యేందుకు తమ పార్టీ మంచి అవకాశాన్ని కల్పిస్తుందని, యువతీ యువకులు రాజకీయ చైతన్యం కలిపినప్పుడే ఈ సమాజం మరింత ముందుకు వెళుతుందని, ప్రజలకు సేవ చేయాలని దృక్పథం కలిగి ఉండాలని అటువంటి వారిని తమ పార్టీ సంపూర్ణంగా ఆహ్వానిస్తుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ స్టార్ క్యాంపినర్, ఐ ఐ ఎస్ రిటైర్డ్ అధికారి కోనప్పరెడ్డి హరిప్రసాద్, పార్టీ రాష్ట్ర నేతలు స్టీవెన్, మేకల సారయ్య, చెరుకూరి రత్నరాజు, జాను ప్రభాకర్, జన్ను జాన్ తదితరులు పాల్గొన్నారు.

# మంఖాల్ పారిశ్రామిక వాడ నుంచి పొల్యూషన్...!














**కంపెనీల నుంచి విషపూరితమైన కాలుష్యం విడుదల**
**కలుషితమవుతున్న చెరువులు కుంటలు**
**కాలుష్యాం నుంచి ఎండి పోతున్న పంట పొలాలు**
**కెమికల్ వాటర్ తాగి మూగజీవాలు మృత్యువాత**
**పట్టించుకోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు**
**ఆయిల్ కంపెనీలపై చర్యలు చేపట్టాలని కోరుతున్న స్థానిక ప్రజలు**

**అక్షర విజేత మహేశ్వరం :** మంఖాల్ పారిశ్రామిక వాడ విపరీతంగా దుర్వాసన వెదజల్లుతుంది.మహేశ్వరం మండలంలోని మంఖాల్ పారిశ్రామిక వాడలోని ఆయిల్ కంపెనీలు విషపూరితమైన కెమికల్ తో కూడిన నీరు బయటికి వదులుతున్నారు.దీంతో మొహబ్బత్ నగర్, ప్రాజెయ్, మంఖాల్,పరిసర ప్రాంతాల పంట పొలాలు పూర్తి నీటి కాలుష్యం అయుందాన్ని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.ఆయిల్ కంపెనీలు విషపూరితమైన కెమికల్ వాటర్ ను విడుదల చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని స్థానిక రైతులు పేర్కొంటున్నారు.శ్రీశైలం జాతీయ రహదారి నుంచి మహేశ్వరం గేటు నుంచి మహేశ్వరం మండల కేంద్రం వెళ్ళే ప్రధాన రహదారి పై దుర్వాసన విపరీతంగా వస్తుంది.నిత్యం ప్రయాణికులు కిలో మీటర్ దూరం ముక్కు మూసుకొని వెళ్లే దుస్థితి ఏర్పడిందాన్ని ప్రయాణికులు తెలుపుతున్నారు.మంఖల్ ఐడీఏ కంపెనీల నుండి వచ్చే కెమికల్ వాటర్ మహేశ్వరం మంఖాల్ చెరువు నుంచి తుక్కుగూడ మీదుగా రావిరాల పెద్ద చెరువులో చెరువులో కెమికల్ నీరు కలుస్తుంది.రావిరాల పెద్ద చెరువులో ఉన్న చేపలు కెమికల్ వాటర్ ను తట్టుకోలేక మృతి చెందుతున్నాయని మత్స్యకారులు చెబుతున్నారు.కెమికల్ వాటర్ నుండి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నామని ప్రయాణికులు తెలుపుతున్నారు. పలు ఆయిల్ కంపెనీలు ఎటువంటి నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా యాజమాన్యాలు కంపెనీలను నడిపిస్తున్నాయన్నారు.వలస కూలీలతో కంపెనీల యాజమానులు 24 గంటల పాటు దుమ్ములో పని చేయిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా నడిచే కంపెనీలు వాయు కాలుష్యాన్ని కల్తీ చేస్తూ కలుషితమైన పొగతో వాతావరణాన్ని దెబ్బతీస్తున్న కంపెనీల పై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రకృతిని పాడు చేస్తూ ప్రజలకు రైతులకు ఇబ్బంది కలుగుతున్నాయన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు పొల్యూషన్ విడుదల అవుతున్న ఎందుకు పట్టించుకోవడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.కంపెనీల నుండి వచ్చే కెమికల్ వాటర్ చెరువులకు వచ్చే వర్షపు నీరు కాలువల ద్వారా కలుషితమై పంట పొలాలు నాశనం అవుతున్నాయన్నారు. ప్రకృతి హాని కలిగించే కంపెనీలపై వెంటనే చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,అధికారులు కోరారు.

# టి.యు బి.ఈడి అసిస్టెంట్ ప్రొఫెసర్ కు అంతర్జాతీయ టీచర్ ఎక్సెలెన్స్ 2025 అవార్డు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ విశ్వవిద్యాలయం సారంగాపూర్ బీ.ఈడీ కళాశాలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ ఎస్.రవీందర్ కి కేంద్ర ప్రభుత్వ, నీతి ఆయోగ్ సంస్థచే గుర్తించబడిన త్రేతా యుగ్ ఫౌండేషన్, యూపీ అయోధ్య,వారు అందించే ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు 2025 కోసం ఎంపికయ్యారు. అక్టోబర్ 5వ తేదీన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఈ అవార్డును ప్రకటించారు. డాక్టర్ ఎస్.రవీందర్ గతంలో హైదరాబాదులోని ఐన్ స్టీన్ బీ.ఈడీ. కళాశాలలోనూ, గాంధియన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ నందు ప్రిన్సిపాల్ గా, సూర్యాపేటలోని ఎమ్మెస్సార్ బీ.ఈడీ కళాశాల ప్రిన్సిపాల్ గా, ప్రముఖ కోచింగ్ సెంటర్లలో టెట్ , డీ.ఎస్సీ. సైకాలజీ ఎక్స్పర్ట్ గా, డైరెక్టర్ గా పనిచేసి ఎంతోమంది విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దారు. హైదరాబాదులోని ఐన్స్టీన్ కళాశాలలో పనిచేసే రోజుల్లో వారు మనోవిజ్ఞాన శాస్త్రం బోధించడంలో విద్యార్థులపై తనదైన ముద్రని వేశారు. గత 23 సంవత్సరాలుగా వారు బీ.ఈడీ.కళాశాలలో బోధన చేస్తున్నారు. అంతేకాకుండా 2019లో కోవిడ్ సమయంలో విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా బోధనను అందించడం కోసం %ూఖచీ9జుణఖజూూ×ూచీ% ఛానల్ అనే ఒక యూట్యూబ్ ఛానల్ ని ప్రారంభించి ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు పోటీపడే విద్యార్థులకు ఉచితంగా మోటివేషనల్ క్లాసెస్, విద్యా సమాచారాన్ని అందిస్తూ తమవంతుగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. అంతేగాకుండా వారు తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ నిజామాబాద్ శాఖ జనరల్ సెక్రెటరీగా, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ గా, మోటివేషనల్ సైకాలజిస్ట్ గా ఎంతో మంది విద్యార్థులకు కౌన్సిలింగ్ చేస్తూ, వారి కెరీర్ గైడెన్స్ కి సహకరిస్తున్నారు. ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డుకు డాక్టర్ రవీందర్ ఎంపిక కావడం పట్ల తెలంగాణ విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్ మహేందర్ రెడ్డి, సహచర అధ్యాపకులు డాక్టర్ ఆర్. కరుణాకర్, డాక్టర్ వన్నెల్ దాస్ శ్రీనివాస్, పోలపల్లి శ్రీకాంత్, డాక్టర్ రామలింగం, డాక్టర్ నరసయ్య, డాక్టర్ ప్రవీణ్ కుమార్, స్నేహితులు, బంధువులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఇంకా ఎన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.






# మునగాల కొండలరావు కళాశాలలో భాషా అభివృద్ధిపై విశ్లేషణాత్మక ఉపన్యాసం....



**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ దేవరకొండ లో తెలుగు విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా అతిథి ఉపన్యాసకులుగా వచ్చిన డాక్టర్ ఆంజనేయులు తోటపల్లి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ లిటరేచర్ సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఒడిస్సా భాష అభివృద్ధిలో ఆర్థిక పార్శ్వం అనే అంశం పైన విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు చాలా విలువైన సమాచారాన్ని పొందుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు జి.కోటయ్య, ఎ.శ్రీను, వి.యాదయ్య తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వయంభు శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా కరపత్రిక ఆవిష్కరణ



**అక్షర విజేత మునగాల:–** మునగాల మండలం నర సింహా పురం గ్రామంలో స్వయంభు శ్రీ కోదండ రామ స్వామి కళ్యాణ మహోత్సవం కార్తీక పౌర్ణమి సందర్భముగా కర పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. అర్చకులు రామయ్య గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో, గ్రామ పెద్దలు. కమిటీ వారు పుల్లూరి వెంకటనారాయణ గుండు లక్ష్మి నారాయణ బొమ్మ పెద్ద వెంకన్న, కుక్కదపు శ్రీను కొమ్ము వెంకన్న ,కారంగుల శ్రీను.అల్లి చిన రామయ్య ,వీరబోయిన వెంకన్న , రంగా ,చిన్న చెరుపల్లి సత్యం ,భారీ రామయ్య ,షేక్ అజ్జి సోడా రామయ్య భారీ లక్ష్మయ్య పిచ్చయ్య ,బాలిన అంజయ్య ,లింగయ్య భారీ బొబ్బ య్య. గిరి దేవాలయ కమిటీ వారు చైర్మన్ గుండు మధుసూదన్ రావు ,ధర్మకర్తలు, కుక్కడ పు రామకోటయ్య ,బాణాల శ్రీను చారి బొమ్మ నాగేశ్వరరావు ,సంద్ర రోజా లింగయ్య ఇతర భక్తులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందం



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎండి అఫ్రోజ్ అహ్మద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సన్మానించిన జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల గణపురం ఉపాధ్యాయ బృందం.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండలాధ్యక్షులు గోస్కుల వీరన్న, ప్రధాన కార్యదర్శి పరికి రమేష్, కోశాధికారి పోతుగంటి శ్రీనివాస్,మహిళా ఉపాధ్యక్షురాలు కోసరి సరిత, ఆకుతోట దేవేందర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన వాణి నికేతన్ విద్యార్థులను అభినందించిన ఎస్సై సిరిసిల్ల అశోక్



**అక్షర విజేత ఇల్లంతకుంట :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్ విద్యార్థులను ఎస్సై సిరిసిల్ల అశోక్ అభినందించారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండటం అనే అంశంపై వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేశారు. వాణి నికేతన్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న బత్తిని సహస్ర, సావనపల్లి ప్రహల్యలు ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధిల తో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. విద్యార్థికి 2 లక్షల ఆర్థిక చేయూత



**అక్షర విజేత ఖమ్మం:–** ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయిన తమ కళాశాల విద్యార్థి అప్పికట్ల సాయికిరణ్ కు ఆర్థికంగా చేయూతను అందించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలి పారు. గత ఫిబ్రవరి నెలలో జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన అప్పికట్ల బాలకృష్ణ వ్యవసాయ పనులలో ప్రమాదవశాత్తు మృతి చెందటంతో విద్యార్థి చదువులకు ఇబ్బంది కలుగకుండా ఉండేలా నేషనల్ ఇన్సురెన్స్ ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును శుక్రవారం కళాశాలలో విద్యార్థికి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి ని ధైర్యపరుస్తు, కళాశాల యాజమాన్యం ఎల్లపుడూ తోడుగా ఉంటుందని భరోసానిచ్చారు. ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల లేదా ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని, అర్ధంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పథకాన్ని అవలంభిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. కళాశాలలోని ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ , పి.జి. విద్యార్థులందరికి ప్రతి సంవత్సరం ప్రమాదభీమా పథకాన్ని కళాశాల యాజమాన్యం పునరుద్దిస్తున్నా రని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ లు అందజేత

**విద్యార్థిని విద్యార్థులకు అండ**
**యువ నాయకులు రామ్మోహన్ రెడ్డి**



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం గంగాపూర్ గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో సరిపోయే విద్యార్థులు లేనందున గత ఎనిమిది సంవత్సరాలుగా పాఠశాల మూత వేయడం జరిగింది. ఈ సంవత్సరం గ్రామస్తులంతా కలిసి తమ పిల్లలను గ్రామంలోని పాఠశాలలో చదివించుకుంటామంటూ కలిసికట్టుగా అధికారులను సంప్రదించి పాఠశాలను పునః ప్రారంభించారు. కాగా పాఠశాలలోని 20 మంది విద్యార్థులకు ఎర్రవల్లి గ్రామ యువ నాయకులు రామ్మోహన్ రెడ్డి ప్రతి విద్యార్థికి రెండు జతల చొప్పున యూనిఫామ్ అందజేసి వారి ఉదరభావాన్ని చాటుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులంతా కలిసికట్టుగా ఉండి గ్రామంలోని పాఠశాలను పున ప్రారంభించడం సంతోషకరంగా ఉందని, పాఠశాలకు, విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వెల్లడించారు. పిలవకుండానే ముందుకు వచ్చి పాఠశాలలోని విద్యార్థులకు సహాయం చేసినందుకు ఉపాధ్యాయులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు రమ్య, వాలంటరీ స్వప్న, చిలక రామచంద్రం, దేవీ రామచంద్రం, చింతకాయల స్వామి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన-మాజీ ఎంపీ నామ



**అక్షర విజేత ఖమ్మం:–** హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ట్రావెల్స్ బస్సుకు కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దుర్ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరటం తో పాటు, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాద ఘటనలోని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని నామ కోరారు.

# సమస్యల పరిష్కార దిశగా

**వంశీ ప్రియా రెడ్డి**





**అక్షర విజేత పటాన్చెరువు :** మారుతీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న వంశీ ప్రియా రెడ్డి కాలనీ వాసులతో కలిసి స్థానిక సమస్యల పరిష్కార దిశగా పయనిస్తున్నారు. కాలనీవాసులతో కలిసి గత బుధవారం మున్సిపల్ కమిషనర్ ను కలిసిన వంశీ ప్రియా రెడ్డి కాలనీ సమస్యలను మున్సిపల్ కమిషనర్ కు వివరించారు, కాలనీలో సమస్యలు అభివృద్ధి విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించారు. కాలనీ అభివృద్ధి విషయంలో స్థానికుల సహకారంతో మున్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# గన్ కల్చర్ ని ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**అదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్.**
**హిందువులపై దాడులను అరికట్టాలి.**





**అక్షర విజేత అదిలాబాద్ జిల్లా బ్యూరో :** రెండు రోజుల ముందు హైదరాబాద్ లో, గోరక్షకుడు సోను ప్రశాంత్ అనే కార్యకర్తపై, జరిగిన దాడికి నిరసనగా, ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో శాంతియుతంగా నిరసన తెలియజేస్తూ, అదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ, తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయి. ఎంఐఎం అజెండాతో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పాలన,రజాకార్ పాలనను గుర్తుచేస్తుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయి. దేశభక్తులపై దాడులు, తుపాకీ సంస్కృతి, రాజకీయ ప్రయోజనాల కోసం, మత సంతుష్టీకరణ నిర్ణయాలు కాంగ్రెస్ పాలనలో, సర్వ సాధారణం అయిపోయాయి. అని తెలియజేస్తూ గోమాత కోసం సేవ చేస్తున్న ప్రశాంత్ లాంటి గో రక్షకులందరికీ పూర్తి మద్దతుగా నిలుస్తామని, న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఇలాగే నడుస్తుందని. దాడికి జరిగిన వారిని కఠినంగా శిక్షించాలని, రాష్ట్ర పోలీస్ శాఖకు, మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పదాధికారులు, మరియు వివిధ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ లో జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి...

### మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్



**అక్షర విజేత మునగాల:-** రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి సారధ్యంలో హుజూర్నగర్ పట్టణం నందు నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సహకారంతో హైదరాబాద్ వెళ్లకుండానే 150 ప్రైవేట్ సంస్థల నుండి సుమారు 2 వేల నుండి 5వేల ఉద్యోగ అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో యువతి, యువకులు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని అన్నారు. ఉత్తమ్ దంపతుల ముందు చూపుతో రెండు నియోజకవర్గాల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాన్ని కల్పించేందుకు జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 25న నిరుద్యోగులు కావాల్సిన పత్రాలతో హుజూర్నగర్ పట్టణం సకాలంలో చేరుకొని మెగా జాబ్ మేళా లో పాల్గొనాలని కోరారు.

## ఉద్యానరంగంలో నూతన ఆవిష్కరణలపై దృష్టి

### ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** ఉద్యాన పంటలు ఉత్పత్తులు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి అందేలా ఇంటింటికి ఉద్యానం అనే కార్యక్రమాన్ని త్వరలోనే చేపట్టనున్నట్లు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. సంవత్సర పరిపాలన కాలం సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ మాట్లాడుతూ ఉద్యాన రంగంలో మేలైన అభివృద్ధికి కృత్రిమ మేధను అన్వయించేందుకు కావలసిన ప్రత్యేక కార్యకరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఆధునిక హంగులతో పరిశోధన ఇంకుబేషన్ కేంద్రాలు, విద్యార్థుల కోసం అంకుర పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పోటీ పరీక్షలలో నైపుణ్యం పెంచేందుకు జే ఆర్ ఎఫ్ కం కాంపిటీటివ్ సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అనేక లాభాలు ఉన్న జీనోమ్ ఎడిటింగ్ టిష్యూ కల్చర్ పై పరిశోధనలకు ప్రత్యేకంగా సెంటర్ అఫ్ ఎక్సెల్లెన్సు కేంద్రాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు పరిశోధనలో ఆవిష్కరణలకు ఆసక్తి చూపాలి ఫలితాలు ఎప్పటికప్పుడు రైతులకు అందేలా పేరెన్నిక కలిగిన జనరల్లలో పరిశోధన పత్రాలు ప్రచురించాలి. అలాగే విద్యార్థులే వర్సిటీ భవిష్యత్తుకు మూల స్తంభాలుగా ఎదగాలని వైస్ ఛాన్సర్ పిలుపునిచ్చారు. విద్యార్థి స్థాయిలోనే మరింత లోతైన పరిశోధనలు చేపట్టేందుకు గాను దేశంలో పేరుపొందిన పరిశోధక సంస్థలతో కలిసి పనిచేసేందుకు విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తున్నట్లు డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. గత సంవత్సరంలో వైస్ ఛాన్సర్ నేతృత్వంలో జరిగిన పరిశోధన, బోధన, విస్తరణ రంగంలో సాధించిన విజయాలను వర్సిటీ డీన్ డాక్టర్ జె. చీనా నివేదించారు. ఈ సందర్భంగా సంవత్సరంలో వర్సిటీ సాధించిన విజయాలపై రూపొందించిన క్రానికల్ ఆఫ్ ప్రోగ్రెస్, ఆల్బమ్ లను వైస్ ఛాన్సర్ విడుదల చేశారు. కార్యక్రమంలో వర్సిటీ డీన్ డాక్టర్ జె. చీనా, రిజిస్ట్రార్ డాక్టర్ ఏ. భగవాన్, డాక్టర్ ఎం రాజశేఖర్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ ఎన్. శ్రీనివాసన్, కన్సల్టెంట్ డాక్టర్ కే. వీరాంజనేయులు, డాక్టర్ వినోదిని, అసోసియేట్ డీన్లు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ సైదయ్య, డాక్టర్ అనిత కుమారి, పోతురాజు యాదయ్య, చెంచు రామయ్య, వీరన్న, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏనుగు బుచ్చిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఏనుగు బుచ్చిరెడ్డి తండ్రి ఏనుగు జంగారెడ్డి గురువారం ఉదయం మరణించినందున శుక్రవారం తుర్కగూడ అతని స్వగృహంలో కుటుంబసభ్యులను జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి, మాజీ సర్పంచ్ కత్తుల పవిత్రకుమార్, శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్, వెంకట్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, కొండ్రు రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు





**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలోనిమామిళ్లగూడెం వాస్తవ్యులువనంరఘునాథ్-రుక్మిణి దంపతులకుమార్తెరుచిత-గురుతేజల వివాహం హైదరాబాద్ చంపాపేటమందా యాదగిరి గార్డెన్ నందు జరిగింది. ఈ వివాహ వేడుకకు హాజరయ్యి నూతన దంపతులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు,కె ఎల్ నరసింహారావు, కొత్త గోపి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బి నాగేశ్వరరావు, వేణు మరియు కృష్ణమూర్తి తదితరులు.

## కాగజ్ నగర్లో కుక్కల బెడద నుంచి రక్షించాలని వినతి



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మున్సిపాలిటీలోని పలు కాలనీల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని మాజీ కౌన్సిలర్లు కమిషనర్ కు తెలిపారు. కుక్కల బెడద నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ కమిషనర్కు వినతి పత్రం సమర్పించినట్లు చెప్పారు. వీధి కుక్కల కారణంగా చిన్నపిల్లలు, సీనియర్ సిటిజన్లు సహా పౌరులు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారని, పలువురికి గాయాలైన విషయాన్ని కమిషనర్కు వివరించినట్లు తెలిపారు.

## నూతన పద్మశాలి సంఘాన్ని సన్మానించిన రామకోటి సంస్థ

### అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగాలి

### భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

### అందరికీ అందుబాటులో ఉంటాను అధ్యక్షులు దేవదాసు

### మన్మల్ని గెలిపించిన వారికి ఋణపడి ఉంటాము: సంఘం సభ్యులు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘం సభ్యులను శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు పుట్టపర్తి సత్యసాయి బాబా మందిరం లో సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఘనంగా సన్మానించి సీతారాముల చిత్ర పటాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధించనిది ఏదీ లేదని ఈ సంఘం ఎన్నికలతో చాటి చెప్పారన్నారు. అన్ని రంగాల్లో యువత ముందుండాలన్నారు. కృషి, పట్టుదల ఉంటే విజయం మనదే అన్నారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు బోలిబత్తుల దేవదాసు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను గెలిపించినందుకు అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. మాకు ఇంతటి ఘన సన్మానం ఏర్పాటు చేసిన రామకోటి రామరాజు కు మేము ఎల్లప్పుడూ ఋణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కోట కిషోర్. ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లంరాజు, కోశాధికారి దేవసాని హనుమాన్ దాస్, సహాయ కార్యదర్శి పాశికంటి శీను, మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడెపు బాలచంద్రం, రాష్ట్ర సహాయ కార్యదర్శి స్వర్గం రాజేశం, యువజన రాష్ట్ర ఉపాధ్యక్షులు తలకోక్కుల రాజేశం, రాష్ట్ర యువజన సహాయ కార్యదర్శి కుడిక్యాల రమేష్, జిల్లా యువజన అధ్యక్షులు గాడిపల్లి అనూప్, జిల్లా ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం, గజ్వేల్ యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్, మార్కండేయ దేవాలయ అధ్యక్షుడు గడ్డమీది ఆంజనేయులు, గజ్వేల్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి హనుమాండ్ల నాగరాజు, యువజన ఉపాధ్యక్షులు సబ్బని చంద్రమౌళి, యువజన సహాయ కార్యదర్శి దేవసాని వాసుదేవ్, షేర్ల నర్సింలు, చిలుక చంద్రమౌళి, ఎడెల్లి మహేందర్, షేర్ల సుధాకర్, ఎడెల్లి విష్ణు, చిలుక పుండరీకం, దార సంతోష్, అక్కారం రవి, వల్లందాస్ సత్యనారాయణ, నల్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీని కలిసిన ఖమ్మం బీజేపీ నేతలు

### 4 అంశాలపై వినతిపత్రం సమర్పణ.

### ఫిర్యాదు అంశాలను పరిశీలిస్తానని డిజిపి హామీ.



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లాలో ప్రజల భద్రత, సామాజిక న్యాయం, జరుగుతున్న అక్రమాలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా నాయకత్వం రాష్ట్ర పోలీసు ప్రధానాధికారి (డీజీపీ)ని నేరుగా సంప్రదించింది. శుక్రవారం హైదరాబాద్‌లో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్చార్జ్ జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు లతో కూడిన జిల్లా బృందం డీజీపీని కలిసి, నాలుగు కీలక అంశాలను స్పష్టంగా ప్రస్తావిస్తూ వినతిపత్రాన్ని సమర్పించింది. వినతిపత్రంలో ప్రధానంగా నాలుగు అంశాలను నేతలు ప్రస్తావించారు. మొదటగా, అక్టోబర్ 18న సత్తుపల్లిలో జరిగిన బీసీ బంద్ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కమల్ పాషా తదితరులు బీజేపీ సత్తుపల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్ లతోపాటు కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారని నేతలు ఫిర్యాదు చేశారు. శాంతియుతంగా సాగుతున్న బంద్ కార్యక్రమానికి భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాక, కమల్ పాషా ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నాడని, ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని వారు ఆరోపించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రెండవ అంశంగా, పెనుబల్లి మండలం ఎరుగట్ల గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద లబ్ధిదారుల ఎంపికలో జరిగిన భారీ అవకతవకలపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు, బోర్లు ఉన్నవారికి ఇళ్లు కేటాయించడం, గుడిసెల్లో ఉన్న పేదలను నిర్లక్ష్యం చేయడం సామాజిక అన్యాయమని వారు డీజీపీ దృష్టికి తీసుకు వచ్చారు. మూడవదిగా, ఖమ్మం-ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో గోవుల అక్రమ రవాణా నిరంతరం కొనసాగుతోందని, దీనిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న గోరక్షకులు బెదిరింపులకు గురవుతున్నారని నేతలు తెలిపారు. గోవుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే గోరక్షకులకు పోలీసు రక్షణ కల్పించాలని వారు డీజీపీకి విజ్ఞప్తి చేశారు. చివరి అంశంగా, ఖమ్మం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా కొనసాగుతుందని, ఈ విషయంపై గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమ రవాణా అలాగే సాగుతుందని నేతలు వివరించారు. ప్రధానంగా ఖమ్మం పట్టణంలో కళాశాలలు, పాఠశాలలను అడ్డాగా చేసుకుని గంజాయి వ్యాపారం గుట్టు చప్పుడు కాకుండా తిరుగుతుందని బీజేపీ తరఫున ఫిర్యాదు చేశారు. డీజీపీ వినతిపత్రాన్ని స్వీకరించి, ప్రస్తావించిన అంశాలను పరిశీలిస్తానని హామీ ఇచ్చినారు. జిల్లాలో చట్టవ్యవస్థను కాపాడి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. డీజీపీని కలిసిన వారిలో నాయకులు దేవకి వాసుదేవరావు, ఈ వి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, నాయుడు రాఘవరావు లు కూడా ఉన్నారు.

## భారత్ కు భద్రతా మండలిలో చోటు అందని ద్రాక్షేనా?



(అక్టోబర్ 24 ఐరాస ఆవిర్భావ దినం సందర్భంగా రాసిన కవిత) ప్రపంచ వికాసానికి శాంతి సుస్థిరత ప్రగతియే లక్ష్యంగా ఏర్పడిన ఐరాస 8దశాబ్దాల పూర్తిచేసుకుంది. అంతర్జాతీయ శాంతి సుస్థిరత పరిరక్షణ ఆర్థిక ప్రగతి సామాజిక అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుంది ప్రపంచ దేశాల మధ్య విభేదాలనుపరిష్కరించే తటస్థ వేదికగా నిలచి మానవాళికి కరోనా మహమ్మారిలాంటి ప్రకృతి విపత్తులు జరిగినపుడు ప్రజలను చైతన్య పరిచే ఐరాస ప్రపంచ శాంతి స్థాపన యజ్ఞంలో చేస్తున్న కృషి ప్రశంసనీయం 1990 నుండి ప్రపంచ వ్యాప్తంగా జరిగిన సంఘర్షణలను 40 శాతం మేరకే తగ్గించిందని (ఐఐపిఆర్) సర్వేలో తేలింది. రావణకాష్టంలా మండుతున్న సమస్య కొరియా వియత్నాం యుద్ధ పరిష్కారంలో విఫలం బాంగ్లాదేశ్ రూవండాలో జరిగిన నరమేధాన్ని ఐ రా స నివారించలేదు అంతరిక్షంలో ఆయుధ పోటీ నివారణ డిజిటల్ పాలన వ్యవస్థపై ఒప్పందం ప్రస్తుతం కొనసాగుతున్న ఉక్రెయిన్ రష్యా ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధాలకు మధ్యవర్తిత్వం చేయడంలో సఫలం కాక పోవడం వల్ల ఐరాస పేపర్ టైగర్ గా మారింది ప్రపంచ దేశాల మధ్య శాంతి భద్రతలకు భరోసా ఇవ్వడంలో ప్రేక్షక పాత్ర పోషిస్తుంది ఐరాస ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు అగ్ర రాజ్యాల ఆధిపత్యమే అప్రతిహతంగా కొనసాగుతుంది ఐరాస ఆవిర్భావ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ఐరాస కాలానుగుణంగావిస్తృతం కావాలని సంస్కరణలు రావాలని అనేక దేశాలకు సభ్యత్వం ఇవ్వాల్సిన అవసరం ఉందన్న వాఖ్య నేటికి ఆచరణకు నోచుకోలేదు సంస్కరణలకు దూరంగా ఉండి ఐరాస అలంకారప్రాయమైన ప్రేక్షక పాత్రగా గుర్తింపు పొందడం గమనార్హం ఐ రా సలో సభ్యదేశాల సంఖ్య 51 నుండి 193 దేశాలకు చేరింది భద్రతా మండలిలో 15 దేశాలకు మాత్రమే సభ్యత్వం ఉంది జనాభాలో 140 కోట్లు ఉండి ప్రపంచంలోనే 50 శాతం యువతను కలిగి ఉండి భారత్ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా వేగంగా అభివృద్ధి చెందుతూ 2027బి 28నాటికి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించి 2047లో వికసిత భారత్ లక్ష్యంగా అడుగులువేస్తున్న భారత్ కు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం అందని ద్రాక్షగానే మిగిలింది విస్తీర్ణంలో ఏడవ అతిపెద్ద దేశంగా అణ్వస్త్రాలు కలిగిన తొమ్మిది దేశాల్లో భారత్ ఒకటిగా ఉండి 1947 నుండి నేటి వరకు ఏదేశం పైన దురాక్రమణ జరుపని భారత్ అమెరికా రష్యా తర్వాత వైమానిక సామర్థ్యంలో మూడవ స్థానం కలిగిన భారత్ 1947 నుంచినేటి వరకు ఏ దేశం పైన దురాక్రమణ జరపకుండా ప్రపంచ మానవాళిలో శాంతి స్థాపనకు భారత్ చేస్తున్న సేవలు ప్రశంసనీయం ప్రపంచ దేశాలలో ఆరోగ్యం పర్యావరణం బాలల సంక్షేమం కోసం ఐరాసాకు నిధులను ఇస్తూ సహకరిస్తు ప్రపంచ శాంతికి ప్రగతికి కృషి చేస్తున్న భారత్ కు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వడం ద్వారానే ప్రపంచ శాంతి కి మార్గం సుగమనమవుతుంది ఐరాస అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది పేదరికం నిరుద్యోగం అనారోగ్య సమస్యలు మానవ హక్కుల ఉల్లంఘన హింస వ్యవస్థీకృత నేరాలు ఉగ్రవాదం ఆయుధ సంపత్తి విస్తరణ అమెరికా చైనా మధ్య ప్రచ్ఛన్న యుద్ధం అగ్రరాజ్యాల ఆధిపత్య ధోరణి అరికట్టాలి అన్ని దేశాలకు సమాన గౌరవాన్ని ఇవ్వాలి విశ్వ మానవాళికి సుఖ సంతోషాలు పంచగలగడమే విశ్వ శాంతికి సుస్థిరావృద్ధికి విశ్వ మానవ శ్రేయస్సుకు ఐరాస ద్విగుణీకృతమైననేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం కరీంనగర్9440245771

## కావేరి విశ్వవిద్యాలయం, కావేరి సీడ్ కంపెనీ ని సందర్శించిన



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ





**అక్షర విజేత గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ శుక్రవారం వర్గల్ మండలం గౌరారం గ్రామంలోని కావేరి యూనివర్సిటీ, కావేరి సీడ్స్ కంపెనీని సందర్శనకు రాగ జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ రెండు సంస్థలు తమ తమ రంగాలలో సాధించిన అసాధారణ పురోగతి, విజయాలు, పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను యూనివర్సిటీ చాన్సిలర్ జీ.వి.భాస్కర్ రావు, వైస్ ఛాన్సర్ డాక్టర్ వి.ప్రవీణ్ రావు, సమక్షంలో ఈ సందర్శన సందర్భంగా గవర్నర్ పరిశీలిస్తూ యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులను కలిసి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా గవర్నర్ విద్యార్థులు సమాజ మార్పుకు దిక్సూచిలా ఉండాలని, విజ్ఞానాన్ని వినియోగించి వ్యవసాయ ఉత్పత్తిని సాంకేతికతను పరిశోధనలను అభివృద్ధి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగంలో తీసుకుంటున్న కార్యక్రమాల గురించి గవర్నర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మొదట కావేరి యూనివర్సిటీని సందర్శించి యూనివర్సిటీ ప్రొఫైల్ ను పరిశీలించారు. తదుపరి ఎంటమాలజీ, పాథాలజీ, సాయిల్ సైన్స్, బ్రీడింగ్, ఫిజియోలజీ ల్యాబ్స్ ను మరియు విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్లో వివిధ రకాలైన డ్రోన్ టెక్నాలజీ, రోబో టెక్నాలజీ, 3డి ప్రింటింగ్ ఏ.ఆర్ వి.ఆర్ మోడల్స్, అగ్రికల్చరల్ ఇన్నోవేషన్స్ ఆయన పరిశీలించారు. తర్వాత గవర్నర్ వర్మి కంపోస్ట్ కార్యక్రమాలను పరిశీలించి నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ రీసెర్చ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ రీసెర్చ్ సెంటర్లో టిష్యూ కల్చర్, జినోమిక్స్, స్పీడ్ బ్రీడింగ్, ప్లాంట్ హెల్త్ ల్యాబ్స్, జీన్ బ్యాంక్ లను సందర్శించి ఇవి చాలా అదునాతనంగా ఉన్నాయని అభినందించారు. కావేరి యూనివర్సిటీ చాన్సలర్ మాట్లాడుతూ గవర్నర్ సందర్శన విశ్వవిద్యాలయానికి ఒక గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల మొత్తం అభివృద్ధి కోసం విశ్వవిద్యాలయం తీసుకుంటున్న ప్రతిపాదనలు, పథకాలను వివరించారు. వైస్ చాన్సలర్ మాట్లాడుతూ కావేరి యూనివర్సిటీ పరిశోధనలో కొత్త దారిని చూపించడానికి కట్టుబడి ఉందని, కావేరి సీడ్స్ కంపెనీతో సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు రాష్ట్ర వ్యవసాయ రంగానికి ఒక మనోబలం కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో వి.చంద్రకళ, వర్గల్ తాసిల్దార్ రఘువీరా రెడ్డి, ఏసిపి నరసింహులు, సిఐ మహేందర్ రెడ్డి, కావేరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు, స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ హర్ష పాలసాని అగ్రికల్చరల్ డీన్ ఏ.ప్రతాప్ కుమార్ రెడ్డి, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ కొండా శ్రీనివాస్, ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మణికంఠ స్టీల్ ట్రేడర్స్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు వద్ద మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్ గౌడ్ ఏర్పాటు చేసిన మణికంఠ స్టీల్ ట్రేడర్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, స్టీల్ ట్రేడర్స్ షాప్ ను ప్రారంభించి షాప్ యజమానికి అరుణ సురేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ను షాప్ యాజమాని సురేష్ గౌడ్ శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కో కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,ఆంధ్ర రాజేష్ తదితరులు పాల్గొన్నారు



# నగర రూపు రేఖల్లో స్పష్టమైన మార్పు కనిపించాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

### నగర పాలక సంస్థ పనితీరుపై సమీక్ష





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగర రూపురేఖల్లో స్పష్టమైన మార్పు కనిపించేలా నగర పాలక సంస్థ పనితీరు మెరుగుపడాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో నగర పాలక సంస్థ పనితీరుపై కలెక్టర్ శుక్రవారం సమీక్ష జరిపారు. పచ్చదనం పెంపొందించడం, పారిశుధ్య నిర్వహణ, బల్దియా ఆస్తుల పరిరక్షణ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి తదితర అంశాలపై కూలంకషంగా చర్చించి, ఆయా విభాగాల అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఒక్కో డివిజన్ వారీగా పై అంశాలలో సాధించిన ప్రగతి, నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో వార్డు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని అన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. అవకాశం ఉన్న చోట డ్రైనేజీలను శుభ్రపరచేందుకు జె.సీ.బీలను వినియోగించాలని సూచించారు. శానిటేషన్ పనులకు ఉపయుక్తంగా నిలిచే గ్రాస్ కట్టర్, డ్రిల్ మెషిన్స్ వంటి వాటిని కొనుగోలు చేసేందుకు కలెక్టర్ అనుమతి తెలిపారు. జెట్టింగ్ మెషిన్, ఇతర చెడిపోయిన యంత్రాలు, వాహనాలను వెంటనే మరమ్మతులు చేయించి వినియోగం లోకి తేవాలన్నారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా శానిటేషన్ పనులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా పచ్చదనాన్ని పెంపొందించాలని ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కల నిర్వహణ, సంరక్షణ పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలన్నారు. ఖాళీ స్థలాలు, పట్టణ ప్రకృతి వనాలు, పార్కులలో అవసరమైన చోట విరివిగా మొక్కలు నాటించాలని అన్నారు. మున్సిపల్ ఖాళీ స్థలాలు, ఆస్తులను పరిరక్షించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడైనా కార్పొరేషన్ స్థలాలు కబ్జాకు గురైతే వాటిని స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ఆస్తి పన్ను వసూళ్లు శత శాతం జరగాలని, వాణిజ్య వర్గాల నుండి రావాల్సిన బకాయిలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చొరవ చూపాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో 400 చదరపు అడుగుల కంటే తక్కువ స్థలం ఉన్న వారు కూడా జీ౦1 పద్ధతిలో ఇందిరమ్మ పథకం కింద ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. ఈ విషయాన్ని లబ్ధిదారులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని, మంజూరీలు పొందిన లబ్ధిదారులు అందరూ వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టి సకాలంలో పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవిబాబు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికిభూమి కేటాయింపు పట్ల వడ్డెబోయిన హర్షం



**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విన్నపంతో సీఎం రేవంత్ రెడ్డి ఆమోదంతో భూమి కేటాయింపు బురాన్ పురం లోని ఎన్.ఎస్.పి సర్వేనెంబర్ 93లో ఎకరం స్థలం కేటాయించడం పట్ల ఓ బి సి సి ఉపాధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కొత్త కార్యాలయం నిర్మాణం కోసం ప్రభుత్వం ఒక ఎకరం స్థలం కేటాయించిందని ఈ ప్రతిపాదనకు గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపారని దీనితో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులలో కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపిందని ఈ నేపథ్యంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన కొత్త కార్యాలయం నిర్మాణం అవసరమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్ 2024 ఫిబ్రవరి 21న రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం అందజేశారు. గతంలో 2007లో కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్న సమయంలో జిల్లాలో అతిపెద్ద పార్టీగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కూడా వనమా వెంకటేశ్వరరావు జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు జిల్లా స్థాయి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయం కావాలని అప్పుడున్నటువంటి ఎంపీ, ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలకు ఆనాటి కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు సూచించారు. మంత్రివర్యులు తుమ్మల చొరవతో ముఖ్యమంత్రికి లేఖ అందించగా ఈ వినతిని సానుకూలంగా పరిగణించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పార్టీకి శాశ్వత కార్యాలయం ఉండటం అవసరమని పార్టీ కార్యకలాపాల విస్తరణకు ఇది దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్లో ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి కి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఇది చారిత్రాత్మక నిర్ణయమని ఆయన అన్నారు.

# అల్మాస్గూడ న్యూ మదురపురి కాలనీ పార్కు స్థలం పై కన్నేసిన భూ బకాసురులు

### పార్కు స్థలాన్ని కాపాడాలని కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందించిన కాలనీవాసులు



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం అల్మాస్ గూడ గ్రామ పరిధి 4 వ డివిజన్ న్యూ మధురాపురి కాలనీలో,ప్రజా అవసరాల కోసం వదిలేసిన పబ్లిక్ స్థలాన్ని కొంత మంది అక్రమార్కులు కబ్జా చేయాలని ప్రయత్నిస్తూన్న విషయాన్నీ కే ఎల్ ఆర్,దృష్టికి తీసుకెళ్లటంజరిగింది . గతంలో మధురాపురి కాలనీ అమరావతి కాలనీకి సంబంధించి దాదాపు 8 నుండి పది ఎకరాల ల్యాండ్ ప్లాట్లుగా లే అవుట్ చేసి ప్లాట్లు సేల్ చేయటం జరిగింది .అయితే ఈ లే అవుట్ కి సంబంధించి న ల్యాండ్ లో ఒక నీటి బావి స్థలం ఉండేది అట్టి స్థలాన్ని దాదాపు 800 చదరపు అడుగుల స్థలాన్ని ఓపెన్ ప్లేస్ గా చూపెట్టి ఈ స్థలం ఈ లే అవుట్ కి సంబందించిన ప్లాట్ల యజమానులు పార్క్ స్థలంగా ఉపయోగించు కోవచ్చని గతంలో బిల్డర్లు చెప్పారని ఇప్పుడేమో ఎవరో కొంతమంది భూకబ్జాదారులు వచ్చి మా కాలనీకి చెందాల్సిన పార్క్ స్థలాన్ని ఆక్రమించటానికి ప్రయత్నిస్తు ఇంతవరకు ఆ స్థలం రిజిస్ట్రేషన్ కాలేదు కానీ ఏదో ఫేక్ డాక్యుమెంట్ సృష్టించి ఇంటి నంబర్ కోసం మున్సిపాల్టీ లో ప్రయత్నిస్తు ఉన్నారని కాబట్టి ఇట్టి పార్క్ స్థలం మా కాలనీకి అప్పగించే విదంగా మీరు చొరవ చూపాలని మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి,ని కలిసి వినతి పత్రం ఇచ్చి విన్నవించగా తప్పకుండా పార్క్ స్థలాలని కాపాడతామని అదే విదంగా పార్క్ స్థలాన్ని అభివృద్ధి చేయించే బాధ్యత ప్రభుత్వానిదే అని ఈ విషయం కమీషనర్ తో మాట్లాడి కాలనీకి సంబందించిన స్థలాలను తక్షణం మున్సిపాలిటీ స్వాధీనం చేసుకొని పార్క్ స్థలాలు అభివృద్ధి అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని చెబుతానని కాలనీ వాసులకు హామీ ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లా రెడ్డి , బోయపల్లి గోవర్ధన్ రెడ్డి పాటు న్యూ మధురా పురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.నవీన్ రెడ్డి, సంతోష్ చారి ,వంశీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా పోలీస్ ఓపెన్ హౌస్

### పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,






**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి - డీఎస్పీ నరసింహ చారి. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు విద్యార్థులకు పోలీసు విధులు, విధానాలు వివరించారు. ఆయుధ ప్రదర్శన చేసి సమాజంలో శాంతి భద్రత రక్షణలో ఆయుధాల వినియోగం గురించి వివరించారు. కేసుల దర్యాప్తులో క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్ విభాగం, డాగ్ స్క్వాడ్ విధులు, బాంబ్ స్క్వాడ్ విధులు వివరించారు. మహిళల రక్షణలో షీ టీమ్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఏఆర్ డిఎస్పి నరసింహ చారి మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ప్రదర్శన చేయడం జరిగినది అన్నారు, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంది ఉన్నత చదువులు చదవాలని మంచి స్థాయిలో ఉండాలని కోరారు, సమాజంలో ప్రస్తుతం గంజాయి పెద్ద సమస్యగా మారిందని గంజాయి నిర్మూలనలో విద్యార్థులు యువత అవగాహన కలిగి ఉండాలని ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని. ఈ కార్యక్రమంలో ఆర్ డీస్పీ నరసింహ చారి, సూర్యాపేట పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా పోలీస్ ఓపెన్ హౌస్ డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి డీఎస్పీ నరసింహ చారి. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు విద్యార్థులకు పోలీసు విధులు, విధానాలు వివరించారు. ఆయుధ ప్రదర్శన చేసి సమాజంలో శాంతి భద్రత రక్షణలో ఆయుధాల వినియోగం గురించి వివరించారు. కేసుల దర్యాప్తులో క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్ విభాగం, డాగ్ స్క్వాడ్ విధులు, బాంబ్ స్క్వాడ్ విధులు వివరించారు. మహిళల రక్షణలో షీ టీమ్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఏఆర్ డిఎస్పి నరసింహ చారి మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ప్రదర్శన చేయడం జరిగినది అన్నారు, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంది ఉన్నత చదువులు చదవాలని మంచి స్థాయిలో ఉండాలని కోరారు, సమాజంలో ప్రస్తుతం గంజాయి పెద్ద సమస్యగా మారిందని గంజాయి నిర్మూలనలో విద్యార్థులు యువత అవగాహన కలిగి ఉండాలని ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని. ఈ కార్యక్రమంలో ఆర్ డీస్పీ నరసింహ చారి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్టేషన్ ఎస్సై లు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానం తో సమానం





### అత్యవసర సమయంలో క్షతగాత్రులకు ఇది చాలా ఉపయోగం.

### పోలీసు అమరవీరుల త్యాగాలకు గుర్తుగా రక్తదానం కార్యక్రమం ఏర్పాటు.

### నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగాల జ్ఞాపకార్థం ఈరోజు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పోలీసు అధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగినది. జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ రక్తదాన శిబిరం నందు జిల్లా ఎస్పీ పాల్గొని మొదటగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్పి వెంట అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, డీఎస్పీ నరసింహ చారి, ఆర్ఎస్ఐ లు అశోక్, రాజశేఖర్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పౌరులు పాల్గొని వారి రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాల స్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశామన్నారు, జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఖమ్మంకు చెందిన సికి సెల్ సొసైటీ వారు తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం రక్తాన్ని సేకరించారు. పోలీసుల త్యాగాలు బలిదానాలను ప్రజలు గుర్తించాలని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. రక్తదానం ప్రాణదానమని ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు అత్యవసర సమయంలో ఎందరో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి పరిస్థితి రాకుండా అవసరమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పెద్ద ఎత్తున యువత తరలివచ్చి రక్తదానం చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. తలసేమియా పిల్లలకు ఉపయోగపడే విధంగా స్వచ్ఛంద సంస్థ వారు కూడా దాతల నుండి రక్తాన్ని సేకరించారు. ఈ శిబిరం నందు పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ వారు కలిసి 100 మందికి పైగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఆర్ డీస్పీ నరసింహా చారి, సూర్యాపేట డీస్పీ ప్రసన్న కుమార్, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్, ఆర్ఎస్ఐ లు అశోక్, సురేష్, రాజశేఖర్, సాయిరాం, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

# 19వ డివిజన్ లో రోడ్డు సైడ్ డ్రైనేజీలను శుభ్రం చేయించిన కార్పొరేటర్



**అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ చామకూరి వెంకట నారాయణ దగ్గర ఉండి డివిజన్ లోని ఖాళీ స్థలములో భారీగా పెరిగిన చెట్లను జెసిబి సహాయంతో తొలగించడం జరిగినది. మరియు కార్పొరేటర్ దగ్గరుండి డివిజన్ లోని మమత మెయిన్ రోడ్ సైడ్ డ్రైనేజీని శుభ్రం చేయించి డివిజన్ లోని ప్రజలకు ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శంకర్, జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటా

### గగన్ పహాడ్ లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** మైలార్ దేవ్ పల్లి డివిజన్ గగన్ పహాడ్ బస్తీలో శుక్రవారం సిసి రోడ్ల పనులు ప్రారంభిచడం జరిగిందని డివిజన్ అధ్యక్షులు ఎన్.ధనుంజయ్ మాట్లాడుతూ.బస్తీ వాసులందరు కలసి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలసి బస్తీలో నెలకొన్న సమస్యలను వివరించడంతో స్పందించిన ఎమ్మెల్యే.తక్షణమే సిసి రోడ్డు పనులను మొదలు పెట్టి త్వరగా పూర్తి చేయాలనీ అధికారులను అదేశించడం జరిగిందన్నారు.దింతో పనులను ప్రారంభిచడం జరిగిందని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ధనుంజయ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారత్ యూత్ క్లబ్ నాయకులు శ్రీనివాస్, శివ,బి.లక్ష్మణ్, యాదయ్య, ఎల్లయ్య,జోగి శేఖర్,రత్నం,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డంపింగ్ యార్డ్

### పట్టించుకోని అధికారులు..

### డంపింగ్ యార్డ్ చిత్త లారీలను రాకుండా పోకుండా చర్య తీసుకోవాలి..

### జవహార్ నగర్ బిజెపి పశ్చిమ శాఖ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కమిషనర్ కి వినతి పత్రం..






**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ లోని లోని బాలాజీ నగర్ ప్రధాన రహదారి గుండా డంపింగ్ యార్డ్ చెత్త లారీలు రాకుండా, పోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిహెచ్ఎంసి కమిషనర్ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ స్పందిస్తూ ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ (శానిటేషన్ % డ% ట్రాన్స్పోర్ట్) సి.ఎన్. రఘు ప్రసాద్ కి సూచన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం నాయకులు సంతోష్ గుప్తా, జిల్లా బిజెపి కార్యదర్శి కుర్ర పుణ్యరాజు, జేఎంసీ బీజేవైఎం రామ్ నాయక్, ప్రధాన కార్యదర్శి వేపుల సన్నీ, ఎస్టి మోర్చా అధ్యక్షులు రాజు నాయక్ పాల్గొన్నారు.కలికోట కమలాకర్,బిజెపి - అధ్యక్షులు,జవహార్ నగర్ పశ్చిమ శాఖ.రంగుల శంకర్ నేత,రాష్ట్ర అధికార ప్రతినిధి,బిజెపి ఓబీసీ మోర్చా.

# విధుల్లో అమరులైన పోలీసులను స్మరించుకోవాలి

### రాయికల్ ఎస్సై సి.హెచ్. సుధీర్ రావు





**అక్షరవిజేత,రాయికల్ :** విధుల్లో ప్రాణాలను కోల్పోయిన పోలీసులను స్మరించుకోవడం మన అందరి బాధ్యతయని రాయికల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సి.హెచ్.సుధీర్ రావుఅన్నారు. జగిత్యాలజిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్లో శుక్రవారంరోజున పోలీసులుఅమరవీరులవారోత్సవాలలో భాగంగా"పోలీస్ ఓపెన్ హౌస్"కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఓపెన్ హౌస్ కార్యక్రమానికి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రాయికల్ విద్యార్థులు పాల్గొన్న సందర్భంగా రాయికల్ ఎస్సై సుధీర్ రావు పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్ విభాగం ప్రజలకుఅందుబాటులో ఉండి, తమవిధులను ఉపయోగించే ఆయుధాలు, చట్టాలు ఇతర కార్యకలాపాల గురించి వివరించే ప్రదర్శన కార్యక్రమమే 'పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం' అని తెలుపుతూ పోలీసులవిధులు, ఆయుధాలను ఉపయోగించే పద్ధతి, డయల్ 100, షీ టీం, సైబర్ నేరాలు, డాగ్ స్క్వాడ్,డ్రోన్స్, శాంతిభద్రతలను కాపాడేందుకు నేరాల నియంత్రణ కొరకు ఉపయోగించే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఫింగర్ ప్రింట్స డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాలు, ట్రాఫిక్ మరియు రోడ్డు నిబంధనలు, పోలీసు చట్టాలపై విద్యార్థులకు ఎస్ఐ సుధీర్ రావు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శిల్పా డెంటల్ కేర్ ను ప్రారంభించిన తుమ్మల యుగంధర్







**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు సాయి బాబా ఆర్చ్ సమీపంలో నూతనం గా నిర్మించిన శిల్పా డెంటల్ కేర్ ను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం డివిజన్ కార్పొరేటర్ మరియు ముఖ్య నాయకులు నగర మేయర్ పూనుకొల్లు నీరజ, బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ పాల్గొన్నారు.

# కాప్రా నూతన ఎమ్మార్వో బైరెడ్డి రాజేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ట్రస్ట్ సభ్యులు

### శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి చిత్రపటానికి బహుకరించి శాలువతో సన్మానించిన ట్రస్టు సభ్యులు..



**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ట్రస్ట్ బోర్డు సభ్యులు కాప్రా ఎమ్మార్వో బైరెడ్డి రాజేష్ ని మర్యాదపూర్వకంగా కాప్రా మండల కార్యాలయంలో కలిసి,శాలువతో సన్మానించి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి చిత్రపట్టని బహుకరించారు.. ఈ కార్యక్రమములో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ట్రస్ట్ ఛైర్మన్ పొట్టు బాబూరావు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ట్రస్ట్ సభ్యులు పడమటి మల్లారెడ్డి , నరేందర్ గౌడ్ , శ్రీధర్ రెడ్డి , వినోద్ , కాంగ్రెస్ నాయకులు సంతోష్ చారీ పాల్గొన్నారు.ఈ సందర్భ%శీ%గా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ట్రస్ట్ చైర్మన్ పొట్టు బాబురావు ,ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేసిన స్వల్ప కాలంలోనే ఆలయంలో జరిగిన అభివృద్ధి పనులగురించి ఎంఆర్ఓ బైరెడ్డి రాజేష్ కి వివరించారు.

# మకూన్స్ ప్రీ స్కూల్ ఘనంగా ప్రారంభం

### ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి..





**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్‌లోని పద్మావతి కాలనీలో మకూన్స్ ప్రీస్కూల్ ని కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. మకూన్స్ ప్రీ స్కూల్ ప్రారంభోత్సవానికి ఉప్పల్ కార్పొరేట్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ రవిశంకర్ భాగ్యలక్ష్మి దంపతులు , సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,గూడూరి నరసింహ రెడ్డి, కృష్ణ, బుచ్చిరెడ్డి, విజయ్ రాములు, విక్రమ్, శుభ రెడ్డి, నరసింహా చారి, బజార్ నవీన్ గౌడ్, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గంగమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ



**అక్షరవిజేత,గాంధారి :** గాంధారి మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గుడి నిర్మాణ స్థలంలో గంగపుత్ర సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ముగ్గురు పోశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు తానాజీ రావు, గాంధారి మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, గాంధారి మాజీ ఎంపీటీసీ సభ్యుడు తూర్పు రాజులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రెడ్డి రాజులు గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మకుల విధుల బహిష్కరణ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మున్సిపల్ కార్మికులు శు క్రవారం ఉదయం నుండి విధులు బహిష్కరించారు. ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్యం కోసం వెళితే, డబ్బులు చెల్లించలేదని వైద్యం చేయలేమని చెప్పారని కార్మికులు ఆరోపించారు. ఇద్దరు కార్మికుల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, వారి కాళ్లు తొలగిస్తే తప్ప బతికే పరిస్థితి లేదని తెలిపారు. ఈఎస్ఐ డబ్బులు చెల్లించి, ఈఎస్ఐ ద్వారా వైద్యం చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు.

# పెద్ద శంకరంపేట్ లో సైకిల్ ర్యాలీ

### ఫ్లాగ్ డే వారోత్సవాలు



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ లో సైకిల్ ర్యాలీ ఫ్లాగ్ డే వారోత్సవాలు సందర్భంగా సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సైకిల్ ర్యాలీ పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైయి గ్రామపంచాయతీ గ్రామ విధుల మీదుగా పెద్ద శంకరంపేట్ లో సైకిల్ ర్యాలీ కొనసాగింది ఈ కార్యక్రమంలో సిఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం శాంతి భద్రతలు ఆనాటి పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితమే సీఐ రేణుక రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు గ్రామ యువకులు గ్రామ ప్రజలు సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.

# కాళీమాత ఉత్సవాల్లో అలరించిన నృత్యాలు





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలం ఇస్గాం ఉమ్మడి నజ్రులనగర్ పంచాయతీలోని పలు గ్రామాల్లో బెంగాలీల ఆరాధ్య దైవమైన కాళీమాత ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నజ్రులనగర్ మార్కెట్ ఏరియాలోని కాళీమాత మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన నృత్యాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బెంగాలీలు మొక్కులు చెల్లించుకున్నారు.

# లక్ష్యసాధన దిశగా విద్యార్థులు రాణించాలి





### సేవా భావం, నైతికత వైద్య విద్యార్థులు అలవర్చుకోవాలి

### ఘనంగా ఎంబిబిఎస్ విద్యార్థులకు వైట్ కోట్ ఉత్సవం

### ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ జయలత

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** లక్ష్యసాధన దిశగా వైద్య విద్యార్థులు రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని, పవిత్రమైన వైద్య వృత్తికి నైతికత, సేవాభావం ఎంతో ముఖ్యమని సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జయలత విద్యార్థులకు ఉద్బోధించారు. శుక్రవారం సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జరిగిన ఎంబిబిఎస్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు జరిగిన వైట్ కోర్టు సెర్మని ఉత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఎలాంటి స్వార్థ పర, తరతమ భేదాలు లేకుండా వైద్యం చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఆసుపత్రికి వచ్చిన వ్యక్తులు ఏ ప్రాంతం వారు, ఏ హోదా కలవారు, ఏ సామాజిక వర్గానికి చెందినవారు అన్న విషయాలను పరిగణలోకి తీసుకోకుండా, బేధాభిప్రాయాలు చూపకుండా కేవలం అనారోగ్యానికి గురైన వ్యక్తిగానే భావించి చికిత్స అందించాలని ఆకాంక్షించారు. అనారోగ్యానికి గురైన వారు మన బంధువులు, మిత్రులు, ఆత్మీయులు అయితే చికిత్స ఎలా అందించాలని ఆత్రుత, తపన చెందుతామో అదే భావనతో ఇతరులు ఎవరు ఆసుపత్రికి వచ్చినా అంతే సత్వరంగా, నిస్వార్థంగా సేవలు అందించాలని ఆమె కోరారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే భాగ్యం కేవలం వైద్య వృత్తికే ఉంటుందని వెల్లడించారు. ప్రథమ సంవత్సరం వైద్య విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాన్ని ఎంచుకొని ఒక పేపర్ పై వ్రాసి తాము ఉండే చోట గోడలపై అంటించుకుని ఉదయాన్నే లేవగానే తమ లక్ష్యాన్ని మర్చిపోకుండా ఒకసారి చూసుకోవాలని, తద్వారా లక్ష్యం అనేది ఎప్పుడు మదిలో మెదిలేలా మర్చిపోకుండా ఉంటుందని ఆమె సూచించారు. వైట్ కోట్ వేసుకోవడం అంటేనే స్వచ్ఛతకు, సేవా తత్పరతకు నిదర్శనమని వివరించారు. అనంతరం ప్రథమ సంవత్సరం 150 మంది విద్యార్థులకు వైట్ కోట్ లను ఆయా వైద్య విభాగాల అధిపతులు, ప్రొఫెసర్ లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ లతో కలిసి అందించారు. అనంతరం వైద్య విద్యార్థులచే ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం అనాటమీ విభాగం అధిపతి ప్రొఫెసర్, డాక్టర్ మున్న నూరి కృష్ణయ్య ఆధ్వర్యంలో చనిపోయిన మృతదేహాలను ప్రదర్శించి వాటి గురించి డిసెక్షన్ ఏ విధంగా చేయాలో వివరించారు. ఈ సందర్భంగా వైద్య కళాశాలకు తమ కుటుంబ సభ్యుల మృతదేహాలను అందించిన డాక్టర్ కృష్ణ బంటు అనసూయ దంపతులు, తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా నాగజ్యోతి వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు వైద్య విభాగాల విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డాక్టర్లు చిన్నం గీత, శ్రీకాంత్, బొల్లంపల్లి బాబురావు, జటావత్ వెంకట దుర్గా శివప్రసాద్, నిషాణం గురు రాజ్, తరుణి, జల్లి పద్మజ, బుక్కె ఆనంద్ కుమార్, పారుపల్లి సతీష్, అరుణ కుమారి, శ్రీకాంత్ బట్, రాధిక, పద్మావతి, జమీమా, ఈశ్వరమ్మ, రఘురామిరెడ్డి, అర్చన, యశ్వంత్, కిరణ్మయి, వివాస్వన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సాతులూరు శ్రీనివాస్, సూపరింటెండెంట్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్ట్ కష్టాలు తీరేదెన్నడో

### ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారి

### రెండు సంవత్సరాలు కావస్తున్న పూర్తికాని కల్వర్టు

### గుత్తేదారు నిర్లక్ష్య వైఖరి

### కల్వర్టు నిర్మాణం పూర్తి చేయాలి సిపిఎం పార్టీ డిమాండ్



**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం రేమిడిచర్ల మధ్య ఏర్పాటు చేసిన కల్వర్టు నిర్మాణం పనులు చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్న పూర్తి చేయకపోవడంతో రవాణా సౌకర్యానికి అంతరాయం ఏర్పడి ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే లేదని ప్రజలు వాపోతున్నారు. రేమిడిచర్ల నుండి ఎర్రుపాలెం ప్రధాన రహదారిగా ఉండటంతో నిత్యం ప్రజలు కొన్ని వందల వాహనాలు ,ఆర్టిసి బస్సులు వాహన చోదకులు ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. కల్వర్టు నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటంతో ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు బురద మయంగా మారి వాహన చోదకులు పలు ప్రమాదాలకు గురవుతున్నారు.శుక్రవారం సిపిఎం నాయకులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి మాట్లాడుతూ ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు ఆటంకంగా మారిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలికంగా ఏర్పాటుచేసిన రోడ్డు మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి వర్షపు నీరు చేరి చెరువును తలపిస్తుందని దాని మూలాన ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందని వెంటనే సంబంధిత అధికారులు గ్రావెల్ తోలి గుంటలకు మరమత్మలు చేపట్టాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన ఈ కల్వర్టు నిర్మాణం పనులు రెండు సంవత్సరాలు కావస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా పనులు జాప్యం చేస్తున్న పట్టించుకోవటం లేదని వ్యాఖ్యానించారు. పనుల జాప్యం వలన ఎన్ని ప్రమాదాలు సంభవించిన అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించు కోకుండా చోద్యం చూస్తున్నారని, ఆర్ అండ్ బి అధికారులు కూడా గుత్తేదారుకు వత్తాసు పలుకుతున్నందున పనుల్లో జాప్యం జరుగుతుందని విమర్శించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ప్రజల బాధను గమనించి కల్వర్టు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని, అవసరమైతే కాంట్రాక్టర్ను మార్చే అయిన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గొల్లపూడి కోటేశ్వరావు, నాగులవంచ వెంకట రామయ్య, కొండేపాటి గురవయ్య, చలమాల సత్యనారాయణ, పుల్లారావు, కొండపాటి శివయ్య,కొమ్మూరి నరసింహారావు, నాగులవంచ సత్యనారాయణ, కొండపాటి సుబ్బారావు, పొట్టేటి వెంకట నారాయణ రెడ్డి,దివ్వెల వీరాంజనేయులు, తలపురెడ్డి సీతారెడ్డి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# గిరిజన సంక్షేమశాఖ కార్యాలయం సినియర్ అసిస్టెంట్ అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలి

### ఎస్ ఎఫ్ ఐ డిమాండ్

### దారి తప్పుతున్న సూర్య పేట జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం

### రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్.



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సూర్య పేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన లో బాగంగా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం లో సినియర్ అసిస్టెంట్ పోస్టు సూర్య పేట గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం కేటాయింపుల్లో వచ్చింది .కాని ఆ అధికారి అప్పటి నుంచి ఇక్కడికి రాకుండా నల్లగొండ జిల్లాలో లేని పోస్ట్ కు పని చేసి ప్రభుత్వ యంత్రాంగాన్ని జిల్లా అధికారులను తప్పు దోవ పట్టిస్తు తప్పుడు పద్దతిలో జీతాలు చేసుకున్నాడా ని. నల్లగొండ జిల్లా లో వివిధ వార్తా పత్రికలో కథనాలతో హుటావుటిన సినియర్ అసిస్టెంట్ ను నల్లగొండ జిల్లా నుంచి తిరిగి సూర్య పేట జిల్లా కు పంపించారు.కాని ఇక్కడి , సూర్యాపేట జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి టీటీడీఓ సినియర్ అసిస్టెంట్ ఉద్యోగి కనీసం సూర్య పేట జిల్లా లో 2,3రోజులు కూడా ఇక్కడ ఆఫీస్ లో పని చేయకుండా ఒక సినిమా మాదిరిగా ఒక్కరోజు ముఖ్యమంత్రి లాగా తిరిగి వేంటనే నల్లగొండ జిల్లా కు అక్రమ డిప్యూటేషన్ వేళ్ళడం వెనుక వున్న మతలబు ఏమిటో అని ప్రశ్నించారు.సూర్యాపేట జిల్లా లో గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.ఇటివల కాలం లో సూర్య పేట జిల్లా లో గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాల్లో కోంత మంది వార్డెన్ లు మరియు పై అధికారులు కలిసి అక్రమంగా పేద మధ్యతరగతి దళిత గిరిజనుల దగ్గర లక్షలాది రూపాయలు తీసుకొని ఉద్యోగాలు పెట్టడం జరిగింది తక్షణమే సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఇట్టి విషయంపై సమగ్ర విచారణ జరిపించి సూర్యాపేట జిల్లా సంక్షేమశాఖ అధికారి టీటీడీఓ పై చర్యలు తీసుకోవాలని ఈ వర్గర్ల నియామకం పై సమగ్ర విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సూర్య పేట జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది .లేని పక్షంలో ఎస్ ఎఫ్ ఐ ఆద్వర్యంలో సూర్య పేట జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**వినతి పత్రం అందజేసిన వారిలో**

రాష్ట్ర సహాయ కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆకారపు నరేష్ లు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోజోరుగా ప్రచారం....

### బిజెపికి బ్రహ్మరథం పడుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు...

### ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్





**అక్షర విజేత,ములుగు ప్రతినిధి :** శుక్రవారం రోజున జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో భాగంగా మాజీ రాజ్యసభా సభ్యులు , జాతీయ కార్యవర్గ సభ్యులు ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జి గరికపాటి మోహన్ రావు మరియు బిజెపి అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి గడప- గడప కు ప్రచారం చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పథకాలను ఎర్రగడ్డ ప్రజలకు వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది.ఈ ప్రచారం లో భాగంగా ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ ఎన్నికల ప్రచారం లో పాల్గొని మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కచ్చితంగా భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని అన్నారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ కు తట్టెడు మట్టి పోసి అభివృద్ధి చేసే పని కూడా లేకపోయిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు ఏమని చెప్పి ప్రచారం చేయాలో అయోమయం పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు ఎక్కడ చూసినా కాంగ్రెస్ అభ్యర్థి యొక్క అరాచకాలు మాత్రమే ప్రజలకు కనిపిస్తున్నాయని అన్నారు జూబ్లీహిల్స్ అంటే అద్దాల మేడలు కాదు అందుకు భిన్నంగా అంద వికారంగా ఉందని అన్నారు ఎక్కడ చూసినా డ్రైనేజీ వ్యవస్థ లోపాలతో సిమెంట్ రోడ్లో విచ్చిన్నంతో త్రాగునీటి సమస్యలతో మురికి గుంటలతో అంద వికారంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉందని అన్నారు . జూబ్లీహిల్స్ యొక్క అభివృద్ధికి తోడ్పడాలని నియోజకవర్గ ప్రజలలు ఓటు వేసి బిజెపి అభ్యర్థి అయిన లంకాల దీపక్ రెడ్డి గెలిపించాలని కోరారు. ఎర్రగడ్డ డివిజన్లో కనీస డ్రైనేజీ వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం కమిషనర్లతో నియోజకవర్గం పట్టించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు దయచేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలారా గతంలో టిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చారు ఒక్కసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వండి మా యొక్క అభివృద్ధి ఏంటిదో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వానికి మేముఅభివృద్ధి చేసి చూపెడతాం అని అన్నారు రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం లేకపోయినా కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ఏ రోజు కూడా లోటుగా లేదని అన్నారు గడచిన పది సంవత్సరాలలో 10 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన ఘనత కేంద్రంలో నరేంద్ర మోడీ అని అన్నారు ఒక్కసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అవకాశం ఇవ్వండి భారతీయ జనతా పార్టీ యొక్క అభివృద్ధి చేసి చూపిస్తామనఅన్నారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా నాయకులు బిజెపి రాష్ట్ర నాయకులు పాదదికారులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న (మక్కలు) కొనుగోలు పరిమితిని సడలించాలి



**అక్షరవిజేత,రాయికల్ :** మొక్కజొన్న కొనుగోలు ఎకరానికి 18 క్వింటాళ్ల పరిమితిని సడలించి 30 క్వింటాళ్ల వరకు మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం రోజున రాయికల్ మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎకరానికి 30 నుండి 35 క్వింటాళ్ల వరకు మొక్కజొన్న (మక్కలు) పండిస్తారు, కానీ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో ఎకరానికి 18 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించారని ఇలాంటి ఆంక్షలవలన రైతులు మక్కలను దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రైతులు పండించిన మక్కలను ఎకరానికి 30 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికీ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలుచేసే ప్రాంతాల్లో భూమిని చదును చేయకపోవడంతో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో టార్పాలిన్ కవర్ చినిగి ధాన్యం నేలపాలవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారని, మార్కెట్ కమిటీ చైర్మన్ కార్యదర్శి కనీసం మార్కెట్ యార్డ్ ప్రాంతం శుభ్రం చేసి చదును చేయకపోవడం రైతులపై నిర్లక్ష్యానికి నిదర్శనం అని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు సుతారి తిరుపతి, బోడగం రాజు,బోడగం రాము,నీలి రాములు,కిరణ్ రెడ్డి,నరేష్,నవీన్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో డ్రోన్ ద్వారా ఎరువుల వినియోగంపై అవగాహన



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండలం చిత్తాపూర్ గ్రామంలో మన జాతీయ మెట్ట పరిశోధనా సంస్థ క్రీడా (సి.ఆర్.ఐ.డి.ఏ) కెవికె ఆధ్వర్యంలో శుక్రవారం ఐ.ఎఫ్.ఎఫ్.సి.ఓ సంస్థ సహకారంతో వ్యవసాయంలో డ్రోన్ ద్వారా ఎరువుల వినియోగంపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కె వి కే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందుల పిచికారిలో డ్రోన్ల వినియోగము చాలా లాభదాయకమని అలాగే కచ్చితత్వంతో కూడుకొని పంటలకు ఎక్కువగా మేలు చేస్తుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి జి.వెంకటేష్ మాట్లాడుతూ రైతులు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకొని నైపుణ్యాలను పెంచుకొని పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవచ్చని అలాగే నాణ్యమైన పంటను పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతు బల్వంత్ రెడ్డి పొలంలో టమాట పంటపై డ్రోన్ సహాయంతో నానో ఎరువులను పిచికారి చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ సుధీర్, డాక్టర్ గోపాలకృష్ణారెడ్డి, డాక్టర్ విజయకుమార్, ఏఈఓ సాయి సిరి, రైతులు అన్నపూర్ణ, సుధాకర్, శ్రీను, అశోక్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

## దండా జ్యోతి రెడ్డి (అయ్యప్ప రెడ్డి )నాలుగో డివిజన్ కార్పొరేటర్









**అక్షర విజేత ఖమ్మం:-** నగరంలోని ఖానాపురం నాలుగో డివిజన్ పరిధిలో ని స్వయంభు అభయ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపాన ప్రస్తుత కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి ఇంటి వద్ద సాయిరాం హాస్పిటల్ వారి జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య శిబిరం ఘనంగా జరిగినది. నాలుగో డివిజన్ కార్పొరేటర్ జ్యోతి రెడ్డి స్వామి ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాల ప్రజలు శిబిరానికి హాజరై వివిధ అనారోగ్య సమస్యలను టెస్టు చేయించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ద్విగ్గిజయం చేశారు. ఈ కార్యక్రమంలో సాయిరాం హాస్పిటల్ కు సంబంధించిన వైద్య బృందం సిబ్బంది మరియు నాలుగవ డివిజన్ కార్పొరేటర్ కార్యకర్తలు మొదలైన వారు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతులు తక్షణమే ప్రారంభించాలి

## గుంతలమైన రోడ్లతోని అవస్థలు పడుతున్న వాహనదారులు పాదచారులు..



**అక్షర విజేత,కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం దమ్మైగూడ మున్సిపల్ పరిధిలోని రోడ్డు మరమ్మత్తు పనులకు వెంటనే ప్రక్రియ ప్రారంభించాలని నాగారం మున్సిపల్ కమీషనర్ మరియు డి ఈ తో కోరడం. ఈ ప్రత్యేక స్ట్రెచ్ నాగారం మెయిన్ రోడ్ నుండి దమ్మాయిగూడ రోడ్డుకు మలుపు తిరిగిన తర్వాత నాగారం-దమ్మాయిగూడ రోడ్‌లో ఉంది. ఈ రహదారిలో చాలా గుంతలు ఉన్నాయి. ఈ రహదారిపై ప్రయాణం చాలా కష్టంగా మరియు ప్రమాదకరంగా మారింది. కావున ప్రజల క్షేమం దృష్టిలో పెట్టుకొని ఈ రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.మామూలు టైంలో నే నడవలేని పరిస్థితి రోడ్డుపైన అలాంటిది వర్షం పడినప్పుడు పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు ఈ రోడ్డు గురించి టీం జేఏసీ ఆధ్వర్యంలో చాలాసార్లు కంప్లైంట్ చేయడం జరిగింది కానీ ఇంతవరకు దీన్ని ముట్టుకోవడం లేదు . ప్రజల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరగా పూర్తి చేయాలి.

# పంటచేలలో దొంగతనాలు..రైతన్నలకు కష్టాలు!



**అక్షరవిజేత మామడ :** కోతకు వచ్చిన పంటకు కోతుల బెడద తో, పంట చేతికి వచ్చీరాగానే వరసగా అకాలవర్షాలతో పంట నష్టపోయి గిట్టుబాటు ధరలు లేక పరేషాన్ లో ఉన్న రైతులకు దొంగల రూపం లో మరో సంఘటన ఆవేదన కలిగిస్తుంది.మండలం లోని పొన్కల్ గ్రామ శివారులో రైతు చేనులో నీ 5 హెచ్ పి మోటర్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు గురువారం పసుపు పంటకు నిరంధించారు శుక్రవారం ఉదయం వెళ్లి చూసేసరికి మోటర్ కనిపించలేదు సుమారు ముప్పది వేల వరకు ఉంటుందని రైతు పేర్కొన్నారు. అలాగే గ్రామంలోని మరో రైతు మోటర్ వైర్లను దొంగిలించారు .ఇటువంటి పరిస్థితుల మధ్య విద్యుత్ మోటార్లు,సామాగ్రి మళ్ళీ ఖరీదు చేసినా కాపాడుకోవటం అనేది సమస్య గా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కావేరి వోల్వో బస్సు ప్రమాదంలో సంధ్యారాణి-చందన సజీవదహనం

## కర్నూలు బస్ దుర్ఘటనలో తల్లీ-కూతురు దుర్మరణం

## పాపన్నపేట-శివ్వాయపల్లిలో తీవ్ర విషాదఛాయలు







**అక్షర విజేత, పాపన్నపేట :** కర్నూలు చిన్నటేకూర్ జాతీయ రహదారిపై జరిగిన బస్సు దుర్ఘటనలో మెదక్ జిల్లా శివ్వాయిపల్లికి చెందిన తల్లి- కూతురు దుర్మరణం చెందారు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో మెదక్ మండలం శివ్వాయిపల్లి చెందిన సంధ్యారాణి(43), కుమార్తె చందన(23) సజీవ దహనం అయ్యారు. మెదక్ మండలం శివ్వాయిపల్లి కి చెందిన ఆనంద్ గౌడ్ దుబాయ్ లో ఉద్యోగరీత్యా స్థిరపడ్డాడు. ఆనంద్ గౌడ్ కు పాపన్నపేట కు చెందిన మాజీ సర్పంచ్ తిమ్మయ్యగారి గురుమూర్తి గౌడ్ సోదరి సంధ్యారాణికి వివాహం జరిగింది. వీరికి కుమారుడు శ్రీవల్లభ్ గౌడ్, కుమార్తె చందన (23) ఉన్నారు. కుమారుడు అలహాబాద్ లో విద్యను అభ్యసిస్తున్నాడు. కుమార్తె చందన బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ అక్కడే ఉంటుంది. ఆనంద్ గౌడ్ సంధ్యారాణిలు దుబాయ్ లో ఉంటూ అప్పుడప్పుడు వచ్చి పోతుంటారు. పాపన్నపేటలో ఉన్న తల్లిదండ్రుల ఇంటికి సంధ్యారాణి భర్త పిల్లలతో కలిసి ఇటీవల వచ్చారు. రెండు రోజుల క్రితం ఆనంద్ గౌడ్, వల్లభ గౌడ్ వెళ్లిపోగా గురువారం సాయంత్రం సంధ్యారాని, చందనలు చింతల్ నుంచి ప్రైవేట్ బస్సులో బెంగళూరు కు బయలుదేరారు. కూతురు చందనను బెంగుళూరులో దింపివేసి అక్కడ నుంచి దుబాయ్ వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ శుక్రవారం తెల్లవారుజామున అగ్ని రూపంలో వచ్చిన మృత్యువు ఆ ఇద్దరు తల్లి కూతురిని సజీవదహనం చేసింది. బస్సు ప్రమాదంలో 20 మందికి పైగా మృత్యువాత పడగా అందులో మెదక్ మండలం శివ్వాయపల్లికి చెందిన తల్లి కూతురు ఉండడంతో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. సుధారాణి తల్లి గారి గ్రామమైన పాపన్నపేటలో కూడా విషాదం అలుముకుంది. పాపన్నపేట మాజీ సర్పంచ్ తిమ్మయ్యగారి గురుమూర్తి గౌడ్ స్వయాన సోదరి సుధారాణి- కోడలు చందన. బంధువుల రోదనలు మిన్నంటాయి. టీవీలలో మీడియా కథనాల్లో వస్తున్న బస్సు దుర్ఘటన దృశ్యాలు తలుచుకుంటే గుండె తరుక్కుపోతుంది. తెల్లవారుజామున బస్సులో అందరూ గాఢ నిద్రలో ఉండగా దుర్ఘటన జరిగింది. బెంగళూరుకు బయలుదేరిన ఒక ప్రైవేట్ కావేరి వోల్వో బస్సు కర్నూలు జిల్లాలోని జాతీయ రహదారిపై బస్సు వేగంగా వెళ్తూ అనుకోని విధంగా ద్విచక్ర వాహనం వచ్చి బస్సును ఢీ కొట్టింది. ఆ బైకు బస్సు కిందకు దూసుకెళ్లింది. ఏం జరిగిందో తెలుసుకునే లోపే బస్సు ముందు భాగం నుండి ఒకసారి ఇలా మంటలు లేచాయి. నిమిషాల వ్యవధిలోనే ఆ మంటలు దట్టమైన పొగ మొత్తం వ్యాపించి కమ్ముకున్నాయి. బస్సులో ఉన్న వారంతా ఘాడమైన నిద్రలో ఉన్నారు. కొందరికి మేలుకవచ్చి భయంతో ఆహాకారాలు చేశారు. కానీ వారికి బయటకు వెళ్లే దారి దొరకలేదు. ఆ మంటలు వారిని మొత్తం చుట్టూ ముట్టాయి. కొందరు ప్రాణ భయంతో అద్దాలు పగలగొట్టుకుని ఎలాగోలా బయటపడ్డారు. కొందరికి తీవ్ర గాయాలు కాగా మరికొందరు బస్సులోనే సజీవ దహనమయ్యారు. సుమారు 20 మందికి పైగా నిండు ప్రాణాలు ఆ మంటల్లో కాలి బూడిద అయ్యాయి. కన్నీరు మున్నీరవుతున్న బంధువులు తమ వారిని గుర్తుపట్టడానికి కూడా వీలులేని విధంగా కాలిపోయిన మృతదేహాలు ఆ కుటుంబాలకు తీరని విషాదాన్ని ముంచాయి. హైదరాబాదు నుండి సంతోషంగా ప్రయాణమైన వారు చిన్నటేకూరు జాతీయ రహదారి వద్ద మంటల పాలై కుటుంబ సభ్యులకు కడసారి చూపు కూడా దక్కకుండా ఉండడంతో బంధువులు, ఆత్మీయులు గుండెలు పగిలేలా ఆర్తనాదాలతో కన్నీరు మున్నీరవుతున్నారు.

# పేకాట స్థావరం పైన ఆదిబట్ల పోలీసులు రైడ్.

## నిందితుల నుండి 25,050/- నగదు, 5 మొబైల్ ఫోన్స్ స్వాధీనం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆదిబట్ల పరిదిలో శుక్రవారం సాయంత్రం 4:30 గంటల సమయంలో సాంబయ్య ఫార్మ్ హౌస్ కు ముందు ఉన్న వరండాలో ఉన్న ఖాళీ స్థలంలో కొంత మంది వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నారు అని సమాచారం రావడంతో ఆదిబట్ల పోలీసులు రైడ్ చేసి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులలో 5 మందిని వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయ%శీ%లో ఒక వ్యక్తి పోలీసుల నుండి పారిపోయినాడు. నిందితులు పల్లె సాంబయ్య తండ్రి కిష్ణయ్య, ఆదిబట్ల, కందికంటి మహి రాజ్ తండ్రి మల్లేశ్, నాదర్గుల్, గజ్జెల నర్సింహా తండ్రి రాజయ్య ఆదిబట్ల, పల్లె ప్రకాష్ తండ్రి లేట్ బాల్ రాజ్ ఆదిబట్ల, బుద్ధుల భాస్కర్ తండ్రి గాలయ్య ఆదిబట్ల, పట్టుబడి చేసే సమయంలో పారిపోయిన వ్యక్తి పేరు భూపతిగళ్ల రాజు తండ్రి వెంకటేష్ ఆదిబట్ల వీరి వద్ద నుంచి మొత్తం 25,050/- రూపాయలు, 5 మొబైల్ ఫోన్స్, ఆటకు ఉపయోగిస్తున్న 2 సెట్ ల పేక ముక్కలను ఆదిబట్ల పోలీసులు స్వాదినం చేసుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఆదిభట్ల ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# వ్యాస ఆవాస ఆశ్రమంలో ఆరవ్ సాయి జన్మదిన వేడుకలు





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలకేంద్రానికి చెందిన సూర్యదేవర స్రవంతి కార్తీక్ ల కుమారుడు ఆరవ్ సాయి పుట్టినరోజు సందర్భంగా హంటర్ రోడ్ లో గల వ్యాస ఆవాస ఆశ్రమం లో వీ కెన్ డు ఎన్జీవో ఆధ్వర్యంలో చిరంజీవి ఆరవ్ సాయి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఆశ్రమంలోని పిల్లలకు కావాల్సిన వస్తువులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గుడ్డేటి నరేష్, రాజేందర్, అద్దంకి ప్రసాద్,అశోక్ కుటుంబ సభ్యులు కార్తీక్ సూర్యదేవర,స్రవంతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

## మండల విద్యాధికారి శ్రీహరి



**అక్షరవిజేత,గాంధారి :** గాంధారి మండల కేంద్రంలోని భవిత ప్రత్యేక పాఠశాలలో ఈరోజు మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ క్యాంపును నిర్వహించారు. ఈ వ్యాయామ పరీక్షను డాక్టర్ స్వాతి నిర్వహించారు. మండల కేంద్రంలోని పరిసర గ్రామాల దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య, సాయన్న పాల్గొన్నారు

# దళిత సంఘాల ఆధ్వర్యంలో టీజేయూ జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తికి ఘన సన్మానం




**అక్షర విజేత గజ్వేల్ :** దళిత సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ టీజేయూ జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తికు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా చిప్పల యాదగిరి పొన్నల కుమారులు మాట్లాడుతూ , "ఐక్యంగా ఉంటే దళితులు అన్ని స్థాయిలకు ఎదుగుతారనీ. ఐక్యతే మన బలం, ఐక్యతే మనకు గౌరవం తెస్తుంది అని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలతో పాటు బహుజనుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కసం కృషి చేస్తాన్నారు. టీజేయూ ప్రతి విలేకరికి అండగా నిలుస్తుందని దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాము అన్నారు. నాయకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి .మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాసు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్. డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి వేగొండ. దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి. సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య. మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి. రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టరాజు. అభినవ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్. డిబిఎఫ్ ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల తంగడపల్లి గ్రామంలో డిజిటల్ క్లాస్ రూమ్స్ ప్రారంభించిన ఏ ఏ పి సి చైర్మన్ అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు లావణ్య భుజంగం రెడ్డి





**అక్షర విజేత, చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగేడి పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్‌ను ఏఏపిసి చైర్మన్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని తమ విద్యను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. డిజిటల్ క్లాస్ రూమ్ ద్వారా పాఠ్యాంశాలు విజువల్‌గా అర్థమయ్యే విధంగా బోధించబడతాయని,ఇది గ్రామీణ విద్యార్థులకు నూతన అవకాశాలను అందిస్తుందని తెలిపారు విద్యా ప్రమాణాలను పెంపొందించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చైర్మన్ ప్రశంసించారు. జరిగింది. ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్ గోపాల్, కే వెంకటయ్య, ఉపాధ్యాయులు అనసూయ, రామచంద్రయ్య, విమల, గ్రామ పెద్దలు జాకీర్, ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్, గొల్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, జంగయ్య, జగన్, పంచాయతీ కార్యదర్శి శేఖర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య మాట్లాడుతూ డిజిటల్ తరగతికి అవసరమైన వైఫై కనెక్షన్ సదుపాయాన్ని కల్పించిన మల్లేష్ కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. డిజిటల్ తరగతి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొనడం జరిగింది. ఈ సదుపాయాన్ని ఉపయోగించుకొని విద్యార్థినీ విద్యార్థులు వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కొనియాడడం జరిగింది.

# అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మి కార్టర్ కన్నుమూత





అమెరికా మాజీ అధ్యక్షుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత జిమ్మీ కార్టర్ కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో ఉన్న తన నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు జేమ్స్ ఇ. కార్టర్ తెలిపారు. రెండు నెలల క్రితమే (అక్టోబర్ 1న) 100వ పుట్టిన రోజు జరుపుకున్న కార్టర్.. అమెరికాకు 39వ అధ్యక్షుడిగా వ్యవహరించారు. దీంతో అమెరికా చరిత్రలో ఎక్కువ రోజులు జీవించిన తొలి ప్రెసిడెంట్‌గా రికార్డు సృష్టించారు. 2002లో నోబెల్ శాంతి పురస్కారం దక్కించుకున్నారు. ప్రస్తుతం ఆయన డెమొక్రటిక్ పార్టీ సభ్యుడిగా ఉన్నారు. 1924 అక్టోబర్ 1న రైతు కుటుంబంలో జన్మించిన జిమ్మీ కార్టర్.. అమెరికా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. 1977లో అసాధారణ రీతిలో ఆయన దేశాధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. 1981 వరకు ప్రెసిడెంట్‌గా కొనసాగారు. కాగా, 1946లో యూఎస్ నవల్ అకాడమీలో చేరిన జిమ్మీ కార్టర్, ఆ తర్వాత యూఎస్ నేవీ సబ్‌మెరైన్ సర్వీస్‌లో పని చేశారు. మిలిటరీ సేవలు ముగించుకున్న తర్వాత తన కుటుంబంతో కలిసి పల్లీల వ్యాపారాన్ని మొదలుపెట్టారు. అమెరికాలో పెరిగిపోతున్న జాత్యాహంకారాన్ని చూసి తట్టుకోలేక 1960ల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1971లో తొలిసారిగా జార్జియా రాష్ట్రానికి గవర్నర్‌గా ఎన్నికయ్యారు. సరిగ్గా ఆరేండ్ల తర్వాత రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు గెరాల్డ్ ఫోర్డ్‌ను ఓడించి జిమ్మీ కార్టర్ అమెరికా ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. 1976లో రిపబ్లిక్ పార్టీ ప్రెసిడెంట్ గెరాల్డ్ ఫోర్డ్‌పై గెలిచి, అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. తన పదవీకాలంలో మానవ హక్కుల పరిరక్షణతోపాటు పర్యావరణ సంక్షేమం కోసం కృషి చేశారు. 1978లో ఇజ్రాయిల్, ఈజిప్ట్ మధ్య శాంతి ఒప్పందం కుదరడంలో కార్టర్ కీలక పాత్ర పోషించారు. 2002లో నోబెల్ శాంతి బహుమతి అందుకున్నారు. కార్టర్ భార్య రోసలెన్ స్మిత్.. 2023లో 96 ఏండ్ల వయసులో మృతి చెందారు. వీరికి నలుగురు సంతానం. కాగా, 1978 లో అప్పటి జనతా పార్టీ ప్రభుత్వం ఆహ్వానం మేరకు ఆయన భారతదేశంలో మూడు రోజుల పాటు పర్యటించారు. ఆ సందర్భంగా గుర్‌గావ్ సమీపంలోని దౌల్తాపూర్‌ను సందర్శించడంతో ఆ ఊరు పేరు కాస్తా కార్టర్‌పూర్‌గా మారిపోయింది. కాగా, జిమ్మీ కార్టర్ మృతిపట్ల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ప్రథమ మహిళ జిల్ బైడెన్ సంతాపం తెలిపారు.

# అర్థ రహితం దోష భరితం



సోషల్ మీడియాలో పూటకో కొత్త రూపు సంతరించుకుంటున్నా, ఓటీటీ సంచనాలు సృష్టిస్తున్నా.. స్మార్ట్ దునియాలో ఇప్పటికైతే యూట్యూబ్‌దే హవా! గిగాబైట్ల కొద్దీ ఎంటర్‌టైన్మెంట్ పంచుతున్న యూట్యూబ్ అడ్డాగా బాగుపడ్డవాళ్లు ఎందరో! కానీ, ఇదే యూట్యూబ్ వేదికగా విశృంఖల, విపరీత పైత్యాన్ని ప్రదర్శిస్తున్నారు కొందరు. ఘనాపాఠిని ఇంటర్వ్యూ చేసినా, మేటి నటిని పలకరించినా, గాన కోకిలతో ముచ్చటించినా.. వాళ్లు చెప్పే సంగతుల్లోని అసలు విషయాన్ని పక్కదారి పట్టించే మాయదారి థంబ్‌నెయిల్స్ పెడుతూ పబ్బం గడుపుకొంటున్నారు. అదేమిటంటే.. నెగెటివ్ థంబ్ నెయిల్స్ పెడితే హిట్లు ఎక్కువగా వస్తాయని వ్యాఖ్యానిస్తున్నారు. దశాబ్దాలపాటు తెలుగువారిని అలరించిన ఓ ప్రముఖ గాయనిని మరో విశిష్ఠ యాంకర్ ఇంటర్వ్యూ చేసింది. అందులో చాలా విషయాలు చర్చకు వచ్చాయి. ఆ ఇంటర్వ్యూను ముక్కలు ముక్కలుగా యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశారు. ఇంతవరకు బాగానే ఉంది. ఒక్కోదానికీ ఒక్కో చెత్త థంబ్ నెయిల్ పెట్టారు. వీటిలో జాతిరత్నం 'అసహ్యమైన పాటలు పాడించేవాడు' అన్నది. తీరా వీడియోలోకి వెళ్తే అన్నీ మంచి విషయాలే! యాంకర్ అడిగే ప్రతి ప్రశ్నకూ.. ఆ గాయని హుందాగా, సహేతుకంగా సమాధానం చెప్పింది. 'పిల్లలకు పాడాను, అబ్బాయి గొంతులా పాడాను, కొన్నిసార్లు చాలా అసహ్యంగా పాడాల్సిన పాటలూ ఉంటాయి. ఇళయరాజాకు ఎన్ని రకరాల వెరైటీలు పాడాను నేను' అని చెప్పుకొచ్చింది. ఈ వీడియోకు 'అసహ్యమైన పాటలు పాడించేవాడు' అని థంబ్ నెయిల్ తగిలించి, ఇళయరాజా చిత్తరువును ఇన్‌సర్ట్ చేశారు. అక్కడ ఆమె అన్నదేంటి? వీళ్లు పెట్టిదేంటి? పాట ఉన్నంత కాలం చెరగని కీర్తి మూటగట్టుకున్న ఆ మహాగాయని ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుందన్న ఇంగితం కూడా లేకుండా నీచమైన థంబ్‌నెయిల్ పెట్టి పైశాచిక ఆనందం పొందడం ఎందుకో అర్థం కాదు! మరో థంబ్‌నెయిల్ 'ఇళయరాజాకి నేను పాడాను అంటే వచ్చి గొడవ చేసేవారు' అని ఉంది. ఆ యూట్యూబర్ భావన 'పాడను' అంటే.. కానీ, తప్పును కూడా పద్ధతిగా చేయలేని దుస్థితిలో ఉండటం గర్హనీయం. ప్రముఖ గాయని ఇంటర్వ్యూలోనే ఇన్ని అర్థరహితాలు, దోషభరితాలు ఉంటే%% ఓ మోస్తరు కళాకారుల విషయంలో ఇంకెంతటి వైపరీత్యాలు ప్రదర్శిస్తున్నారో ఊహించుకోవచ్చు.


# కరెంట్ మీటర్



మనుషులను శుభ్రం చేసే వాషింగ్ మెషీన్ ఇటీవల వార్తల్లో నిలిచింది. దీనిని రూపొందించిన సంస్థ ఏది? ప్రపంచంలోనే అరుదుగా కనిపించే ఓ పక్షి.. మహబూబాబాద్ జిల్లాలోని భీమునిపాదం జలపాతం దగ్గర ఓ వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ కెమెరాకు చిక్కింది. ఆ పక్షి పేరేంటి? శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో విహరించే 'షికారా' చెక్క పడవలను తమ యాప్ ద్వారా బుక్ చేసుకునే సదుపాయాన్ని కల్పించిన సంస్థ ఏది? హైదరాబాద్ చరిత్రలో అంతర్భాగమైన ఓ భవనం.. జాతీయ స్థాయి మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ విభాగంలో 'ట్రేడ్‌మార్క్' పొందనున్నది. దక్షిణ భారతదేశంలో తొలిసారిగా ఈ ఘనత సాధించనున్న ఆ భవనం ఏది? రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్లినిక్‌ల పేరేంటి? సూర్యుడి వెలుపలి వలయమైన 'కరోనా'పై లోతైన పరిశోధనలు చేయడానికి ఐరోపా అంతరిక్ష సంస్థ ఇటీవల ఓ వినూత్న ప్రయోగం చేపట్టింది. ఆ ప్రయోగాన్ని ఏమని పిలుస్తున్నారు? సైబర్ నేరగాళ్లు తెరుస్తున్న 'మ్యూల్ అకౌంట్స్'ను ఏరివేయడమే లక్ష్యంగా ఆర్బీఐ ఆవిష్కరించిన ఏఐ మోడల్ ఏది? భోపాల్ నగరాన్ని మృత్యుదిబ్బగా మార్చిన 'గ్యాస్ దుర్ఘటన'కు ఇటీవలే 40 ఏళ్లు పూర్తయాయి. ఏ కర్మాగారం నుంచి గ్యాస్ లీకై.. వేల మంది మరణాలకు కారణమైంది? టీ20ల్లో 40 బంతుల్లోపు రెండు శతకాలు సాధించిన తొలి ఆటగాడిగా తాజాగా రికార్డు సృష్టించిన యువ క్రికెటర్ ఎవరు? భారత అమ్ముల పొదిలోకి ఓ సరికొత్త అస్త్రం వచ్చి చేరింది. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆ అధునాతన సెల్ఫ్ డిస్ట్రాయ్ డ్రోన్ ఏది?

## బరువు తగ్గాలని అనుకుంటున్నారా

# అయితే ఈ తప్పులు అస్సలు చేయొద్దు



నేటితరం మహిళల్ని వేధిస్తున్న అతిపెద్ద సమస్య.. అధిక బరువు. దీనివెంటే.. కీళ్లనొప్పులు, గుండె జబ్బులు, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలూ పలకరిస్తాయి. కాబట్టి, ఎలాగైనా బరువు తగ్గాల్సిందేనని కంకణం కట్టుకుంటారు. ఇక యువతులైతే నాజూగ్గా కనిపించేందుకు ప్రయత్నిస్తుంటారు. అలా.. 'బరువు'ను కంట్రోల్ చేసేందుకు 'స్ట్రిక్ట్ డైట్' పాటిస్తుంటారు. ప్రతిరోజూ రకరకాల వ్యాయామాలు చేస్తుంటారు. అయినా.. కొందరుమాత్రం బొద్దుగానే కనిపిస్తుంటారు. ఒళ్లు హూనమయ్యేలా వర్కవుట్స్ చేస్తున్నా.. నోరు కట్టేసుకుని హెల్తీ డైట్ పాటిస్తున్నా.. బరువెందుకు తగ్గడం లేదని బాధ పడుతుంటారు. అయితే, వారికి తెలియకుండానే చేసే కొన్ని తప్పులు.. బరువు తగ్గకుండా చేస్తాయని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు. వాటిని గుర్తించి, పునరావృతం కాకుండా చూసుకుంటే.. 'బరువు'ను నియంత్రణలో ఉంచుకోవచ్చని సూచిస్తున్నారు. బరువు తగ్గేందుకు భారీ వ్యాయామాలు చేయవద్దనీ, అలా చేయడం వల్ల కండరాలు మరింత బలాన్ని పొందుతాయని చెబుతున్నారు. ఎక్కువ ఒత్తిడికి గురైనా బరువు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ఇక రాత్రిపూట ఆలస్యంగా భోజనం చేయడం, అందులోనూ కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం కూడా బరువు పెరగడానికి కారణం అవుతాయి. ఇక మహిళల్లో అంతర్లీనంగా ఉండే కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా వారి బరువును ప్రభావితం చేస్తాయని నిపుణుల మాట. ముఖ్యంగా.. ఆడవాళ్లలో హార్మోన్ల అసమతుల్యత వల్ల జీవక్రియలు నెమ్మదించి, బరువు పెరిగే అవకాశం ఉంటుంది. ఇక పీసీఓడీ, పీసీఓఎస్ సమస్యలు కూడా బరువును పెంచేవే! మెనోపాజ్ సమయంలోనూ కొందరు బరువు పెరుగుతుంటారు. ఇలాంటి సమస్యలు ఎదుర్కొనేవారు.. బరువును నియంత్రణలో ఉంచుకోవడం కొంచెం కష్టమే! నిద్రలేమి కూడా బరువు పెరగడానికి ఓ కారణం! రాత్రిపూట ఆరుగంటల కన్నా తక్కువ నిద్రపోయే వారి శరీరంలో.. కొవ్వు ఎక్కువగా పెరిగిపోతుందట. నిద్రలేమి వల్ల శరీరంలో కార్టిసోల్, ఇన్సులిన్ హార్మోన్లు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయనీ, ఇవి శరీర బరువు పెరిగేలా చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఈ సమస్యలను గుర్తించి, పరిష్కార మార్గాలను ఫాలో అయితే.. బరువు తగ్గేందుకు అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు.

# ప్రతీకారమే కాంగ్రెస్ రాజకీయం



కక్ష, కార్పణ్యాలు చొరబడితే పగ, ప్రతీకారాలతో రాజకీయాలు రగిలిపోతాయని నడుస్తున్న చరిత్ర చెప్తున్నది. అధికారమిచ్చిన ప్రజల కోసం కాకుండా పాలనా కాలమంతా కేసులు, జైళ్లు, ప్రతీకారంపైనే దృష్టిసారించిన రాజ్యాలేవీ నాటి నుంచి నేటి వరకూ మనుగడ సాగించిన దాఖలాలు చరిత్రలో లేవు. రాజ్యాలు మారినా, రాజులు పోయినా నాటి రాజకీయాలే నడుస్తుండటం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చలా పరిణమిస్తున్నది. ఇవాళ రాజకీయ పార్టీలు చట్టాలను దుర్వినియోగం చేస్తూ తమ రాజకీయ శత్రువులపై వాటిని ప్రయోగించడం దేశ రాజకీయాల్లో సాధారణ విషయంగా మారడం రాజ్యాంగానికి ప్రమాదకరం. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు, ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలని పోలీసులు, పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచ్‌లు, మంచి బువ్వ కోసం హాస్టళ్ల విద్యార్థులు, రైతుబంధు, రుణమాఫీ కోసం రైతన్నలు, వేతనాల కోసం ఆశావర్కర్లు, ఆటోడ్రైవర్లు, హైడ్రా, మూసీ బాధితులు, లగచర్ల, దిలావర్‌పూర్ రైతాంగం.. ఇలా చెప్పుకొంటూపోతే కాంగ్రెస్ ఏడాది పాలనలో రోడ్డెక్కని వర్గమే లేదు. నిరసన తెలపని బాధితులూ లేరు. తెలంగాణలో ప్రజాపాలన కాస్త ప్రతీకార పాలనగా మారిందన్నది సుస్పష్టం. అధికారమే శాశ్వతమని, సింహాసనం తమ సొంతమని భావిస్తూ కాంగ్రెస్ సర్కారు, ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న ఆవేశపూరిత, ప్రతీకారేచ్ఛ నిర్ణయాలపై తెలంగాణ సమాజం లోతుగా అధ్యయనం చేస్తున్నది. అసాధ్యమనుకున్న స్వరాష్ట్రం కలను సుసాధ్యం చేసిన తెలంగాణ జాతిపిత, ఉద్యమ కెరటం కేసీఆర్‌పై, బీఆర్‌ఎస్ పార్టీపై, నాయకత్వంపై సాగుతున్న కుట్ర కోణం అంతా ఇంతా కాదు. బీఆర్‌ఎస్ అనే మొక్కనే మొలవనివ్వనని బహిరంగంగా తన కసిని, కోపాన్ని వెళ్లగక్కిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతీకారేచ్ఛతో రగిలిపోతూ పాలన కంటే కేసులపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. 14 ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించి, పదేండ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవలందించిన కేసీఆర్‌ను కేసుల్లో ఇరికించి జైల్లో పెట్టాలన్నది ముఖ్యమంత్రి ఉవాచ అని స్పష్టమవుతున్నది. అంతెందుకు తన పేరు ఉచ్చరించలేదనే కారణంతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను జైల్లో పెట్టి వికృతానందం పొందిన రేవంత్ ఆటిట్యూడ్‌ను ఇవాళ తెలంగాణ సమాజం నిశితంగా గమనిస్తున్నది. కేసీఆర్‌పై రేవంత్ ప్రతీకారం వెనుక ఓటుకు నోటు కేసు ఉన్నదనే విషయం స్పష్టంగా తెలుస్తున్నది. కొత్తగా తెచ్చుకున్న రాష్ట్రాన్ని, ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రల్లో భాగంగా చంద్రబాబుతో చేతులు కలిపి అడ్డంగా దొరకడంతో నాటి ప్రభుత్వం చట్టప్రకారం చర్యలు తీసుకున్నది. ఆ కారణంగానే ఇప్పుడు కేసీఆర్‌ను జైల్లో వేయాలని రేవంత్ ఉబలాటపడుతున్నారు. అందులో భాగంగానే కాళేశ్వరం కమిషన్, విద్యుత్ కొనుగోళ్ల నివేదిక తదితర అంశాల ఆధారంగా చర్యలుంటాయని లీకులిస్తున్నారు. కాళేశ్వరంతో తెలంగాణ ఎలా సస్యశ్యామలమైనదో ప్రపంచానికి తెలుసు. కారుచీకట్లో ఉన్న తెలంగాణను కరెంట్ వెలుగులతో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా మార్చిన ఘనత కూడా కేసీఆర్‌దే. ఈ రాష్ట్ర రైతాంగానికి పొలం నిండా నీళ్లు.. కల్లం నిండా కరెంట్ ఇచ్చిన పాపానికి కేసీఆర్‌ను జైల్లో వేయాలని రేవంత్ ఆరాటపడుతున్నట్టు తాజా క్యాబినెట్ భేటీతో రూఢీ అయింది. ఇక బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఇంటిపై డ్రోన్లు ఎగురవేసి, ఆయన ప్రైవసీకి భంగం కలిగించి, కుట్రకు పాల్పడిన రేవంత్‌పై నాటి సర్కారు చర్యలు తీసుకుంది. దాన్ని మనసులో పెట్టుకున్న ఆయన ప్రతీకారంతో అధికారంలోకి రాకముందే కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేస్తానని, జైలులో డబుల్ బెడ్రూం కట్టిస్తానని పదే పదే చెప్పారు. రేవంత్ మాటలను బట్టి ఆయన గమనం ఎటుపోతున్నదో అవగతమవుతున్నది. అందుకోసమే ఈ- కార్ రేసింగ్, ఇతరత్రా అంశాలను కేటీఆర్ చుట్టూ తిప్పుతున్నారు. ఏడాదిలోనే కేటీఆర్‌పై 10 కేసులను నమోదు చేశారు. ఈ నేపథ్యంలో సంబంధం లేని కేసుల్లో ఇరికించి జైలుకు పంపించాలన్నది రేవంత్ కుట్రగా అందరికీ తెలుస్తున్నది. ఇక ఎలాంటి ఆధారాలు లేని ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావును ఇరికించి, జైలుపాలు చేయాలని రేవంత్ ఉవ్విళ్లూరుతున్నారు. బీఆర్‌ఎస్, కేసీఆర్‌ను రాజకీయంగా ఖతం చేసేందుకు రెండు జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ చేయని ప్రయత్నమే లేదు. కేసీఆర్‌ను, బీఆర్‌ఎస్‌ను కూకటివేళ్లతో పెకిలించే వ్యూహంతోనే రేవంత్ పాలన సాగుతున్నది. కేసీఆర్, కేటీఆర్‌ను అరెస్ట్ చేసి కట్టడి చేయడం ఎట్లనో ఇటీవల క్యాబినెట్‌లో భేటీలో మంత్రివర్గ సభ్యులకు సీఎం రేవంత్ హితబోధ చేసిన తీరు, త్వరలో పొలిటికల్ బాంబులు పేలుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పదేపదే పునరుద్ఘాటిస్తున్న వైనం, కోమటిరెడ్డి సహా మిగతా మంత్రులు వంతపాడుతుండటం మనం చూస్తూనే ఉన్నాం. ప్రజల్లోంచి పుట్టిన ఉద్యమ పార్టీని కేసులతో, జైళ్లతో బెదిరించగలరా? జన బాహుళ్యం నుంచి వచ్చే నిరసనలను చవిచూడగలరా? ఏడాదిలోనే నూరు శాతం వ్యతిరేకతను మూటగట్టుకున్న రేవంత్ సర్కారు ప్రతీ వర్గం నుంచి ఆందోళనలను ఎదుర్కొంటున్నది. ప్రజల కోసం, ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజల గురించి ఆలోచించాల్సింది పోయి ఇవాళ ప్రతిపక్ష పార్టీని ఖతం చేయాలన్న దురుద్దేశంతో ముందుకు పోతున్నది. ఈ వైఖరి రేవంత్ సర్కార్‌కు పెనుశాపంలా మారు తుంది. అరచేతిని అడ్డుపెట్టుకొని సూర్యకాంతిని ఎవరూ ఆపలేరనే నగ్నసత్యాన్ని పాలకులు గ్రహించాలి. అలాగే ఉద్యమ దివిటీలను ముట్టుకుంటే మరో ఉప్పెన వస్తుందని తెలుసుకుని మసులుకుంటే మంచిది.

# భోజనం చేసిన వెంటనే సోంపు తింటే ఇన్ని ప్రయోజనాలా తెలిస్తే వెంటనే మొదలు పెడతారు

భోజనం చేసిన అనంతరం చాలా మంది రకరకాల ఆహారాలను తింటుంటారు. లేదా జ్యూస్‌లు, ఇతర డ్రింక్స్‌ను సేవిస్తుంటారు. భోజనం చేశాక కొందరు టీ, కాఫీ తాగుతారు. అయితే వాస్తవానికి భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను తింటుండాలి. మన పెద్దలు భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను నోట్లో వేసుకుని నమిలే వారు. అందుకనే వారు ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు. కానీ మనం అలా చేయడం లేదు. దీంతో అనారోగ్యాల బారిన పడుతున్నాం. భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను నమలడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు సైతం చెబుతున్నారు. మనకు కలిగే అనారోగ్య సమస్యలను నయం చేయడంలో సోంపు గింజలు ఎంతగానో పనిచేస్తాయి. భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను గుప్పెడు తీసుకుని నమిలితే ఎన్నో లాభాలను పొందవచ్చు.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

సోంపు గింజల్లో అనేక పోషకాలు ఉంటాయి. పోషకాలకు వీటిని గనిగా చెప్పవచ్చు. ఈ గింజల్లో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషియం, మెగ్నిషియం సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఈ గింజలను తింటే మనకు పోషణ లభిస్తుంది. ఈ పోషకాలు మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఈ గింజల్లో అనెథోల్ ఉంటుంది. ఇది జీర్ణాశయ ఎంజైమ్‌లను ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో జీర్ణక్రియ మెరుగు పడుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, అసిడిటీ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.



### నోటి దుర్వాసన తగ్గుతుంది..

సోంపు గింజల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. కనుక ఈ గింజలను నోట్లో వేసుకుని నమిలితే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోరు శుభ్రమవుతుంది. నోటి దుర్వాసన నుంచి విముక్తి లభిస్తుంది. కనుకనే భోజనం చేసిన అనంతరం నోరు శుభ్రంగా ఉండేందుకు మన పెద్దలు అప్పట్లో సోంపు గింజలను నమిలే వారు. అలాగే ఈ గింజలను నమిలితే ఫైబర్, మినరల్స్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలో ఉండు కొవ్వు కరుగుతుంది. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్న వారు భోజనం చేసిన అనంతరం రోజూ సోంపును తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.

### బీపీ కంట్రోల్ అవుతుంది..

సోంపు గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, క్వర్సెటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఈ గింజల్లో సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. అలాగే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. కాబట్టి భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను తినడం అలవాటు చేసుకోవాలి. అలాగే ఈ గింజల్లో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. బీపీ ఉన్నవారికి సోంపు గింజలు ఒక వరమనే చెప్పవచ్చు. వీటిని రోజూ తింటుంటే బీపీని కంట్రోల్ చేయవచ్చు. ఇలా భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను నమలడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## వర్చువల్ భ్రాంతి

# వాస్తవానికి అశాంతి

లైక్‌లే నిజాలు అనుకుంటున్నారా? కామెంట్లే కొలమానాలుగా భావిస్తున్నారా? రోజుకో డీపీ మార్చుకుంటూ%% వర్చువల్ ఇమేజ్‌ను పెంచుకుంటూ పోతున్నారా? ఇలాంటి లక్షణాలు ఉన్నాయంటే.. మీరు బిల్డప్ బుల్లెమ్మలే! డిజిటల్ చట్రంలో ఇరుక్కుపోతే ఎప్పుడో ఫేక్ అయిపోతారు జాగ్రత్త!! ఈ తరం యువతీయువకుల్లో ఈ ఫేక్ ఐడెంటిటీ భావన వారికి తెలియకుండానే ముదిరిపోతున్నదట! లేనివి ఉన్నట్టుగా ఊహించుకుంటూ, తమ వాస్తవ పరిస్థితిని అసహ్యించుకునే స్థాయికి వెళ్లిపోతున్నారట. వర్చువల్ లైఫ్, రియల్ లైఫ్‌ను బ్యాలెన్స్ చేయలేక మనోవ్యథకు గురవుతున్నారట!! శ్రావ్య కాస్త బొద్దుగా ఉంటుంది. ముద్దుగానే ఉంటుంది. కానీ, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లో మాత్రం స్లిమ్‌గా, హాట్‌గా కనిపించే పిక్‌లు పెడుతుంది. వాటికొచ్చే లైక్‌లు, కామెంట్లు చూసుకొని మురిసిపోతుంది. వర్చువల్ ఇమేజ్ కోసం సోషల్ మీడియాలో తెగ యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, నిజమేంటో ఆమెకు తెలుసు. ఆ నిజం ఆమెను ఒత్తిడికి గురిచేస్తున్నది!! విశాల్ మధ్యతరగతి అబ్బాయి. ఒకరోజు ఫ్రెండ్ బైక్ మీద ట్కస్టైల్‌గా రేబాన్ కళ్లజోడు పెట్టుకుని తీసుకున్న సెల్ఫీ ప్రొఫైల్ పిక్‌గా పెట్టాడు. ఏఐ ఎడిటింగ్స్‌తో సాదాసీదా బాడీకి ఫిట్‌నెస్ కూడా అద్దాడు. హీరోలా కనిపించేసరికి విపరీతంగా లైక్‌లు వచ్చిపడ్డాయి. అమాంతంగా వచ్చిన స్టార్‌డమ్‌ను ఎంజాయ్ చేయాలనుకున్నాడు. ఫ్రెండ్స్‌తో షాపింగ్ మాల్స్ చుట్టేస్తూ, కారులో విహరిస్తూ.. దిగిన ఫొటోలు అప్‌లోడ్ చేస్తూ పోయాడు. ఫాలోవర్లూ పెరిగారు. కానీ, అతను పెట్టుకున్న కళ్లజోడు, తిరుగుతున్న కారు.. ఇవేవీ తనవి కావు. కానీ, సోషల్ మీడియాలో చూసేవారంతా విశాల్ రేంజ్ వేరని ఫిక్సయ్యారు. అంతేకాదు, తనని కూడా అలా ఫిక్సయ్యేలా భ్రమ కల్పించారు. కానీ, విశాల్ మనసులో ఏదో ఒక మూల తెలియని అశాంతి. దీంతో తను ఇష్టంగా తొక్కే సైకిల్‌తో సెల్ఫీ తీసుకోలేని పరిస్థితికి వచ్చేశాడు. వర్చువల్ ప్రపంచంలో విహరిస్తున్న యువతీయువకులు కూడా అచ్చం శ్రావ్య, విశాల్ లాగానే ప్రవర్తిస్తున్నారు. ఫేక్ ఐడెంటిటీని మాస్క్‌లా తగిలించుకొని సోషల్ దునియాను దున్నేస్తున్నామని భావిస్తున్నారు. ముఖ్యంగా యువతులు ఈ డిజిటల్ అట్రాక్షన్స్‌కు ఎక్కువగా గురవుతున్నారని పలు సర్వేలు హెచ్చరిస్తున్నాయి. తమను తాము ఓ బ్రాండ్‌గా ప్రొజెక్ట్ చేసుకోవాలనే తపనే.. చాలామంది అమ్మాయిలను సోషల్ లైఫ్‌కు దగ్గర చేస్తున్నదని మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవ ప్రపంచంలో ఒకలా, సోషల్ మీడియాలో మరొకలా వ్యవహరిస్తూ.. ఒక్కరిలోనే ఇద్దరు ఉంటున్నారు. మీలోనూ ఆ ఇద్దరు ఉన్నారా? సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్‌గా మారాలని చాలామంది ఆరాటం. బయట ఎలా ఉన్నా.. ఎఫ్‌బీ, ఇన్‌స్టాల్లో ఆదర్శభావాలను వల్లిస్తుంటారు. ఎక్కడో బ్రౌజింగ్‌లో కనిపించిన కొటేషన్లను స్టేటస్‌గా పెట్టేసి గొప్పగా ఫీలవుతారు. దాన్ని ఎంతమంది చూశారు, ఎవరెలా రెస్పాండ్ అయ్యారు అని తరచూ చెక్ చేసుకుంటూ ఉంటారు. నాలుగు లైక్‌లు రాగానే నెట్టింట్లో అందరూ తమనే ఫాలో అవుతున్నారని ఊహించుకుంటారు. కానీ నిజ జీవితానికి వచ్చేసరికి ఆ కొటేషన్‌లో చెప్పిన ఆదర్శభావాలు పాటిస్తున్నామా అన్న ప్రశ్న ఉదయించగానే మానసిక సంఘర్షణకు గురవుతున్నారు. ఈ క్రమంలో డిజిటల్ ప్రపంచంలో సంపాదించుకున్న డమ్మీ ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంటారు కానీ, తమ రియల్ లైఫ్‌ను అంగీకరించలేరు.

### పరిధి దాటొద్దు

వాస్తవ ప్రపంచంలో అయినా.. సోషల్ వరల్డ్ లో అయినా.. స్థిమితంగా ఉండటం అవసరం. పదే పదే డీపీ మార్చేయడం, అదేపనిగా స్టేటస్ చెక్ చేయడం.. లాంటి వైఖరులు సోషల్‌లైఫ్‌లో మీరు స్థిరంగా లేరన్న దానికి సంకేతంగా భావించాలి. ఎవరిదో బెంజి కారు పార్క్ చేసి ఉంటే సెల్ఫీ తీసుకుని సోషల్ మీడియాలో పోస్టు చేస్తుంటారు కొందరు. దానికొచ్చే లైక్‌లు, కామెంట్లతో ఎంజాయ్ చేస్తారు. ఈ ఆర్భాటం మీ జీవితాన్ని అగాథంలోకి నెట్టే ప్రమాదం ఉంది. లేనిది ఉన్నట్టుగా చూపించాలనుకోవడం ప్రమాదకరం. వర్చువల్ లైఫ్‌ను ఆస్వాదించడం మొదలైతే.. వాస్తవ జీవితంలోకి రావడానికి ధైర్యం సరిపోదు. ఎందుకంటే.. రకరకరాల ఫిల్టర్లు, కెమెరా ఆప్షన్లు వాడి మీ అసలు ముఖాన్ని చెరిపేశారు. మీ ఫాలోవర్లు మీ వాస్తవ రూపం చూడాలనుకుంటే మీరెలా స్పందిస్తారు? ఆ పరిస్థితే వస్తే ఫేస్ చేయగలరా? ఆ ఒత్తిడిని తట్టుకోగలరా? మీరో బ్రాండ్ అవ్వడం అంటే.. మీదైన ప్రత్యేకతను చాటుకోవాలి. అంతేకానీ, అరువు తెచ్చుకున్న అందాలను అద్దుకొని మురిసిపోవడం కాదు! మీకున్న టాలెంట్‌తో సోషల్ వేదికల్లో పరిచయమవ్వండి. నిజాయతీగా ప్రయత్నిస్తే ఎప్పటికైనా మీరు ఆశించిన సెలెబ్రిటీ హోదా దక్కుతుంది. మరో మాట పనివేళల్లో, ఆఫీస్ కంప్యూటర్స్‌లో సోషల్ మీడియా సర్వీసులను యాక్సెస్ చేయొద్దు. సామాజిక మాధ్యమాల్లో లైక్‌లే పరమావధిగా ఏది పడితే అది షేర్ చేయొద్దు. ఓ పరిధి మేరకే విషయాలను పంచుకోవాలన్న విషయాన్ని గ్రహించాలి. వర్చువల్‌లో ధరించిన ఫేక్ ముసుగు.. రియల్ వరల్డ్‌లో మీ ఇమేజ్‌ని అమాంతం నేలకు దించేస్తుందని మర్చిపోవద్దు.

### ఎడిటింగ్ మాయ కొంత

సోషల్ మీడియా మయసభను మించిన మాయా ప్రపంచం! కృత్రిమ మేధకు దత్త సంతతిలా పుట్టుకొచ్చిన ఎడిటింగ్ ఫీచర్లు అస్త్రాలుగా చాలామంది రకరకాల గిమ్మిక్కులు చేస్తున్నారు. ఫేక్ పోస్టింగులు పెడుతున్నారు. లావుగా ఉన్నవాళ్లు మెరుపుతీగలా కనిపించేలా మాయ చేస్తున్నారు. బానపొట్టతో ఉన్న పురుషుడి ఫొటో ఏఐ సాయంతో సిక్స్‌ప్యాక్‌లోకి మారిపోతున్నది. వీటిని ఫాలో అయ్యేవారు ఆ క్షణం మురిసిపోయి లైక్ కొట్టి ఊరుకుంటారు. అక్కడితో వాళ్ల పాత్ర ముగిసిపోతుంది. ఆ లైక్‌ల ప్రభావంతో ఇమేజ్ చట్రంలో ఇరుక్కుపోతున్నారు కొందరు. అయితే ఈ ఫేక్ ఎన్నోరోజులు నిలబడదు. సోషల్ మీడియా అకౌంట్‌లో ఉన్న మీరు.. అసలైన మీరు కాదని ప్రపంచానికి తెలియకపోవచ్చు. కానీ, ఏదో ఒకరోజు.. 'అది నేను కాదు!' అన్న నిజాన్ని మీరు అంగీకరించక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు మనసు, మెదడూ రెండూ ప్రశ్నిస్తాయి. మీరు 'ఒక్కరా? ఇద్దరా?', 'నీ నిజ స్వరూపం ఏది?' అని. అప్పటికైనా వాస్తవం గుర్తించగలిగితే ఫర్వాలేదు. ఇంకా భ్రమల్లోనే ఉంటామంటే మిమ్మల్ని మీరు మోసం చేసుకున్నట్టే!



## ఉద్యోగ కల్పనలో దూసుకుపోతున్న ఎలక్ట్రానిక్స్ వచ్చే మూడేండ్లలో కోటి ఉద్యోగాలు



ఉద్యోగ కల్పనలో ఎలక్ట్రానిక్స్ రంగం దూసుకుపోతున్నది. వచ్చే మూడేండ్లలో ఈ రంగంలో 1.2 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని టీమ్‌లీజ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. వీరిలో 30 లక్షల మంది ప్రత్యక్షంగాను, మరో 90 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని పేర్కొంది. ప్రత్యక్షంగా ఉపాధి లభించనున్నవారిలో 10 లక్షల మంది ఇంజినీర్లు, 20 లక్షల మంది ఐటీఐ ప్రొఫెషనల్స్, 2 లక్షల మంది కృత్రిమ మేధస్సు, మెషిన్‌లెర్నింగ్, డాటా సైన్సెస్, నాన్-టెక్నికల్ విభాగానికి చెందిన 90 లక్షల మందికి ఉపాధి లభించనున్నది.

**ఇంకా చదవల్సిన వార్తలు**

**రిలయన్స్ చేతికి కార్కినోస్**

దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థయైన ఆర్ఎస్‌బీవీఎల్ ..హెల్త్‌కేర్ టెక్నాలజీ సేవలను మరింత విస్తరించడంలో భాగంగా కార్కినోస్‌ను కొనుగోలు చేసింది. ఒప్పందం విలువ రూ.375 కోట్లు. జూలై 24, 2020లో ప్రారంభమైన కార్కినోస్..హెల్త్‌కేర్ టెక్నాలజీ సేవల్లో భాగంగా రోగ నిర్ధారణ, నిర్వహణ, అలాగే క్యాన్సర్‌ను ముందుగా గుర్తించే టెక్నాలజీ సేవలను అందిస్తున్నది. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను సంస్థ టర్నోవర్ రూ.22 కోట్లుగా ఉన్నది. ప్రస్తుతం సంస్థ దేశవ్యాప్తంగా 60 ఆసుపత్రులతో ఒప్పందం కుదుర్చుకొని వైద్య సేవలు అందిస్తున్నది.

## ఫండ్లలో మహిళా ఇన్వెస్టర్ల జోరు ఏడాదిలో రెండున్నర రెట్లు పెరిగిన సంఖ్య



దేశీయ మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీలో మహిళా పెట్టుబడిదారులు భారీగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరంలో చిన్న, మధ్యస్థాయి నగరాల నుంచి అత్యధిక మంది మహిళలు ఫండ్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారని, గడిచిన ఏడాదికాలంలో వీరి సంఖ్య రెండున్నర రెట్లు పెరిగినట్లు ఆన్‌లైన్ బ్రోకరేజ్ సంస్థ గ్రోవ్ తెలిపింది. మహిళల్లో ఆర్థిక స్వావలంభన పెరుగుతున్నదని, ముఖ్యంగా పట్టణ, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలతోపాటు చిన్న స్థాయి నగరాల్లో సైతం 140 శాతం పెరిగిందని, దీంతో వీరు ఈక్విటీ మార్కెట్లతోపాటు ఎంఎఫ్ మార్కెట్లలో విరివిగా పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించింది. మిగతా రంగాలకు దూరంగా ఉంటున్న మహిళలు..ఈక్విటీ, ఫండ్లలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నట్లు, ఈ ఏడాది కోటి మందికి పైకి చేరుకున్నారని గ్రోవ్ కో-ఫౌండర్, సీఈవో లలిత్ కేశ్రా తెలిపారు. గడిచిన ఏడాదికాలంలో మెట్రో, టైర్-1,2,3 నగరాల్లో ఫండ్లలో పెట్టుబడులు పెట్టే మహిళలు 100 శాతం చొప్పున పెరిగారు. నగరాల వారీగా చూస్తే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, పూణె, లక్నో, అహ్మదాబాద్, జైపూర్ వంటి మెట్రో నగరాల నుంచి అత్యధిక మంది మహిళలు మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేశారు. అలాగే పురుషుల కంటే సిప్‌లలో మహిళలు అత్యధికంగా పెట్టుబడులు పెట్టడం విశేషం. ఈ ఏడాది మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ ఏయూఎం రూ.17 లక్షల కోట్ల మేర పెరిగిందని ఆంఫీ తెలిపింది. డిసెంబర్ 2023లో రూ.50.79 లక్షల కోట్లుగా ఉన్న ఫండ్ ఆస్తుల విలువ ప్రస్తుతం రూ.68 లక్షల కోట్లకు చేరుకున్నది. అలాగే గత నెలలో దేశీయ స్టాక్ మార్కెట్లో కొత్తగా 42.76 లక్షల మంది చేరారు. అలాగే గడిచిన నాలుగేండ్లుగా ప్రతియేటా 3 కోట్ల డీమ్యాట్ ఖాతాలు ప్రారంభిస్తున్నారు.

## మూడేండ్లలో 1.2 కోట్ల ఎలక్ట్రానిక్స్ కొలువులు తేల్చేసిన టీం లీజ్



వచ్చే మూడేండ్లలో (2027 నాటికి) దేశంలో ఎలక్ట్రానిక్ రంగంలో 1.2 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని ఓ అధ్యయనం తెలిపింది. అందులో 30 లక్షలు ప్రత్యక్షంగా, 90 లక్షల ఉద్యోగాలు పరోక్షంగా లభిస్తాయని టీం లీజ్ డిగ్రీ అప్రంటిస్ షిప్ నివేదిక పేర్కొంది. ప్రత్యక్ష ఉద్యోగ నియామకాల్లో సుమారు పది లక్షల మంది ఇంజినీర్లు, 20 లక్షల మంది ఐటీఐ సర్టిఫైడ్ నిపుణులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ రంగాల్లో నైపుణ్యం కలిగిన వారు రెండు లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. నాన్ టెక్నికల్ ఉద్యోగాల్లో 90 లక్షల మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని, తద్వారా దేశ ఆర్థిక వృద్ధికి తోడ్పాటునిస్తుందని టీం లీజ్ డిగ్రీ అప్రంటిస్ షిప్ నివేదిక పేర్కొంది. 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల విలువ గల ఉత్పత్తులను తయారు చేయాలని ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేదించాలని వచ్చే ఐదేండ్లలో ఎలక్ట్రానిక్స్ రంగం ఐదు రెట్లు తప్పనిసరిగా వృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. తద్వారా 400 బిలియన్ డాలర్ల విలువ గల ఉత్పత్తుల తయారీకి గల గ్యాప్ భర్తీ అవుతుందని అంచనా వేసింది. ప్రస్తుతం 101 బిలియన్ డాలర్ల విలువ గల మొబైల్ ఫోన్లు 43 శాతం, 12 శాతం చొప్పున కన్జూమర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్, 11 శాతం ఎలక్ట్రానిక్ కాంపొనెంట్స్ తయారు చేస్తోంది ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ. వీటితోపాటు 8 శాతం ఆటో ఎలక్ట్రానిక్స్, మూడు శాతం ఎల్ఈడీ లైటింగ్, ఒక శాతం వేరబుల్స్ అండ్ ఇయరబుల్స్, ఒకశాతం పీసీబీఏస్ తయారు చేయాల్సి ఉంటుంది. త్వరితగతిన భారత్ ఎలక్ట్రానిక్ రంగం గ్లోబల్ ఎలక్ట్రానిక్ హబ్ గా అవతరిస్తోంది. గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ లో భారత్ వాటా 3.3 శాతం కాగా, విదేశాలకు 2022-23లో భారత్ వాణిజ్య ఎగుమతుల్లో 5.3 శాతం ఎలక్ట్రానిక్ ఉత్పత్తులేనని టీం లీజ్ డిగ్రీ అప్రెంటిస్ షిప్ చీఫ్ స్ట్రాటర్జీ ఆఫీసర్ సుమిత్ కుమార్ తెలిపారు.

## జనవరి 6న భారత్ మార్కెట్లో రెడ్‌మీ 14సీ 5జీ ఆవిష్కరణ ఇవీ స్పెషిఫికేషన్స్



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రెడ్‌మీ తన రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్‌ను భారత్ తోపాటు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరించేందుకు ముహూర్తం ఖరారు చేసింది. 2025 జనవరి ఆరో తేదీన భారత్ మార్కెట్లో ఆవిష్కరిస్తారు. రెడ్‌మీ 14 ఆర్ 5జీ ఫోన్‌ను పోలి ఉండే రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్‌లో లార్జ్, సెంటర్డ్ సర్క్యులర్ రేర్ కెమెరా మాడ్యూల్ ఉంటుంది. ఏఐ బ్యాక్డ్ 50-మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా సెన్సర్ తోపాటు డ్యుయల్ రేర్ కెమెరా సెటప్, ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్ ఉంటాయి. రెడ్‌మీ కంపెనీ వెబ్‌సైట్‌తోపాటు అమెజాన్‌లో ఈ ఫోన్ లభ్యం అవుతుంది. రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ బ్లాక్, బ్లూ, పర్పుల్ కలర్ ఆప్షన్లలో లభిస్తుందని భావిస్తున్నారు. సెక్యూరిటీ కోసం ఫింగర్ ప్రింట్ సెన్సర్ కూడా ఉంటుంది. 6.88 అంగుళాల ఎల్‌సీడీ ప్యానెల్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 ప్రాసెసర్ తో వస్తుంది. 18 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హైపర్ ఓఎస్ పై పని చేస్తుంది. 50-మెగా పిక్సెల్ మెయిన్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 5-మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి. ఈ ఫోన్ రూ.12 వేల లోపు ధరకే లభిస్తుందని భావిస్తున్నారు. ఇంకా రెడ్‌మీ తన రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ ధర వివరాలు వెల్లడించలేదు.

# టెలికం సంస్థలకు ఇక్కట్లే టారీఫ్‌ల పెంపుతో కొత్త ఏడాదిలో సవాళ్లే !

### శాట్కామ్ సర్వీసెస్‌తో ధరల యుద్ధానికి అవకాశం



దేశీయ ప్రైవేట్ టెలికం సంస్థలకు కొత్త ఏడాదిలో ప్రధానంగా రెండు సవాళ్లు ఎదురుకావచ్చున్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ ఏడాది ఆయా టెలికం కంపెనీలు టారీఫ్‌లను పెంచిన విషయం తెలిసిందే. అయితే ఇది రివర్స్ ఫైర్ అయిందన్న సంకేతాలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రధాన టెలికం సంస్థల నుంచి కస్టమర్లు ఇతర సంస్థల్లోకి మారిపోతున్నారు. దీంతో వచ్చే ఏడాదీ ఈ జంపింగ్‌లుంటాయని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిజానికి ఇప్పటికే రిచార్జ్ ప్లాన్ల ధరలు తారెత్తిస్తున్నాయి. అయినప్పటికీ ఖర్చులు పెరిగాయన్న కారణాలతో టెలికం ఆపరేటర్లు ధరల భారాన్ని కస్టమర్లపై మోపుతూనే ఉన్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మధ్యలో ధరలు మరింత పెరగడంతో సబ్‌స్క్రైబర్ల సంఖ్య పెద్ద ఎత్తునే పడిపోయింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో చార్జీలు 10 నుంచి 26 శాతం మేర పెరిగాయి. దీంతో ఆయా సంస్థలు 2.6 కోట్ల కస్టమర్లను కోల్పోయాయని అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. మరోవైపు దాదాపు 68 లక్షల కస్టమర్లు ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ కనెక్షన్‌ను తీసుకున్నట్టు తేలింది. ఇప్పటికీ బీఎస్ఎన్ఎల్ 3జీ సర్వీసులనే ఇస్తుండగా, 4జీ సేవల విస్తరణ పనుల్లో ఉండటం గమనార్హం. అయినప్పటికీ కొత్త కస్టమర్లు వస్తున్నారంటే ధరల భారం ఏ స్థాయిలో ప్రైవేట్ కంపెనీలకు ప్రతికూలంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

**శాట్కామ్‌ల ఎంట్రీతో..**

వచ్చే ఏడాది శాటిలైట్ ఆధారిత సేవల సంస్థలతోనూ టెలికం కంపెనీలకు మార్కెట్‌లో భారీగానే పోటీ ఉండొచ్చన్న అంచనాలున్నాయి. ప్రధానంగా ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ రాకతో ప్రస్తుతం టెలికం సంస్థలకు పెద్ద ఎత్తున ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న డాటా వ్యాపారానికి ఎదురుదెబ్బేనన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. శాట్కామ్ సర్వీసులతో ధరల యుద్ధానికి వీలుందని, డాటా ధరలు ఇంకా పడిపోవచ్చని చెప్తున్నారు. ఇదే గనుక జరిగితే ప్రైవేట్ రంగ టెలికం సంస్థలకు నష్టాలే. 5జీ సేవలను దేశవ్యాప్తంగా విస్తరిస్తూపోతున్న టెల్కోలు.. అందుకోసం రూ.70వేల కోట్లదాకా పెట్టుబడులు పెట్టాయి.

# అదిరిపోయే లుక్‌లో మారుతి కొత్త కార్లు 2025లో వచ్చేస్తున్నాయి



**2025లో నాలుగు కార్లను విడుదల చేయనున్న సంస్థ**

కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నది. ఇప్పటికే కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్న సంస్థ..కొత్త ఏడాదిలో నయా మాడళ్లను విడుదల చేయబోతున్నది. ఢిల్లీ వేదికగా జరగనున్న వాహన పండుగలో ఈ కొత్త మాడళ్లను ప్రదర్శిస్తున్నది. వీటిలో తొలి ఎలక్ట్రిక్ వాహనంతోపాటు మూడు ఎస్‌యూవీ మాడళు ఉన్నాయి.

**వీటి వివరాలు..**

మారుతి ఈ-విటారా:దేశీయంగా ఈవీ కార్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని మారుతి కూడా ఈ మాడళ్లను విడుదల చేయడానికి సిద్ధమైంది. వచ్చే నెలలో 17 నుంచి 22 వరకు ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో తన తొలి ఈ-విటారాను ప్రదర్శించబోతున్నట్లు తెలుస్తున్నది. 49 కిలోవాట్లు, 61 కిలోవాట్లా బ్యాటరీ సామర్థ్యంతో రూపొందించిన ఈ కారు ధర రూ.22 లక్షల స్థాయిలో ఉంటుందని అంచనా. సింగిల్ చార్జింగ్‌తో 550 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 10.25 ఇంచుల టచ్‌స్క్రీన్ ఇన్ఫోసిస్టమ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, 360-డిగ్రీల కెమెరా వంటి ఫీచర్స్ ఉన్నాయి.

**నయా గ్రాండ్ విటారా**

కాంపాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయడానికి నయా గ్రాండ్ విటారాను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. వచ్చే ఏడాది జూన్‌లో ప్రవేశపెట్టనున్న ఈ కారును సరికొత్తగా తీర్చిదిద్దినట్లు,ముఖ్యంగా ఇంటీరియర్ డిజైనింగ్, డ్యాష్‌బోర్డ్, ఐదు-ఏడుగురు కూర్చోవడానికి విధంగా డిజైన్ చేసింది.

**కొత్త బాలెనో**

ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ బాలెనోను మరింత ఆధునీకరించి విడుదల చేయడానికి సిద్ధమైంది మారుతి. మార్చి నెలలో అందుబాటులోకి రానున్న ఈ కారులో అతిపెద్ద టచ్‌స్క్రీన్, ఫుల్ డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే,సింగిల్-ప్యాన్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఫోన్ చార్జర్, టైర్-ప్రెషర్ మానటరింగ్ సిస్టమ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో తీర్చిదిద్దింది.

**అప్‌గ్రేడ్ బ్రెజ్జా**

మూడేండ్ల క్రితం అందుబాటులోకి తీసుకొచ్చిన బ్రెజ్జాను మళ్లీ ఆధునీకరించి మార్కెట్లో విడుదల చేయబోతున్నది సంస్థ. స్కోడా కైలాక్, కియా సైరోస్‌ల నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడానికి ఈ నయా మాడల్‌ను తెస్తున్నది.

# ఇన్వెస్టర్లకు లాభాల పంట బంగారం గోల్డ్ అండ్ సిల్వర్ ఈటీఎఫ్స్‌పై రిటర్న్స్ ఎంతో తెలుసా



బంగారం అన్నా, బంగారం ఆభరణాలు అన్నా, వెండి అన్నా భారతీయులకు ఎంతో ఇష్టం. పండుగలు, కుటుంబ వేడుకలు, ఇతర పర్వదినాల సందర్భంగా భారతీయ మహిళలు బంగారం కొనుగోలుకు మొగ్గుచూపుతుంటారు. వీలు కాకుంటే ఉన్న బంగారం ఆభరణాలే ధరించడానికి ఉత్సుకత ప్రదర్శిస్తుంటారు. రోజురోజుకు ద్రవ్యోల్బణం పెరిగిపోతున్న నేపథ్యంలో పెట్టుబడులకు ప్రత్యామ్నాయ మార్గంగా కూడా బంగారం నిలుస్తోంది. ఈ ఏడాది జనవరి ఒకటో తేదీన తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.63,870 పలికింది. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లలో తులం బంగారం ధర రూ.79,200లకు చేరుకుంది. అంటే దాదాపు 24 శాతం బంగారం ధర పెరిగింది. ఇక కిలో వెండి ధర జనవరి ఒకటో తేదీన రూ.80 వేల వద్ద తచ్చాడితే శుక్రవారం రూ. 91,700 పలుకుతోంది. అంటే వెండి కొనుగోళ్లపై 16 శాతం రిటర్న్ లభిస్తున్నాయన్న మాట

**గోల్డ్ అండ్ సిల్వర్ ఈటీఎఫ్స్‌పై 20 శాతం రిటర్న్స్**

బంగారం దిగుమతులను నిరుత్సాహ పర్చడానికి కేంద్రం ఈటీఎఫ్ లు తీసుకొచ్చింది. ఫిజికల్ బంగారంతోపాటు డిజిటల్ బంగారంగా భావించే గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులపై ఇన్వెస్టర్లకు ఈ ఏడాది దాదాపు 20 శాతం రిటర్న్స్ అందించాయి. ఇక వెండి ఈటీఎఫ్స్ మీద 19.66 శాతం రిటర్న్స్ లభించాయి. వివిధ బ్యాంకులు, సంస్థలు నిర్వహించిన ఈ ఈటీఎఫ్ ఫండ్స్ 31 వరకూ ఉన్నాయి. గోల్డ్ ఈటీఎఫ్స్‌ల్లో అత్యధికంగా హెచ్డీఎఫ్సీ గోల్డ్ ఈటీఎఫ్ నుంచి 20.30 శాతం రిటర్న్స్ వస్తే, ఇన్వెస్కో ఇండియా గోల్డ్ ఈటీఎఫ్ 20.29 శాతం లాభాలు గడించి పెట్టింది. ఎస్బీఐ గోల్డ్ ఈటీఎఫ్ 19.94 శాతం, యాక్సిస్ గోల్డ్ ఈటీఎఫ్ కనిష్టంగా 19.66 శాతం రిటర్న్స్ మాత్రమే ఇన్వెస్టర్లకు అందించింది. ఇక 17 సిల్వర్ ఈటీఎఫ్ ల్లోనూ హెచ్డీఎఫ్సీ సిల్వర్ ఈటీఎఫ్ మొదటి వరుసలో నిలిచింది. హెచ్డీఎఫ్సీ సిల్వర్ ఈటీఎఫ్ లో పెట్టుబడులపై అత్యధికంగా 22.02 శాతం, నిప్పన్ ఇండియా సిల్వర్ ఈటీఎఫ్ 20.33 శాతం, యూటీఐ సిల్వర్ ఈటీఎఫ్ 18.46 శాతం రిటర్న్స్ అందించాయి. జాతీయంగా, అంతర్జాతీయంగా బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరల పెరుగుదలకు అనుగుణంగా ఈటీఎఫ్ విలువ కూడా పెరుగుతుంది. 2023లో గోల్డ్ ఈటీఎఫ్ లు సరాసరి 13 శాతం రిటర్న్స్ అందిస్తే, సిల్వర్ ఈటీఎఫ్ ల నుంచి ఇన్వెస్టర్లు 4.17 శాతం లాభాలు సంపాదించారు.



## బ్యాంకింగ్, ఆటో షేర్ల దన్ను

బెంచ్‌మార్క్ ఇండెక్స్‌లైన బీఎసఈ సెన్సెక్స్, ఎన్‌ఎసఈ నిఫ్టీ శుక్రవారం బ్యాంకింగ్, ఆటోమొబైల్ షేర్ల దన్నుతో లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 226.59 పాయింట్ల లాభంతో 78,699.07 పాయింట్ల వద్ద ముగియగా నిఫ్టీ 63.20 పాయింట్లు లాభపడి 23,813.40 పాయింట్ల వద్ద క్లోజైంది. వారం మొత్తానికి చూస్తే సెన్సెక్స్ 657.48 పాయింట్లు, నిఫ్టీ 225.90 పాయింట్ల మేరకు లాభపడింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com